సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సంపుటి 18 | సంచిక 290
ఆదివారం | 10 ఆగస్టు 2025 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం బహుల పౌడ్యమి మ.12.49 వరకు, ధనిష్ఠ మ.3.31 వరకు వర్జ్యం రా.10.35 నుంచి 12.09 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.46 నుంచి 5.37 వరకు

## జాబితా నుంచి 334 పార్టీల తొలగింపు



5 లో

### ఈసీ సంచలన నిర్ణయం

ఎన్నికల సంఘం ఇటీవల బీహార్లో చేపట్టిన ఓట్ల తొలగింపు ప్రక్రియ సంచలనంగా మారింది. ఈసీ అన్యాయంగా ఓట్లను తొలగిస్తుందని విపక్షాలు ఆరోపనలు గుప్పించాయి.

## 5 పాక్ యుద్ధ విమానాలు కూల్చేశాం



6 లో

- మెరుపుదాడులతో శత్రు సేనల స్థావరాలు తీవ్ర ధ్వంసం
- 'పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్
- ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్

## 'ఇండియా ఎవరి ముందూ తలవంచదు'



6 లో

- సుంకాల పేరుతో లొంగదీసు కోవాలనుకుంటున్న అమెరికా
- ట్రంప్‌కు మరోసారి పరోక్షంగా గట్టి సమాధానం
- బిజినెస్ టుడే ఇండియాఏ100 సమ్మిట్‌లో కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్

## గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలి



2 లో

అడవి బిడ్డలకు సకల సౌకర్యాలు అందాలి. ఆ లక్ష్యం దిశగా అడవి తల్లి బాట అడుగులు వేస్తోందని ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. డోలీ మోతలు లేని గిరిజన గ్రామాలను కూటమి ప్రభుత్వం సృాఎష్టిస్తుందన్నారు. ప్రకృాఎతి ఒడిలో జీవిస్తూ.. నిరంతరం పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న నా ఆదివాసీ సోదర, సోదరీమణులకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలని ఒక ప్రకటనలో ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

### నేడు బెంగళూరులో
# ప్రధాని మోడీ పర్యటన

### పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ప్రధాని మోడీ ఆదివారం బెంగళూరులో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. నాలుగు గంటల పాటు బెంగళూరులో ఉండనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఎయిర్‌పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో రోడ్డు మార్గం ద్వారా కేఎస్ఆర్ బెంగళూరు రైల్వేస్టేషన్‌కు చేరుకుంటారు. మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్నారు. కేఎస్ఆర్ బెంగళూరు-బెళగావి, అమృత్సర్-శ్రీ మాతా వైష్ణో దేవి కత్రి, అజ్ని (నాగ్‌పూర్)-పుణే రైళ్లను ప్రారంభించనున్నారు. అనంతరం రాగిగుడ్డ మెట్రో స్టేషన్‌కు మోడీ రోడ్డు మార్గంలో ప్రయాణించనున్నారు.



6 లో

### ఆదివాసీల అభివృద్ధితోనే
# రాష్ట్రాభివృద్ధి

- అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు
- ఆదివాసీలంటే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యం
- అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్
- టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి
- గ్రామీణ ఆవాస్ యోజన కింద ఆదివాసీలకు 54 వేల ఇళ్లు నిర్మిస్తాం
- రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు
- రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు
- అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2 లో

## ఈసీపై నమ్మకం లేకపోతే రాజీనామా చేయండి

రాహుల్‌కు బీజేపీ సవాల్ - లిఖితపూర్వక అఫిడవిటు ఇవ్వరెందుకని నిలదీత

## మోడీ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుక

తన కార్యాలయానికి వచ్చిన చిన్నారులతో చాలా సమయం గడిపిన ప్రధాని



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### అమరావతి రైల్వే లైన్ ఏర్పాటుకు
# రంగం సిద్ధం.!

- కృష్ణానదిపై 3.2 కి.మీ మేర వంతెన
- రూ.2,245 కోట్లతో అమరావతిలో 57 కి.మీ రైల్వే వంతెన
- 5 ఏళ్లలో వంతెన నిర్మాణానికి ప్రణాళిక
- అమరావతి - హైదరాబాద్ - చెన్నై రైలు మార్గాలకు అనుసంధానం




2 లో

అమరావతి రైల్వే లైనుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.2,245 కోట్లను కేంద్ర రైల్వే రైల్వే శాఖ కేటాయించింది. ఈ నిధులతో కృాఎష్ణా నదిపై 3.2 కి మీ పొడవునా రైల్వే వంతెన నిర్మిస్తారు. దీనికి కేంద్ర రైల్వే మంత్రి గతంలోనే సుముఖత వ్యక్తం చేశారు. .ఐదేళ్లలో అమరావతికి కేటాయించిన రైల్వే మార్గాలను పూర్తిచేయాలని నిర్ణయించారు.

### గిరిజనులకు రూ. 7,557 కోట్లు
# కేటాయింపు

- 90 దేశాల్లో ఆదివాసీలు ఉన్నారు
- ఐక్య రాజ్య సమితి సూచన మేరకు ప్రతి ఏటా కార్యక్రమం
- మంత్రి కొల్లు



2 లో

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం 7,557 కోట్ల రూపాయలను కేటా యించిందని, వెనుక బడిపోతున్న ఆదివాసీలలో చైతన్యం తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## బంధాలను పెంపొందించే పండుగ రాఖీ



2 లో

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- మంత్రికి రాఖీ కట్టిన మహిళలు

తెలుగింటి ఆడపడచులందరికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### మృతుల కుటుంబాలను
# ఆదుకున్న ప్రభుత్వం

- ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం
- మృతుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేసిన హోమ్ మంత్రి అనిత, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్
- నివేదిక వచ్చాక కారణాలు తెలుస్తాయి : హోమ్ మంత్రి అనిత



2 లో

నగరంలోని ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో బుక్కావీధి వద్ద వెల్డింగ్ షాపులో గురువారం సాయంత్రం సిలిండర్ పేలుడు జరిగి ముగ్గురు మరణించిన ఘటనలో ఆయా మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొంది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల సహాయం అందించనున్నట్టు రాష్ట్ర సీఎం ఇప్పటికే ప్రకటించగా సహాయాన్ని హోం మంత్రి అనిత అందజేశారు.

## అంతా ఇంతే!




అప్పటిదాకా ఎందుకు సార్... ఇలా మార్చుకుంటే సరిపోతుందేమో!

### గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర
# ప్రభుత్వాలు కృషి

- ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో పాల్గొన్న కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి



3 లో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తున్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశమందిరంలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం

## సోదరి లేని నాకు మంగళగిరి మహిళలే అక్కాచెల్లెళ్లు



- ఉండవల్లి నివాసంలో రాఖీవేడుకలు
- నారా లోకేశ్‌కు పెద్ద ఎత్తున రాఖీలు కట్టిన మహిళలు

వివరాలు-3లో

### అందరి చూపు
# అటువైపే

- జగన్ కోటలో కూటమి పాగా?
- ప్రతిష్ఠ నిలబెట్టుకునే యత్నంలో వైసీపీ, రికార్డు నెలకొల్పే పనిలో టీడీపీ
- రసవత్తరంగా పులివెందుల జెడ్‌పీటీసీ ఉప ఎన్నిక



రాష్ట్రంలో ఇప్పుడు పులివెందుల జెడ్‌పీటీసీ ఉప ఎన్నిక ఆసక్తిగా మారింది. నాలుగు దశాబ్దాల చరిత్రను తిరగరాసే ప్రయత్నంలో టీడీపీ ఉంటే, ప్రతిష్టను నిలబెట్టుకునేందుకు వైసీపీ అడుగులు వేస్తోంది. ఆగస్టు 12వ తేదీన పులివెందుల జెడ్‌పీటీసీ ఉప ఎన్నిక జరగనున్నది. కేవలం ఒక జెడ్‌పీటీసీ స్థానానికే ఎన్నిక అయినా దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఎందుకంటె ఇది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం.



2 లో

## నేటి నుంచి బిజేపీ తిరంగాయాత్రలు



- 14వ తేదీ వరకు వాడవాడలా కార్యకర్తలు మౌన ర్యాలీలతో స్వాతంత్ర్య వేడుకలు
- స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను పరిశుభ్రం
- అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

వివరాలు-7లో



# మృతుల కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం : హోమ్ మంత్రి

(సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి) : నగరంలోని ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో బుక్కావీధి వద్ద వెల్డింగ్ షాపులో గురువారం సాయంత్రం సిలిండర్ పేలుడు జరిగి ముగ్గురు మరణించిన ఘటనలో ఆయా మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల సహాయం అందించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించగా ఈ మేరకు ముఖ్యమంత్రి ప్రకటించిన సహాయాన్ని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం అందజేశారు. నగరంలోని ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో నివసిస్తున్న మృతుడు చింతకాయల ముత్యాలు ఇంటికి శనివారం విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావులతో కలసి వెళ్లి పరామర్శించారు. ముత్యాలు భార్య ప్రమీల, వెల్డింగ్ షాపులో పనిచేసే మరో వ్యక్తి శ్రీను భార్య లక్ష్మిలతో మాట్లాడి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. అనంతరం ప్రభుత్వం తరవున ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల సహాయానికి సంబంధించిన చెక్కులు అందజేశారు. సున్నపు వీధిలో నివసిస్తున్న వెల్డింగ్ షాపు యజమాని మృతుడు గణేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని హోం మంత్రి పరామర్శించారు. ఆయన భార్య సుధకు ధైర్యం చెప్పి రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో ముగ్గురు వ్యక్తుల మరణించారని, గాయాల పాలైన వారిలో ఎర్రా ఎల్లాజీ, రంగారావులో కె.జి.హెచ్.లోను, పి.సన్యాసి మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారికి అందుతున్న వైద్య చికిత్సలను నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా, మెరుగైన వైద్య అందించేలా అధికారులను, ఆసుపత్రి వైద్యులను ఆదేశించామని చెప్పారు.

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

**● అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు ● ఆదివాసీలంటేనే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యం ● అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్ ● టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి ● గ్రామీణ ఆవాస్ యోజన కింద ఆదివాసీలకు 54 వేల ఇళ్లు నిర్మిస్తాం ● రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు ● రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు ● అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరిపుత్రులతో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జీవో నెంబర్ 3 తీసుకొస్తే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జీవో రద్దయ్యిందని, రద్దైన జీవో నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగిలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వంజంగిలో వనదేవత మోద కొండమ్మ ఆలయాన్ని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గిరిపుత్రుల మధ్య ఉండటం సంతోషాన్నిస్తోంది**

ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవంఅన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం నాకు సంతోషాన్నిస్తోంది. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాను. గతంలో పాడేరు రావాలనుకున్నా వాతావరణం అనుకూలించక రాలేకపోయాను. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఇక్కడికి వస్తున్న సమయంలో కొండలు, పచ్చటి వాతావరణం చూశాను. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది. విత్తన పండుగలు, సంక్రాంతి వరకూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు... దాన్ని నేను కొనసాగిస్తున్నాను అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్**

గిరిజనుల సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఐఏఎస్ అధికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా నియమించి ఐటీడీఏలను బలోపేతం చేశాం. రాష్ట్రంలో ఎస్టీలు 28.32 లక్షలు కాగా అందులో సుమారు 8.41 లక్షలు గిరిజన కుటుంబాలు ఉన్నాయి. 3,77,051 మంది గిరిజనులకు ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. పక్క రాష్ట్రాలు చత్తీస్గడ్, ఒడిశాలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ఒకసారి గమనించండి. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నాం... ఇదీ గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధి. 4.82 లక్షల గిరిజనుల గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం అని సీఎం హామీ ఇచ్చారు.

**మట్టిలో మాణిక్యాలు గిరి పుత్రులు**

మన గిరిజన బిడ్డలు మట్టిలో మాణిక్యాలు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని నమ్మాను. తల్లికి వందనం పథకం ద్వారా 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 4,86,803 మంది గిరిజన విద్యార్థులకు రూ.642 కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. ఏజెన్సీ పరిధిలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న 1,76,796 మంది గిరిజన విద్యార్థులు కోసం ఏడాదికి రూ.1,337 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గిరిజన యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, హస్తకళల తయారీ, ఈ-కామర్స్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. నిన్ననే విద్యాశాఖ మంత్రి 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు విడుదల చేశారు అని సీఎం చంద్రబాబు వివరించారు. ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది.




గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**అరకు కాఫీ అంటే ఒక బ్రాండ్**

అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలి. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు అవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం. అలాగే 1.80 లక్షల ఎకరాల్లో చెర్రీ సాగు చేసి 90,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు. మన గిరిజన రైతన్నలు మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలమే కాదు కుంకుమవంటి పంటలు సాగుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఏజెన్సీ అంటే గంజాయి ప్రాంతమని చెడుగా భావించేవారు. గత ప్రభుత్వం స్వచ్ఛమైన ఏజెన్సీలను కలుషితం చేసింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడటంలేదు అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రోడ్ల నిర్మాణంతో గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం**

ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం. నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బీటీ రోడ్లు వేశాం. ప్రస్తుతం గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. వీటిలో పాడేరుగొండిగూడ, కొయ్యూరుచాప్రతిపాలెం, చింతపల్లి, రంపచోడవరం కొయ్యూరు 516 విస్తరణ పనులు, రాయపూర్‌విశాఖపట్నం సెక్షన్ 130గ్రా, భద్రాచలంకుంట30 సెక్షన్, లంబసింగిపాడేరు, చింతూరుమోటు సెక్షన్లు, పాడేరు బైపాస్, కొత్త ఫ్లై ఓవర్లు ఉన్నాయి అని సీఎం తెలిపారు.

**విజయవాడ, తిరుపతి, విశాఖలో స్టడీ సర్కిళ్లు**

పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటీడీ పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టాం. పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ఆస్పత్రి నిర్మాణం చేపట్టాం. ఐటీడీఏ రంపచోడవరంలోని వై రామవరం మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం 2 మండలాలుగా విభజించాలని నిర్ణయం తీసుకున్నాం. వీటితో పాటు రూ.50 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్‌పురం, శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. త్వరలోనే వీటిని పూర్తి చేసి గిరిజనులకు అందుబాటులోకి తెస్తాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ హామీల అమలు**

'ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మా గిరిజన ఆడబిడ్డలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఏజెన్సీలో 7 క్యాంటీన్ల ద్వారా భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెలాఖరున మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియమాకం భర్తీచేస్తాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఈ పెట్టుబడుల ద్వారా 9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. గిరిజన మహిళలకు ఏడా దికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా చేస్తాం అని ముఖ్యమంత్రి అన్నారు.

**గిరిజన యూనివర్సిటీని పూర్తి చేస్తాం**

1483 గిరిజన హ్యాబిటేషన్లకు రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికి రోడ్డు వేస్తాం. రూ.1938 కోట్ల వ్యయంతో ఐటీడీఏలో గిరిజనుల ఆదాయం పెంచే మార్గాలు చూపిస్తాం. రూ.8575 కోట్లో వ్యయంతో 515 కిలోమీటర్ల రహదారులు పూర్తి చేస్తాం. రూ.19,411 కోట్లతో 472 కిలోమీటర్లు అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు వేస్తాం. ఎకో టూరిజం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తాం. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరిగతగతిన పూర్తిచేస్తాం. అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# అనురాగ బంధాలను పెంపొందించే పండుగ రాఖీ



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : తెలుగింటి ఆడపడచులందరికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరీ, సోదరుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలకు ప్రతీకగా నిలిచే పండుగ రక్షా బంధన్ అని అన్నారు. సోదర భావానికీ సహోదర తత్వానికీ సోదర, సోదరీమణుల బంధానికీ తార్కాణంగా నిలుస్తోందని, జీవితాంతం ఒక సోదర బంధం అండగా ఉండాలని ఆడబిడ్డలు కోరుకునే పండుగ అని అన్నారు. రక్తం పంచుకున్న సోదరుల జీవితాల్లో విజయాలు కలగాలని మహిళా మూర్తులందరు ఆకాంక్షిస్తారని, రక్షాబంధన్ పండుగ మన సంస్కృతీ సంప్రదాయానికి సంబంధిత ఔన్నత్యానికీ నిదర్శనమని తెలిపారు. మహిళా సాధికారత సాధించేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు తీసుకుందని, పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో పనిచేస్తుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

# గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అడవి బిడ్డలకు సకల సౌకర్యాలు అందాలి. ఆ లక్ష్యం దిశగా అడవి తల్లి బాట అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. డోలీ మోతలు లేని గిరిజన గ్రామాలను కూటమి ప్రభుత్వం సృష్టిస్తుందన్నారు. ప్రకృతి ఒడిలో జీవిస్తూ.. నిరంతరం పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న నా ఆదివాసీ సోదర, సోదరీమణులకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలని ఒక ప్రకటనలో ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల అనంతరం తిరిగి పయనమవుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లగిసిపల్లిలో ఆత్మీయ వీడ్కోలు లభించింది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల నేపథ్యంలో వివిధ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, పలు ఒప్పందాలపై సంతకాలు ముగించుకొని బహిరంగ సభలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం శనివారం మధ్యాహ్నం 3.30 గం.లకు సీఎం హెలీప్యాడ్ కు చేరుకొని అక్కడ నుంచి విజయవాడకు తిరుగు పయనమయ్యారు. ఆత్మీయ వీడ్కోలు పలికిన వారిలో రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖామాత్యులు మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, నియోజక వర్గ ఇన్ చార్జ్ గిడ్డి ఈశ్వరి, అప్పల సరసయ్య, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్, డైరెక్టర్ ఎస్.భార్గవి, జీసీసీ వైస్ చైర్మన్, ఎండీ కల్పనా కుమారి, జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ తదితరులు ఉన్నారు.

# గిరిజనులకు రూ. 7,557 కోట్లు కేటాయింపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం 7,557 కోట్ల రూపాయలను కేటాయించిందని, వెనుక బడిపోతున్న ఆదివాసీలలో చైతన్యం తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావులతో కలిసి ఏకలవ్యుడు, స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎస్టీల ఆరాధ్యదైవం సేవాలాల్, చెంచులక్ష్మి, వెన్నెల కంటి రాఘవయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి గిరిజనులనుద్దేశించి మాట్లాడుతూ 1994 సంవత్సరం నుంచి ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 90 దేశాలలో ఉన్న ఆదివాసీలు విభిన్న వర్గాలు, విభిన్న వృత్తులతో జీవిస్తున్నారన్నారు. వెనుకబడిపోతున్న ఆదివాసీల జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చి జనజీవన స్రవంతిలో వారిని కలపడానికి ఈ ఆదివాసి దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు.

# పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు కోసం టీడీపీ అడ్డదారులు

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు కోసం అధికార తెలుగుదేశం అన్ని అడ్డదోవలు తొక్కుతోందని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత పోలింగ్ కేంద్రాలను మార్చడం ఎప్పుడూ చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల్లో పోలీసులు, తెలుగుదేశం నాయకలు కలిసిపోయి పనిచేస్తున్నారని, వారి ప్రోత్సాహంతోనే ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడి జరిగిందని ధ్వజమెత్తారు. ఈ దాడిలో బాధితులపైనే పోలీసులు ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు ఎలా పెడతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ఇటీవలే రాష్ట్ర గవర్నర్‌ను కలిసి ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయి, జవాబుదారితనం లేదు, బాధ్యతారహితంగా పాలన సాగుతున్న వైనంపై వివరించాం. వైయస్ఆర్ కడప జిల్లాలో పులివెందుల, ఒంటిమిట్టలో జెడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుపొందాలనే లక్ష్యంతో ఇష్టారాజ్యంగా అధికారపార్టీ వ్యవహరిస్తోంది. ఒక ఎమ్మెల్సీపై దాడి చేసి, ఆయనను హతమార్చేందుకు ప్రయత్నించారు.

# అందరి చూపు అటువైపే

**● జగన్ కోటలో కూటమి పాగా? ● ప్రతిష్ట నిలబెట్టుకునే యత్నంలో వైసీపీ, రికార్డు నెలకొల్పే పనిలో టీడీపీ ● రసవత్తరంగా పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఇప్పుడు పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక ఆసక్తిగా మారింది. నాలుగు దశాబ్దాల చరిత్రను తిరగరాసే ప్రయత్నంలో టీడీపీ ఉంటే, ప్రతిష్టను నిలబెట్టుకునేందుకు వైసీపీ అడుగులు వేస్తోంది. ఆగస్టు 12వ తేదీన పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక జరగనున్నది. కేవలం ఒక జెడ్పీటీసీ స్థానానికే ఎన్నిక అయినా దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఎందుకంటె ఇది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గం. పులివెందుల జగన్ సొంత నియోజకవర్గమే కాదు. వైఎస్ఆర్ కుటుంబానికి బలమైన కోట. గత నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ వైఎస్ కుటుంబానిదే గెలువు. అక్కడ మరో పార్టీ వేలు పెట్టే అవకాశం కూడా ఎప్పుడూ లభించలేదు. పులివెందులలో టీడీపీ ఎన్నడూ గెలవలేదు. అక్కడి జెడ్పీటీసీ మహేశ్వర్‌రెడ్డి మరణించడంతో వచ్చిన ఉప ఎన్నిక ఈసారి టీడీపీకి ఒక కొత్త ఆశను సృష్టించింది. జెడ్పీటీసీ స్థానాన్ని చేజిక్కించుకోవడానికి చంద్రబాబు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అదే సమయంలో జగన్ కూడా దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నిక రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. జగన్ తన కుటుంబ వారసత్వాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుండగా, చంద్రబాబు తన పార్టీకి కొత్తగా పునాది వేసేందుకు వ్యూహాలు పన్నుతున్నారు.

**వైఎస్ఆర్ గడ్డపై ప్రతిష్టాత్మక పోరు**

వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల కేవలం ఒక అసెంబ్లీ నియోజకవర్గం మాత్రమే కాదు ఇది వైఎస్ఆర్ కుటుంబానికి రాజకీయ కేంద్రం. 1978 నుంచి ఈ సీటు ఆ కుటుంబానిదే. 2024లో జగన్ ఇక్కడ మూడోసారి గెలిచారు. 2019లో 90,110 ఓట్ల మెజారిటీ రాగా 2024లో అది 61,687కి తగ్గింది. జెడ్పీటీసీ ఉప ఎన్నిక వైఎస్సార్‌సీపీ ఆధిపత్యాన్ని సవాలు చేసే అవకాశంగా టీడీపీ భావిస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన నేపథ్యంలో, జగన్‌కు ఈ ఎన్నిక కీలకం. ఇక్కడ ఓడిపోతే ఆయన రాజకీయ ప్రతిష్టకు మచ్చగా మారుతుంది. పార్టీకి ఉనికికే ప్రమాదం వాటిల్లే అవకాశాలు ఏర్పడతాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఓటమి తరువాత జగన్ పార్టీకి క్రియాశీలకంగా నడపడం లేదు. పార్టీ కార్యకర్తల్లో నెలకొన్న నిస్తేజాన్ని తరమికొట్టేందుకు, కొత్త రక్తాన్ని ఆకర్షించేందుకు అప్పుడప్పుడు కూటమి ప్రభుత్వ వైఖరిపై పరిధి దాటి విమర్శలు చేస్తున్నారు. ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు కూటమి ప్రభుత్వానికి పూర్తిగా మద్దతుగా నిలుస్తున్నారని, ప్రభుత్వం చెప్పిన మాటలను ఆదేశాలుగా భావించి కొందరిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇటువంటి అధికారులపై అధికారంలోకి వచ్చిన తరువాత తీవ్రస్థాయిలో చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. పోలీస్ ఉన్నతాధికారులపై ఒకడుగు ముందుకే వేసి మరీ విమర్శలు చేస్తున్నారు. ఇది వైసీపీ కార్యకర్తలకు కొంత వరకు ఉత్సాహాన్ని ఇస్తున్నా, అధికారుల్లో పూర్తిగా వ్యతిరేక భావాన్ని కలిగిస్తుంది. జగన్ అనుసరిస్తున్న ఈ తరహా వైఖరి వల్ల పార్టీకి నష్టమే కానీ లాభం ఉండదని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ తరుణంలో వచ్చిన ఉప ఎన్నిక ఇప్పుడు జగన్ వ్యవహార శైలి మీదనే ఆధారపడి ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అయితే చాపకింద నీరు చందాన ఎన్నికల వ్యూహాన్నినడువుతున్నారు.





**టీడీపీ దూకుడు వ్యూహం**

చంద్రబాబు నాయుడు పులివెందులను గెలవడం త ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. టీడీపీ తరవున పులివెందుల ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) భార్య. మారెడ్డి లతా రెడ్డిని బరిలోకి దించారు. బీటెక్ రవి గతంలో కడపలో వైఎస్ఆర్‌సీపీ కుటుంబీకుడైన వై.ఎస్. వివేకానందరెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించిన వ్యక్తి. ఆగస్టు ఒకటో తేదీన కడప పర్యటన సందర్భంగా జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డిలతో కలిసి వ్యూహ రచన చేశారు. ప్రధానంగా వైఎస్సార్‌సీపీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులను తమ వైవునకు తిప్పుకోవడం ద్వారా జగన్‌ను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. అందులోభాగంగానే విశ్వనాథ్‌రెడ్డి, పుష్పనాథ్‌రెడ్డి వంటి కొందరు నాయకులను టీడీపీలో చేరారు. అది స్థానికంగా రాజకీయ సమీకరణలను కొంతవరకూ మార్చింది. జగన్‌కు వ్యతిరేకంగా మారిన వైఎస్ వివేకానందరెడ్డి కూతురు సునీత కూడా ఇప్పుడు రంగంలోకి దిగారు. ఏడాదిగా పెద్దగా బయటకు రాని ఆమె ఇప్పుడు పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా బయటకు వచ్చి మాట్లాడడాన్ని రాజకీయంగానే చూస్తున్నారు. జగన్‌ను దెబ్బకొట్టడం కోసం టీడీపీ ఆమెను రంగంలోకి దింపిందని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

# అమరావతి రైల్వే లైన్ ఏర్పాటుకు రంగం సిద్ధం.!

**● కృష్ణానదిపై 3.2 కి మీ మేర వంతెన ● రూ.2,245 కోట్లతో అమరావతిలో 57 కి.మీ రైల్వే వంతెన ● 5 ఏళ్ల లోగ వంతెన నిర్మాణానికి ప్రణాళిక ● అమరావతి - హైదరాబాద్ - చెన్నై రైలు మార్గాలకు అనుసంధానం**

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : అమరావతి రైల్వే లైనుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.2,245 కోట్లను కేంద్ర రైల్వే రైల్వే శాఖ కేటాయించింది. ఈ నిధులతో కృష్ణా నదిపై 3.2 కి మీ పొడవునా రైల్వే వంతెన నిర్మిస్తారు. దీనికి కేంద్ర రైల్వే మంత్రి గతంలోనే సుముఖత వ్యక్తం చేశారు. .ఐదేళ్లలో అమరావతికి కేటాయించిన రైల్వే మార్గాలను పూర్తిచేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే తర్వాత రైల్వే లైనుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం ప్రాధాన్యత ఇచ్చినట్లు అయింది. రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు చేపట్టడానికి కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. అమరావతి,- హైదరాబాద్-చెన్నై రైలు మార్గాలను అనుసంధానం చేసేలా ఈ లైన్ ఉంటుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.అమరావతి రైల్వే లైన్‌కు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త రైల్వేలైన్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. కృష్ణానదిపై 3.2 కిమీ మేర రైల్వే వంతెన నిర్మాణానికి కీలక నిర్ణయం తీసుకుంది. ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు వరకు కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్రం వెల్లడించింది. రూ. 2,245 కోట్లతో అమరావతికి 57 కిలోమీటర్ల మేర కొత్త రైల్వేలైన్ నిర్మాణం జరగనుంది. రాజధాని అమరావతికి హైదరాబాద్, చెన్నై, కోల్‌కోత్తాకు అనుసంధానిస్తూ కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేయనున్నారు. ఐదేళ్లలో రైల్వే లైన్ పూర్తిచేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేశారు. మరో రెండు నూతన రైల్వే ప్రాజెక్టులకు కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.6798 కోట్ల తో రైల్వే లైన్ల నిర్మాణం చేయనుంది. నర్కతీయ గంజ్-రాక్సౌల్-సీతా మరి-దర్భంగా-సీతా మరి-ముజఫర్పూర్ మధ్య రైల్వే లైన్ డబ్లింగ్ చేపట్టనున్నారు. రూ.2245 కోట్లతో అమరావతికి కొత్త రైల్వే లైన్ మంజూరు చేస్తున్నట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి గతంలో ప్రకటించారు. దేశంలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై సహా పలు నగరాలను ఏపీ రాజధాని అమరావతిని కలువుతూ ఈ రైల్వే లైన్ ప్రాజెక్టును చేపడతారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3 కిలోమీటర్ల పొడవైన రైల్వే బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్.. కేంద్ర ప్రభుత్వం నుంచి రైల్వే ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయిస్తోంది. మరిన్ని, ప్రాజెక్టులను రాష్ట్రానికి తెప్పించుకోవడంలో సఫలం అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌కు ఓ భారీ రైల్వే లైన్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ కూడా ప్రకటించింది. అమరావతి రైల్వే లైన్‌కు కేంద్రంలో అధికారంలో ఉన్న




నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అమరావతి -హైదరాబాద్.చెన్నై-కోల్‌కతాలను అనుసంధానం చేసేలా ఈ రైల్వే లైన్‌ను నిర్మించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మధ్య, ఈశాన్య భారతాన్ని.. దక్షిణ భారతదేశానికి మరింత అనుసంధానించేలా చేపట్టిన చర్యల్లో భాగంగానే ఈ రైల్వే ప్రాజెక్టును నిర్మిస్తారు.

**అమరావతికి కొత్త రైల్వే లైన్, కు రూ.2245 కోట్లతో ఆమోదం**

దాదావు 57 కిలోమీటర్ల మేర చేపట్టే ఈ అమరావతి రైల్వే లైన్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2,245 కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిసింది . ఈ కొత్త రైల్వే ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెనను నిర్మించనున్నారు. హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో అమరావతిని అనుసంధానిస్తూ ఈ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపడతారు.



# రాగులపాడు పంప్‌హౌస్‌లో 10 మోటార్లతో నీటి పంపింగ్

● హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో పుష్కలంగా వస్తున్న నీరు ● రాష్ట్ర ముఖ్యమంత్రికి 10 మోటార్లతో నీటి పంపింగ్ జరిగే ● వీడియోను పంపించిన మంత్రి పయ్యావుల కేశవ్‌వీడియోని చూసి సంతోషం వ్యక్తం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, ఆగస్టు 09 :ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ (పంప్ హౌస్) నుంచి 10 మోటార్ల ద్వారా శనివారం నీటిని హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలోకి పంపింగ్ చేశారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి రాగులపాడు పంప్ హౌస్ నుంచి 10 మోటార్లతో నీటి పంపింగ్ చేసేలా చర్యలు తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి రాష్ట్ర ఆర్థిక %ద% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో పుష్కలంగా వస్తున్న నీరు వస్తోందని, ఇందుకు చాలా ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రాగులపాడు పంప్ హౌస్ నుంచి 10 మోటార్లతో నీటి పంపింగ్ జరిగే వీడియోని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి మంత్రి పయ్యావుల కేశవ్ పంపించారు. మంత్రి పంపించిన వీడియోని రాష్ట్ర ముఖ్యమంత్రి చూశారు. పది మోటార్లతో నీటి పంపింగ్ జరగడం చూసి రాష్ట్ర ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాకు ఇంత పెద్ద ఎత్తున నీరు తీసుకురావడం పట్ల తనకు కూడా సంతోషంగా ఉందని రిప్లై ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చిన ఏడాది లోపల ఆరు మోటర్ల నుంచి 12 మోటర్లకు వాడుకునేలా కాలువని రెండింతల సామర్థ్యానికి తీసుకువెళ్లడం జరిగిందని, ప్రస్తుతం కాలవలో రెండింతల సామర్థ్యంతో నీరు ప్రవహిస్తోందని, ఇందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి

## ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో పాల్గొన్న కేంద్ర మంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో, కర స్పాండెంట్ : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తున్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.శనివారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశమందిరంలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, శాసనసభ్యులు గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, మహమ్మద్ నసీర్ అహ్మద్, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు, బీసీ కార్పరేషన్ చైర్మన్ ఈశ్వరరావు తో కలసి పాల్గొన్నారు. సేవాలాల్ మహారాజ్, ఎకలవ్యుడు, డా. బిఆర్ అంబేద్కర్, వెన్నలకంటి రాఘవయ్య, చెంచులక్ష్మీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజనుల సమస్యల పరిష్కరిస్తున్నారన్నారు. దీక్షతో విలువిద్య నేర్చుకున్న ఏకలవ్యుడు, స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, పేదల కోసం అవిశ్రాంతమైన పోరాటం చేసిన వెన్నలకంటి రాఘవయ్యను గిరిజనులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కేంద్ర గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేశారని, గిరిజనులు సాగు చేస్తున్న అరకు కాఫీకి అంతర్జాతీయ, స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా ఏపీ తరుపున అరకు కాఫీనే అంతర్జాతీయ, జాతీయ స్థాయి నాయకులకు అందిస్తున్నారని, పార్లమెంట్ అవరణలోను అరకు కాఫీ స్టాల్ ను ఏర్పాటు చేశారన్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల్లో రహదారులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ఏకలవ్య పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. నక్సలైట్ ప్రభావితమైన గిరిజన ప్రాంతాల్లోను పూర్తి స్థాయిలో మౌలిక, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. గిరిజనులకు అటవీ భూములపై హక్కులు కల్పించే అంశం, ఆధార్ కార్డులు మంజూరుకు, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన భవన్ పెండింగ్ పనులు పూర్తి చేయటం జరుగుతుందన్నారు. పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ, దాతలు, ప్రజలు భాగస్వామ్యం (పీ4) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గిరిజనుల్లో ఉన్నత స్థితిలో ఉన్న వారు మార్గదర్శకులుగా ఉండి గిరిజనుల్లోని బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారి అభివృద్ధి కి సహకారం అందించాలన్నారు. మున్సిపల్ దుకాణాల కేటాయింపులో గిరిజనులకు రిజర్వేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలన్నారు. శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ గిరిజనుల జనభా ప్రతిపాదికన రాజకీయంగా, అభివృద్ధికి, సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.గిరిజనుల్లో అక్షరాస్యత, తలసరి ఆదాయం తక్కువుగా ఉందని, బ్యాంకులు రుణాలు సక్రమంగా మంజూరు చేయటం లేదన్నారు. మైదాన ప్రాంతాల్లోని గిరిజనులకు చట్టసభల్లో ప్రాధన్యత కల్పించేలా రానున్న శాసనసభ నియోజకవర్గ డీ లిమిటేషన్ లో జిల్లా యూనిట్ గా గిరిజన జనభాకు రిజర్వేషన్ కల్పించే అంశం పరిశీలించటం జరుగుతుందన్నారు. విద్య ద్వారానే గుర్తింపు ఉంటుందని గిరిజన యువత చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో గిరిజన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఇంటి నిర్మాణానికి గిరిజనులకు ప్రధానమంత్రి అవాస్ యోజనలో అదనంగా రూ. 1 లక్ష ఇస్తుందని, మరింతగా మెరుగ్గా ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గిరిజనుల సంక్షేమ పథకాలు నిలిపివేసిందన్నారు. ఎస్టీ లలో అంతర్గత రిజర్వేషన్ అంశం పరిశీలనలో ఉందన్నారు.శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిబద్ధతతో కృషి చేస్తుందన్నారు. సామాజిక రుగ్మత విద్య ద్వారానే తొలగిపోతుందని, గిరిజనుల వైద్యం, విద్యాకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గిరిజనుల రక్షణ చట్టానికి, ఆర్థికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు.సభలో గిరిజన సంప్రదాయాన్ని తెలియచేసేలా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, శాసనసభ్యులు గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయడు, బీసీ కార్పరేషన్ చైర్మన్ ఈశ్వరరావులు గిరిజన సంఘాల నాయకులను. కేంద్రమంత్రి సన్మానించారు.శ్రీను నాయక్ , చంద్రా నాయక్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత స్థానిక కొత్తపేట నాజ్ సెంటరులో ఏకలవ్య, వెన్నలకంటి రాఘవయ్య, డా. బీఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, శాసనసభ్యులు నసీర్ అహ్మద్, గిరిజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# సీఎంకు రాఖీ కట్టిన మహిళా నేతలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి పలువురు మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ జడ్పీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, టీడీపీ అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు ఆచంట సునీత, బ్రహ్మకుమారీలు సీఎంకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్బాబు వారికి ధన్యవాదాలు తెలిపి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఉదయం పాడేరు పర్యటనలో ఓ ఆదివాసీ మహిళ రాఖీ కట్టారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వంజంగి గ్రామానికి ముఖ్యమంత్రి వెళ్లారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య అనే వ్యక్తి ఇంటికి సీఎం వెళ్లారు. తమ ఇంటికి వచ్చిన చంద్రన్నకు రాఖీ కడతానని సీఎం చేతికి ఈశ్వరయ్యకట్టారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ జడ్పీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, టీడీపీ అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలు ఆచంట వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ జడ్పీ చైర్ పర్సన్ గద్దె అనురాధ, సునీత, బ్రహ్మకుమారీలు సీఎంకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్బాబు వారికి ధన్యవాదాలు తెలిపి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఉదయం పాడేరు పర్యటనలో భార్య కొండమ్మ రాఖీ కట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కొండమ్మకు సీఎం రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపరాష్ట్రపతి పదవికి సిక్కోలు వాసి.. నామినేషన్



ప్రస్తుతం 2025 ఉపరాష్ట్రపతి ఎన్నికలలో నామినేషన్ దాఖలు చేశారు.

శ్రీకాకుళం ఆగస్టు 9 మేజర్ న్యూస్ : శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామానికి చెందిన నాయుడుగారి రాజశేఖర్ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలు నమోదు చేశారు. న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్యసభ సెక్రటరీ జనరల్ పి సి మోది సమక్షంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు అందించారు. గతంలో ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ గా రెండుసార్లు,( 2017, 2022)పోటీ చేయటం జరిగింది. అనంతరము 2019 లో శ్రీకాకుళం పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా, 2024లో జాతీయ పార్టీ బీఎస్పీ తరపున పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది.2022 జూలై లో భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు నామినేషన్గతంలో ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ గా రెండుసార్లు,( 2017, 2022)పోటీ చేయటం జరిగింది. అనంతరము 2019 లో శ్రీకాకుళం పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా, వేయడం జరిగింది. మరల

# పోలీసులకు రాఖీ కట్టిన హెూంమంత్రి అనిత



విశాఖ: రక్షాబంధన్ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు హెూంమంత్రి అనిత రాఖీ కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి రాఖీవిశాఖ ఎంవీపీ కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ వరకు ఆటోలో ప్రయాణించారు. ఆటోడ్రైవర్ గిరీశ్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనకు కూడా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి రాఖీ కట్టారు. ఆయనకు ధైర్యం చెప్పిన మంత్రి.. సహాయం అందిస్తామన్నారు.

# కొవ్వూరు రోడ్డు ప్రమాద మృతుల బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ

ఏపీ స్టే ట్ బ్యూ రో, సూ ర్య ప్రధా న ప్రతిని ధి : కొవ్వూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో ఇద్దరు దినసరి కూలీలు మృతి చెందడంపై మంత్రి కందుల దుర్గేష్ సంతాపం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే పెరవలి మండలం కానూరు అగ్రహారం కి చెందిన దవులూరి సుబ్రహ్మణ్యం (44), లంకే ప్రసాద్(26)లు శనివారం తెల్లవారుఝామున 6.30 గం.లకు కడియపు లంకలో పూల కుండీల లోడ్ పనికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా విజ్జేశ్వరం -సీతంపేట సమీపంలో రంగా విగ్రహం దగ్గర వెనకనుండి వస్తున్న లారీ బలంగా బైక్ ను ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం స్థానికులు వారిని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ హుటాహుటిన కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. ఘటనపై వివరాలు ఆరా తీశారు. తక్షణ సాయంగా బాధిత కుటుంబాలకు చెరో రూ.10000 ల వ్యక్తిగత ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం



ప్రభుత్వం తరపున వారికి సాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రయాణాల సమయంలో జాగ్రత్తగా ఉండాలని, ఏ కుటుంబానికి ఈ పరిస్థితి రావొద్దని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు.


# AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660000594610, కంద్రకుంట రాజేశ్వరి, కంద్రకుంట వెంకటేష్ | 18-జూలై-24 Rs. 7,31,037/- 17-జూలై-24 నాటికి ఏడు లక్షల ముప్పై ఒక్క వేల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే | 05-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆ భాగం మరియు నివాస/వాణిజ్య ఆస్తి భూమి / భవనం / నిర్మాణం మరియు ఫిక్చర్స్ పలనాడు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా పిడుగురాళ్ల ఉప జిల్లా మాచవరం మండలంలో మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలో మాచవరం గ్రామంలో గ్రామ కంఠం డో. నం. 304/1 దానిలో 193-6 చదరపు గజాల స్థలం 150 చదరపు అడుగుల ప్లింత్ ప్రాంతంలో నిర్మించబడిన ఇల్లు, దానికి సంబంధించిన అన్ని అనుబంధాలతో, అసెస్‌మెంట్ నంబర్. 1697 తో విద్యుత్ సర్వీస్ మీటర్ మరియు దాని ఫిట్టింగ్‌లతో, సెటిల్‌మెంట్ షెడ్యూల్ ఆస్తి యొక్క అన్ని సంపూర్ణ హక్కులతో మరియు సరిహద్దులో ఉంది. **తూర్పు: బజార్, పడమర: మన్యం చెన్నకేశవస్వామికి చెందినది, ఉత్తరం: మొగిలి కోటయ్య ఇల్లు, దక్షిణం: కాంద్రకుంట రాంబాబు స్థలం** | | |
| (Loan A/C No.) 24660000504800, రామిరెడ్డి పేరారెడ్డి, రామిరెడ్డి యశోద | 21-ఆగస్టు-24 Rs. 9,46,979/-13-ఆగస్టు-24 నాటికి తొమ్మిది లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే | 05-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆ భాగం మరియు నివాస/వాణిజ్య ఆస్తి భూమి / భవనం / నిర్మాణం మరియు ఫిక్చర్ల పార్శిల్ పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్.డి, పిడుగురాళ్ల మండలం, కరలపాడు గ్రామ పంచాయతీ, కరలపాడు గ్రామం, సైట్ నెం. - 391/1అసెస్‌మెంట్ నెం.743, డి.నెం.743, డి.నెం.3-4, ఖాళీ స్థలం 147.78 చదరపు గజాలు లేదా 123.56 చదరపు మీటర్లు, 410 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఆర్‌సిసి నివాస గృహం, విద్యుత్ మీటర్ నం. 1137తో సహా, విద్యుత్ మరియు ఇంటికి సంబంధించిన అన్ని ఉపకరణాలు సరిహద్దులో ఉన్నాయి. **తూర్పు: గ్రామ పంచాయతీ సిసి రోడ్., పడమర: ముదేల గురవారెడ్డి ఇల్లు., ఉత్తరం: రామారెడ్డి విజయమ్మ ఇల్లు మరియు ఉమ్మడి గోడ., దక్షిణం: మద్దసాని రామసితమ్మ ఇల్లు.** | | |
| (Loan A/C No.) 23660000276449, మైలపల్లి వెంకటమ, మైలపల్లి చిన్న వెంకటపతి | 24-సెప్టెంబర్-24 Rs. 5,19,113/-13-సెప్టెంబర్-24 నాటికి ఐదు లోల పంతొనిమిది వేల నూట పదమూడు రూపాయలు మాత్రమే | 05-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆ భాగం మరియు నివాస/వాణిజ్య ఆస్తి భూమి / భవనం / నిర్మాణం మరియు ఫిక్చర్స్ పలనాడు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల ఉప జిల్లా, మాచవరం మండలంలో మాచవరం గ్రామంలో మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలో, మాచవరం గ్రామంలో సై.గ్రామ్ కాటా డో.నెం.304/1 దానిలో 54 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం సుమారు 03 సంవత్సరాల క్రితం 300 చదరపు అడుగుల ప్లాట్‌ఫామ్ ప్రాంతంలో నిర్మించబడింది, డో.నం.10-115/1 తో, అసెస్‌మెంట్ నెం.2016 తో, సెటిల్‌మెంట్ షెడ్యూల్ ఆస్తి యొక్క అన్ని పూర్తి రిగ్గ్‌లతో మరియు **తూర్పు బజార్‌లో సరిహద్దులో, పశ్చిమాన: మైలపల్లి శంకర్ స్థలం, ఉత్తరం: మైలపల్లి శ్రీవాసరావు స్థలం, దక్షిణం: కండెల ముఖంటి స్థలం** | | |
| (Loan A/C No.) 24630000006077, తొరటి అంకమరావ, తొరటి పూర్ణిమ | 28-నవంబర్-24 Rs. 5,33,237/-13-నవంబర్-24 నాటికి ఐదు లక్షల ముప్పైమూడు వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే | 05-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పల్నాడు జిల్లాలో నివాసం/వాణిజ్య ఆస్తి భూమి/భవనం/నిర్మాణం మరియు ఫిక్చర్‌ల భాగం మరియు పార్శిల్ అన్నీ. నరసరావుపేట R D సత్తెనపల్లి Sro సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి గ్రామపంచాయతీ కంకణాలపల్లి గ్రామం సర్వే నం. 79 అసెస్‌మెంట్ నం. 681 డోర్ నెం. 1-081 విస్తీర్ణం 99.5 చదరపు. గజాలు లేదా 83.58 చ. సైట్‌లో మీటర్ సైట్ మరియు 700 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ Rcc హౌస్‌ని నిర్మించారు. తూర్పున సరిహద్దులుగా ఉన్నాయి: T నాగేశ్వరరావు యొక్క సైట్, పశ్చిమం: ముంద్రా శ్రీనివాసరావు యొక్క సైట్, ఉత్తరం: నల్లబోతు జగన్నాథం, S సైట్., దక్షిణం: పంచాయతీ బజార్ | | |
| (Loan A/C No.) 24660000637519, కుంభ బుల్లియ్య, కుంభ నగమణి | 28-నవంబర్-24 Rs. 5,08,811/- 13-నవంబర్-24 నాటికి ఐదు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల పదకొండు రూపాయలు మాత్రమే | 05-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నివాస/వాణిజ్య ఆస్తి భూమి / భవనం / నిర్మాణం మరియు భాగాలు పల్నాడు జిల్లా నరసరావుపేట ఆర్ డి సత్తెనపల్లి సరో రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెం శివారు కొత్త బోధనం గ్రామ పంచాయతీ చౌటపాపాయపాలెం గ్రామం సై. నం. 103 అసెస్‌మెంట్ నెం. 549 డి. నం. 3-146 సైట్ 137 స్క్వేర్ యార్డ్స్ లేదా 114.532 స్క్వేర్ మీటర్లలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ హౌస్ 150 చదరపు అడుగులలో మరియు అక్కీ షీట్‌లతో 100 చదరపు అడుగులలో రూఫ్డ్ హౌస్. విద్యుత్ మీటర్ విద్యుత్ ఫిక్చర్స్ మరియు అన్ని గృహ సంబంధిత ఉపకరణాలతో సహా. తూర్పు: పంచాయతీ బజార్ 23 అడుగులు, పడమర: చేవూరి రంగయ్య ఆస్తి 23 అడుగులు, ఉత్తరం: కుంభ తిరుపతమ్మ ఆస్తి 531/2 ఫెట్, దక్షిణం: కుంభ చిన్న వెనికాల ఆస్తి 531/2 అడుగులు. | | |
| (Loan A/C No.) 22660000707942, గొట్టిపాటి లూర్ధయ్య, గొట్టిపాటి జ్యోతి | 13-నవంబర్-24 Rs. 4,99,523/-14-అక్టోబర్-24 నాటికి నాలుగు లక్షల తొంబై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే | 06-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నర్సరావుపేట ఆర్ డి ఫిరంగిపురం సబ్ డిస్ట్రిక్ట్ రేపూడి లిమిట్స్ గొల్లపాలెం గ్రామపంచాయతీ గొల్లపాలెం గ్రామ సర్వే డి నెం 169 డోర్ నెం 1-392 విస్తీర్ణం 97 చదరపు గజాలు Rcc ధడ 800 చదరపు అడుగుల **తూర్పు: గొట్టిపాటి యేసయ్య సైట్, పశ్చిమం గొట్టిపాటి, గొట్టిపాటి, గొట్టిపాటి, పశ్చిమం: దక్షిణం: బజార్** | | |
| (Loan A/C No.) 22660001435695, పూనం పద్మావతి, పూనం సాంబశివరావు, | 23-సెప్టెంబర్-24 Rs. 8,05,587/-13-సెప్టెంబర్-24 నాటికి ఎనిమిది లక్షల ఐదు వేల ఐదు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే | 06-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** గుంటూరు రోడ్ ఫిరంగిపురం సబ్ డిస్ట్రిక్ట్ దోకిపర్రు గామపంచాయత్ దోకిపర్రు గ్రామ సర్వే డో. నెం 37 మరియు 37/A విస్తీర్ణం 193-6 చదరపు గజాల Rcc ధాబా 600 తూర్పున సరిహద్దులుగా ఉంది: **షేక్ హుస్సేన్‌బీబీ సైట్ , పశ్చిమం: షేక్ హుస్సేన్‌బీబీ సైట్ , పశ్చిమం: షేక్ ఖాదర్, గౌస్ గల్లీ సైట్** | | |
| (Loan A/C No.) 23660002364889, Pallepogu పల్లెపోగు భాస్కరరావు, పల్లెపోగు మల్లేశ్వరి | 29-మార్చి-25 Rs. 6,20,189/- 26-మార్చి-25 నాటికి ఆరు లక్షల ఇరవై వేల నూట ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 06-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరమైన ఆస్తి మొత్తం భాగాలు 96.6667 స్క్వేర్ యార్డుల భూమిపై., సర్వే నెం.90-2బిలో, బేరింగ్ డోర్ నెం.1-142 సోమవరం గ్రామంలో, సోమవరం గ్రామపంచాయతీ ప్రాంతం, నందిగామ మండలం, సోమవరం గ్రామ సచివాలయ సబ్ రిజిస్ట్రీ, ఎన్టీఆర్ జిల్లా: పి. 200.56. చదరపు అడుగు **తూర్పు: తోటకూర సాంబయ్య ఆస్తి, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: మార్కపూడి సుందరరావు, దక్షిణం: సిసి రోడ్డు** | | |
| (Loan A/C No.) 23660000723649, బెల్లంకొండ నాగేంద్ర బాబు, నకిరికంటి దివ్య | 29-మార్చి-25 Rs. 8,10,209/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల పది వేల రెండు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే | 06-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** మొదటి అంతస్తులో 20.5 చదరపు చదరపు అడుగుల విభజించబడని ఉమ్మడి విస్తీర్ణంలో ఉన్న ఫ్లాట్ ఆస్తి, మొత్తం విస్తీర్ణంలో 82.0 చదరపు గజాలు, 735.0 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యంతో. R.S. నెం. 666/2లో అసిస్టెంట్ నెం. 114005264 బేరింగ్ డోర్ నెం. 11-64 నందిగామ గ్రామంలో నందిగామ నగర పంచాయతీ ప్రాంతం నందిగామ మండలం నందిగామ సబ్ రిజిస్ట్రీ N T R జిల్లాకు చెందినది. **తూర్పు: డ్రైనేజీ, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: చెగోని శ్రీనివాసరావు ఆస్తి, దక్షిణం: డ్రైనేజీ** | | |
| (Loan A/C No.) 23660002291305, ఉప్పెల్లి మేరి ఉప్పెల్లి పుల్లయ్య | 31-డిసెంబర్-24 Rs. 5,56,115/-12-డిసెంబర్-24 నాటికి ఐదు లక్షల యాభై ఆరు వేల నూట పదిహేను రూపాయలు మాత్రమే | 06-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 57.3611 సర్వే నెం.67, బేరింగ్ డోర్ నెం.4-9 వేములపల్లి గ్రామం, వేములపల్లి గ్రామపంచాయతీ ప్రాంతం, కంచికచెర్ల మండలం, వేములపల్లి గ్రామ సచివాలయాలు సబ్ రిజిస్ట్రీ వద్ద ఉంది, 57.3611 సర్వే నెం.4-9లో ఉన్న ఆస్తి, **ఉత్తరం, కృష్ణా జిల్లా ఉత్తరం, రోడ్డు, పశ్చిమాన సరిహద్దు: ప్రాపర్టీ: తూర్పు: ఉప్పెల్లి వెంకట్రావమ్మ ఆస్తి, దక్షిణం: ఉప్పెల్లి వెంకటేశ్వరులు ఆస్తి** | | |
| (Loan A/C No.) 21630000009107, సయ్యద్ సాజిద్, ఆయేషా | 30-సెప్టెంబర్-24 Rs. 24,52,838/- 13-సెప్టెంబర్-24 నాటికి ఇరవై నాలుగు లక్షల యాభై రెండు వేల ఎనిమిదివందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే | 06-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రతిపాదిత ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్‌తో కలిపి 529 చదరపు గజాల నివాస స్థలం దానిలో అన్ని హక్కులతో కూడిన మొదటి అంతస్తు నివాస భవనం స్క్వేర్ నెం. 68/2 లో అన్ని హక్కులతో కూడిన ఈజ్‌మెంట్ స్థానం, డోర్ నెం. 10-60 దగ్గర డోర్ నెం. 10-60 ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 1327 పెండ్యాల గ్రామం మరియు గ్రామ పంచాయతీ ప్రాంతం కాంచికచడ మండలం కంచికచర్ల సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా **తూర్పు సరిహద్దులో ఉంది: షేక్ ఖజారిహుముద్దీన్ ఆస్తి, పశ్చిమం: ఇల్లు షేక్ సాజిత్‌కు చెందినది, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు** | | |
| (Loan A/C No.) 23660001293049, గుడిపాటి ప్రమీల, గడిపాటి అబ్రహాం | 03-ఫిబ్రవరి-25 Rs. 5,15,417/-16-జనవరి-25 నాటికి ఐదు లక్షల పదిహేను వేల నాలుగు వందల పదిహేడురూపాయలు మాత్రమే | 07-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం.లో 139.6219 స్క్వేర్ యార్డ్‌ల భూమి ప్రకటనపై ఆస్తి. 298-1 బేరింగ్ డోర్ నెం. 1-68 కొడవటికల్లు గ్రామం కొడవటికల్లు గ్రామ పంచాయితీ ఏరియా చందారియపాడు మండలం కొడవటికల్లు గ్రామ సచివాలయ సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా బేరింగ్‌లో ఉంది. **తూర్పు: చవల రాజమ్మ ఆస్తి, పడమర: C C రోడ్, ఉత్తరం: అంగన్‌వాడీ సెంటర్, దక్షిణం: గుడిపాటి వెంకటేశ్వర్లు ఆస్తి** | | |
| (Loan A/C No.) 23660001443348, ఉలవలపూడి అజూర్ కుమార బాబు, ఉలవలపూడి బేబి | 27-మార్చి-25 Rs. 5,90,311/- 26-మార్చి-25 నాటికి ఐదు లక్షల తొంబై వేల మూడు వందల పదకొండురూపాయలు మాత్రమే | 07-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 165.0 చదరపు గజాల స్థలంలో ఆస్తి., సర్వే నెం. 455-6లో, బేరింగ్ డోర్ నెం.2-336, పెద్దవరం గ్రామం, పెద్దవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, నందిగామ మండలం, పెద్దవరం గ్రామ సచివాలయ సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా బేరింగ్‌బౌండ్‌లో ఉంది. **తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఉలవలపూడి లక్ష్మీకాంతం ఆస్తి.** | | |
| (Loan A/C No.) 23660001040426, వేల్పుల సంజీవరావు, వేల్పుల సరోజిని | 21-ఆగస్టు-24 Rs. 6,37,704/-13-ఆగస్టు-25 నాటికి ఆరు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల నాలుగురూపాయలు మాత్రమే | 07-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** RCC భవనం యొక్క స్థిరాస్తి యొక్క అన్ని భాగాలు మరియు పార్శిల్ 96.8 చదరపు గజాల విస్తీర్ణంలో, R S N 0 193 బేరింగ్ డోర్ నంబర్ 4-496 లో అడవిరావులపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, అడవిరావులపాడు గ్రామంలో ఉంది, నందిగామ మండలం, నందిగామ సబ్ రిజిస్ట్రీ ఉత్తరప్రదేశ్ జిల్లా తూర్పున బంధించబడింది: మార్గం, పశ్చిమం: తురియాపట్ కళాధర రావు ఆస్తి, ఉత్తరం: వేల్పుల యోహాను నివాసి, దక్షిణం: కమ్మవరపు సూరి బాబు ఆస్తి | | |
| (Loan A/C No.) 24660000867615, నెమలికొండ చెలమచారి, నెమలికొండ ఈశ్వరమ్మ | 28-నవంబర్-24 Rs. 7,30,006/- 13-నవంబర్-24 నాటికి ఏడు లక్షల ముప్పై వేల ఆరు రూపాయలు మాత్రమే | 07-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 42.1389 చదరపు గజాల విస్తీర్ణం లేదా 228.08 చదరపు అడుగుల నివాస స్థలం యొక్క పునాది ప్రాంతం RCC పైకప్పు గల నివాస భవనంతో పాటు R S నెం. 105-2B డోర్ నెం. 4-70 లో అన్ని హక్కులతో కూడిన ఈజ్‌మెంట్ స్థానం ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 670 షేర్ మొహమ్మద్ పేట గ్రామం షేర్ మొహమ్మద్ పెంపుడు జంతువుల పంచాయతీ ప్రాంతం జగ్గయ్యపేట మండలం షేర్ మొహమ్మద్ పేట గ్రామం సచివాలయం సబ్ రిజిస్ట్రార్ కృష్ణ జిల్లా సరిహద్దులో ఉంది. **తూర్పు: నకటు మల్లయ్య, పశ్చిమం: సిసి రోడ్, ఉత్తరం: బడే కృష్ణ, దక్షిణం: సిసి రోడ్** | | |
| (Loan A/C No.) 22660000952559, పెరికల రవి కుమార్, మట్టుపల్లి అనూరాధ | 27-ఆగస్టు-24 Rs. 5,21,865/- 19-ఆగస్టు-24 నాటికి ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 06-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** గుటూరు జిల్లా, గుట్రు R,D., ఫిరంగిపురం సబ్-డిస్ట్, ఫిరంగిపురం గ్రామపంచాయత్, ఫిరంగిపురం గ్రామం, S.No. D.No .391/A బ్లాక్ నం.10 D.No. 10-266, అసెస్‌మెంట్ నెం.2262, విస్తీర్ణం .62 చదరపు గజాల స్థలం ఆ గ్రౌండ్ ఫ్లోర్‌లో 300 చదరపు అడుగుల Rcc ధాబా మరియు ఫ్రిస్ట్ ఫ్లోర్ 200 చదరపు అడుగుల Acc హౌస్ **తూర్పు: పిల్లి మరియన్న ఇల్లు, పశ్చిమం: నల్లపు షోరమ్మ ఇల్లు, ఉత్తరం: పిల్లి మరియన్న ఇల్లు, పశ్చిమం: నల్లపు షోరమ్మ ఇల్లు, ఉత్తరం: పచ్చల షోరమ్మ ఇల్లు** | | |
| (Loan A/C No.) 23660000672483, సంకురి నాగరత్నం, సంకురి విజయ్ కుమార్ | 26-ఆగస్టు-24 Rs. 5,49,236/- 19-ఆగస్టు-24 నాటికి ఐదు లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే | 06-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** గుటూరు జిల్లా, గుట్రు R,D., ఫిరంగిపురం సబ్-డిస్ట్, ఫిరంగిపురం గ్రామపంచాయత్, ఫిరంగిపురం గ్రామం, S.No. D.No .391/A బ్లాక్ నం.10 D.No. 10-266, అసెస్‌మెంట్ నెం.2262, విస్తీర్ణం .62 చదరపు గజాల స్థలం ఆ గ్రౌండ్ ఫ్లోర్‌లో 300 చదరపు అడుగుల Rcc ధాబా మరియు ఫ్రిస్ట్ ఫ్లోర్ 200 చదరపు అడుగుల Acc హౌస్ **తూర్పు: పిల్లి మరియన్న ఇల్లు, పశ్చిమం: నల్లపు షోరమ్మ ఇల్లు, ఉత్తరం: పిల్లి మరియన్న ఇల్లు, పశ్చిమం: నల్లపు షోరమ్మ ఇల్లు, ఉత్తరం: పచ్చల షోరమ్మ ఇల్లు** | | |
| (Loan A/C No.) 23660002291685, రావులపల్లి గౌరి ప్రియాంక, రావులపల్లి కాశయ్య | 29-మార్చి-25 Rs. 5,22,338/- 26-మార్చి-25 నాటికి ఐదు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే | 06-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** గుంటూరు జిల్లా, నరసరాపేట R.D, ఫిరంగిపురం SRO, ఫిరంగిపురం గ్రామ పంచాయితీ, ఫిరంగిపురం గ్రామం సర్వే నెం-393/A/A1, అసెస్‌మెంట్ నెం-3194, డోర్ నెం-16-08 స్థలం 65 'ఎ చదరపు గజాలు లేదా **తూర్పు 54.758 చదరపు మీటర్ల స్థలం: ఖాళీ స్థలం: జోజప్ప ఇల్లు 40 అడుగులు, పశ్చిమం: కర్కోటి నాగభూషణం 40 అడుగులు, ఉత్తరం: తెనాలి బాల స్వోరి'S సైట్ 14% అడుగులు., దక్షిణం: పంచాయతీ బజార్ 14% అడుగులు.** | | |
| (Loan A/C No.) 23660000593482, పెరికల రాజు, పెరికల లూర్థు మేరి | 15-మే-24 Rs. 11,33,529/-02-మే-24 నాటికి పదకొండు లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే | 06-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి బేరింగ్ గుంటూరు.R.D, ఫిరంగిపురం ఉప-జిల్లా, ఫండియారం గ్రామపంచాయతీ, ఫిరంగిపురం గ్రామం, సర్వే D నెం.608/A1, అసెస్‌మెంట్ నంబర్: 2226, డోర్ నెం.15-52, విస్తీర్ణం 104 సై యార్డ్స్ Rcc ధాబా ప్రస్తుతం పెర్కల రాజు ,S/0 (లేట్) పి.ప్రకాశం, సెడ్ ప్రాపర్టీకి చెందినది. ఫాస్ట్ షెడ్యూల్. ప్లెయింత్ ఏరియా 100 చదరపు అడుగుల Acc -100 చ॥ అడుగులు **తూర్పు: పెరికల ప్రసాద్ 55 అడుగులు, పశ్చిమం: పంచాయతీ సిమెంట్ రోడ్ 55 అడుగులు, ఉత్తరం: నెమలికంటి ఆనంద సైట్ 17 అడుగులు, దక్షిణం: గుంటూరు నుండి నరసరావుపేట హైవే రోడ్డు 17 అడుగులు.** | | |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

సం/-

తేది : 08/08/2025 స్థలం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# మానం - అభిమానం!

మన దేశం శతాబ్దాలుగా సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ బంధాలు, మానవ విలువలు, ఆచారాలు అనే బలమైన పునాదులపై నిలిచి ఉంది. "మనిషి ధనం సంపాదించుకోవచ్చు, కానీ విలువలు సంపాదించుకోవడం కష్టమని" పెద్దలు చెబుతుంటారు. అయితే కాలక్రమేణా ఆ విలువలు క్షీణిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. నేడు మనం చూస్తున్న సమాజం– సాంకేతికత, గ్లోబలైజేషన్, ఆర్థిక స్వేచ్ఛ, వ్యక్తిగత స్వాతంత్ర్యాలతో నిండి ఉంది. ఇవన్నీ అభివృద్ధికి సంకేతాలు అయినప్పటికీ, ముఖ్యంగా మహిళల జీవితంలో ఈ మార్పులు నైతిక దిక్సూచిని మార్చేలా చేస్తున్నాయని చెప్పక తప్పదు. మానం,అభిమానం మధ్య ఉన్న రేఖ ఇప్పుడు చెరిగిపోతూ ఉంది. ప్రత్యేకంగా మహిళల్లో ఆర్థిక స్వాతంత్ర్యం పెరగడం సమాజానికి ఒక పాజిటివ్ పరిణామం. ఇది వారి జీవన ప్రమాణాలను పెంచింది, స్వయంగా నిర్ణయాలు తీసుకునే శక్తిని ఇచ్చింది. కానీ మరోవైపు, ఈ స్వేచ్ఛ కొన్నిసార్లు నైతిక నియంత్రణను బలహీనపరుస్తోంది. కొన్ని సందర్భాల్లో, వ్యక్తిగత ఆనందం, స్వీయ సంతృప్తి అనే పేరుతో కుటుంబ బంధాలు, బాధ్యతలను పక్కన పెట్టే ధోరణి పెరుగుతోంది. ఒకప్పుడు పెద్దల సలహాలు, కుటుంబ పరిరక్షణ, సాంఘిక పరిమితులు మహిళలకి ఒక రక్షణ కవచంగా ఉండేవి. కానీ సంయుక్త కుటుంబ వ్యవస్థ క్షీణత, నగరీకరణ, స్వతంత్ర నివాసాలు, "డేటింగ్" మరియు "కో%-%లివింగ్" వంటి పాశ్చాత్య జీవనశైలులబీఇవన్నీ ఈ విలువల మార్పుకు దోహదం చేస్తున్నాయి.వివాహేతర సంబంధాలు పెరుగుతున్న నేపథ్యంలో, శృంగారాన్ని కేవలం శారీరక సంతృప్తి కోసం మాత్రమే చూస్తున్న ధోరణి విస్తరిస్తోంది.కండోం లాంటి సాధనాల వల్ల, ఇది చాలాసహజమైన విషయంగా మారిపోయింది. దీనికి నిదర్శనమే 2012 లోనే చెన్నైలో హోటల్స్ ,లాడ్జిలకు దగ్గర ఉన్న డ్రైనేజిల్లో లెక్కలేనన్ని కండోంలు బయటపడటం.ఇది అప్పట్లో సంచలనం అయినా,ఇప్పుడు ఇది సర్వ సాధారణ విషయంగా మారింది. "కండోమ్ వాడటం వల్లనే ఏదైనా తప్పు చేయవచ్చు" అనే తప్పుడు అభిప్రాయం మానసికంగా ప్రేరేపించబడటం కూడా జాగ్రత్త పడవలసిన అంశం. ఇది లైంగిక సంబంధాలపై ఒక రకమైన అవగాహన లోపాన్ని తెచ్చిపెడుతుంది. శృంగార సంబంధం కేవలం శారీరక చర్య మాత్రమే కాకుండా, ఆత్మీయత, పరస్పర గౌరవం, బాధ్యత పైన ఆధారపడుతుందని అనుకునే విలువలు ఇప్పుడు కనిపించడం లేదు. నేడు "స్వేచ్ఛ" అనే మాట ఎంతో మంది యువతిప్రత్యేకంగా మహిళల జీవితంలో విప్లవాత్మక మార్పులకి నిదర్శనం అయింది. ఆర్థిక స్వేచ్ఛ, లైంగిక స్వేచ్ఛ, వ్యక్తిగత స్వేచ్ఛ వంటివి సమాజంలో అందరికీ సాధ్యం కావాలన్న ఆశతో వచ్చినవే. కానీ వీటికి ఉన్న నిజమైన గుణాలు, పరిమితులు, మరియు వాటి ప్రభావాలను సరిగా అర్థం చేసుకోకుండా ఉన్నప్పుడు, అవి మహిళల జీవితాలలో సంతోషం కంటే ఎక్కువ బాధలకే మూలం అవుతుంది. ఆర్థిక స్వేచ్ఛ అంటే ఏదో ఒకరిని మీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించగలగడం. కానీ ఈ స్వేచ్ఛతో ఉన్న బాధ్యతలు, సమాజం, కుటుంబం నుంచి వచ్చే ఒత్తిళ్ళను అన్నీ ఒక్కసారిగా తీసుకోవడం కూడా కావాలి. అయితే చాలామందికి ఆ బాధ్యత భారం లాంటిది, ఫలితంగా ఒత్తిళ్ళు, ఒంటరితనం, మానసిక ఒత్తిడులు పెరిగిపోతున్నాయి. స్వతంత్రంగా ఉండటం అంటే ఎవరూ సహాయం లేకుండా ఎదగాల్సిన బాధ్యత అని భావిస్తే, అది మరింత కష్టంగా మారుతుంది.లైంగిక స్వేచ్ఛ కూడా ఒక ముఖ్యమైన అంశం. మహిళలు తమ శరీరంపై, తమ ఇష్టాలపై స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే హక్కు కలిగి ఉండాలి. కానీ ఈ స్వేచ్ఛకు సరిహద్దులు లేకపోతే, అది స్త్రీల జీవితాల్లో భ్రమలు, సతమతాలు, ఎమోషనల్ ఎమ్మటు దారితీస్తోంది. శృంగార సంబంధాల్లో తాత్కాలికత, బాధ్యతలేమి, సంబంధాల లోతు లేకపోవడం వల్ల ఎక్కువగా ఒత్తిడి, అనిశ్చితి కలుగుతాయి. వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో, వృత్తులు తమ కర్తవ్యాన్ని, కుటుంబ బాధ్యతల్ని పక్కన పెట్టడం ఎక్కువైంది. ఈ ధోరణి కుటుంబ బంధాలను దెబ్బతీయడంతోపాటుబీ స్వేచ్ఛ అనేది బాధ్యతతో కూడినది అనే తత్వాన్ని మర్చిపోవడం వల్ల వారు సంతోషం కన్నా మరింత మనోనిగ్రహ సమస్యలను ఎదుర్కొంటున్నారు.మొత్తానికి, ఈ స్వేచ్ఛలు మహిళల జీవితాలలో "సంతోషం" కన్నా "విషాదం" ని ఎక్కువగా తీసుకువస్తున్నాయి. సమాజం, కుటుంబం, మానసిక ఆరోగ్యం అన్నీ కలిపి స్త్రీ జీవితాన్ని సుస్థిరంగా, సంతోషంగా నిలబెట్టాలంటే ఈ స్వేచ్ఛలకు సరైన దృక్పథం, నైతిక విలువలు, బాధ్యతల పట్ల అవగాహన తప్పనిసరి.ప్రపంచంలో కొన్ని చోట్ల, ముఖ్యంగా థాయిలాండ్ రాజధాని బాంకాక్ లాంటి నగరాల్లో, మహిళలు లైంగిక స్వేచ్ఛతో పాటు ఆర్థిక, సామాజిక స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నారు. ఈ స్వేచ్ఛలు ఆధునిక సమాజానికి ఒక ముందడుగు వంటివి కనిపించవచ్చు. కానీ అవి ఎన్నో సమస్యలను కూడా పునాది కావడం వాస్తవం.బాంకాక్ ఒక కాలంలో "లైంగిక పరమైన స్వేచ్ఛా రాజధాని" గా పేరుగాంచింది. అక్కడి యువత, ముఖ్యంగా మహిళలు, ఆర్థిక స్వతంత్రం, వివిధ ఉద్యోగాల అవకాశాలతో పాటు వారి శారీరక స్వేచ్ఛను గౌరవించేలా జీవితాన్ని గడుపుతున్నారు. కానీ ఈ స్వేచ్ఛ వెనుక ఉన్న నిజం మాత్రం అందరికీ అంతసుఖదాయకం కాదు.ఎప్పుడైనా మానసికంగా, భావోద్వేగంగా ఒక ఒంటరిగా ఉన్న ఒకరు తటస్థంగా ఎక్కువ సంఖ్యలో లైంగిక సంబంధాలను అనుభవిస్తే, ఆ వ్యక్తి లోతైన ఆనందం పొందడంలో అసమర్థత కలుగుతుంది. బాంకాక్లో ఈ స్వేచ్ఛ కారణంగా అనేక మహిళలు శారీరకంగా వలస, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడి, అనిశ్చితి మధ్య జీవిస్తున్నారు.లైంగిక స్వేచ్ఛ పెరగడం వలన, అనేక సందర్భాల్లో బాధ్యతా భావం తగ్గిపోవడం, సంబంధాల అనుభూతులు తగ్గిపోవడం సహజం. తాత్కాలిక ఆనందాల కోసం కొద్దిసేపటి సంతోషాలకే జీవించటం, దీని వల్ల ఆత్మీయ బంధాలు, కుటుంబ సంబంధాలు బలహీనపడటం ఎక్కువగా కనబడుతోంది.అంతేకాక, ఈ స్వేచ్ఛ వల్ల మహిళలు శారీరక దారుణాలకు గురికావడం, అనేక రకాల రోగాలు, ప్రమాదాలకు ఇంకా గురవుతుండటం కూడా ఎదురవుతున్నాయి. దీని వల్ల వారి ఆర్థిక పరిస్థితులు మరింత ద్రవిశ్యమవుతుండటంతో పాటు, ఆత్మగౌరవంలో కూడా లేదాలు వస్తున్నాయి. ఈ స్వేచ్ఛని సమాజంలోని పురుషులు కూడా వినియోగించి, మహిళలను ఒక వస్తువుగా చూస్తున్న దృక్పథం పెరిగిపోతోంది. ఇది సామాజికంగా పెద్ద సమస్యగా నిలుస్తోంది. సమానత్వం పేరుతో వచ్చిన ఈ స్వేచ్ఛలు నిజంగా మహిళలను సుఖంగా కాకుండా మరింత బాధ్యతలేని, అస్థిర జీవితానికి దారితీస్తున్నాయనే ఆందోళన కూడా ఇప్పుడు కనిపిస్తూ ఉంది. విలువలు–నైతికత అవసరమా?అన్న ప్రశ్న కూడా తలెత్తవచ్చు. కానీ ఇప్పటి స్వేచ్ఛ నిజంగా సంతోషాన్ని ఇస్తుందా ?భద్రతను కలిగిస్తుందా ?అన్న ప్రశ్నకు సమాధానం అవును అయితే ఇవన్నీ ఆలోచించాల్సిన విషయాలు కాదు. కానీ ఇప్పటి లైఫ్ స్టైల్ ,ఆర్థిక స్వేచ్ఛ అన్నీ కలిసి స్త్రీలకు ఇంకా గందరగోళాన్ని పడేస్తున్నాయి కనుక ఈ చర్చ అవసరమే. మానం %"%అభిమానం మధ్య కొట్టుమిట్టాడుతూ కూడా విలువలు భూతద్దం పెట్టి వెతికినా కనిపించడం లేదు. నైతిక ప్రమాణాలు పడిపోతూ ఉంటే సమాజ భవిష్యత్తు తరాలు కూడా ఈ దిశనే ఆదర్శంగా భావిస్తే,దేశ ప్రతిష్ట కూడా దిగజారిపోతుంది.అందుకే ఇది ఆలోచించాల్సిన విషయం,అలాగే ఇది మారాల్సిన సమయం కూడా!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గానీ పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# నువ్వా? నేనా?

■ వేల ఏళ్ల చరిత్రలో ఈ దేశంలో సంతరించుకున్న అనేక మార్పులు ■ ఈ క్రమంలో ప్రధాని మోడీ వారసుడెవరన్నది దేశ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ ■ పోటీలో ముందున్న నాయకులు యోగి ఆదిత్యనాథ్,అమిత్ షాలు ■ కఠిన నిర్ణయాలు తీసుకోగల సమర్థ నేతగా యోగి ఆదిత్యకు పేరు ■ జాతీయ భద్రత, అంతర్గత వ్యవహారాలు కఠిన చట్టాల అమలు ఘనుడు షా

తేజస్వి
హైదరాబాద్

**పుణ్యభూమిగా,వేదభూమిగా,ఆధ్యాత్మిక ఉన్నతిలో కూడా ప్రత్యేక ముద్రతో 146 కోట్ల జనాభాతో ప్రగతి దిశగా వేగంగా విస్తరిస్తున్న దేశం భారత దేశం. సాంస్కృతిక వైభవం, చారిత్రక ఘనత ఉన్న ఈ దేశం వేల ఏళ్ల చరిత్రలో ఈ దేశం అనేక మార్పులను, విప్లవాలను, విజయాలను చూసింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛను కాపాడుతూ, అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తున్న ఈ దేశానికి శక్తివంతమైన నాయకత్వం ఎప్పుడూ అవసరం. ప్రస్తుతం బిజెపి మోది నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో దూసుకువెళ్తూ ఉంది. 75 వ వడిలో అడుగుపెట్టబోతున్న మోది ఇప్పటికీ సమర్థవంతమైన నాయకులుగా ఉన్నాబీ ఆయన వారసుడిగా ఉండే శక్తి సామర్థ్యాలు ఎవరికీ ఉన్నాయి అన్న ప్రశ్న ఇప్పుడు దేశం ముందుంది. ఈ పోటీలో ముందున్న నాయకులు యోగి ఆదిత్యనాథ్,అమిత్ షాలు. ఈ ఇద్దరూ తమ తమ హెూదాల్లో తీసుకువచ్చిన సంస్కరణలు వీరిని మిగిలిన నాయకుల**



**యోగి ఆదిత్యనాథ్:** యోగి ఆదిత్యనాథ్, ఆధునిక భారత రాజకీయ వేదికలో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడు. ఆయనను చాలామంది కఠిన పరిపాలన, తక్షణ నిర్ణయ సామర్థ్యం, మరియు చట్టం%-%వ్యవస్థపై కట్టుదిట్టమైన పట్టు కలిగిన నేతగా గుర్తిస్తారు. 2017లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత, ఆయన రాష్ట్రాన్ని మాఫియా రాజ్యం నుండి అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల ఆకర్షణ, మహిళా భద్రత, మరియు పరిశ్రమల విస్తరణ వంటి రంగాల్లో ఆయన అమలు చేసిన చర్యలు జాతీయస్థాయిలో చర్చనీయాంశమయ్యాయి.

**ఆధ్యాత్మిక ప్రస్థానం నుండి రాజకీయ జీవితం వరకూ :**

యోగి ఆదిత్యనాథ్ 1972 జూన్ 5న ఉత్తరాఖండ్లోని పంచూర్ గ్రామంలో అజయ్ సింగ్ బిష్ట జన్మించారు. చిన్ననాటి నుంచే ఆయన క్రమశిక్షణా జీవనశైలి, సామాజిక సేవలపై ఆసక్తి చూపించారు. గణితశాస్త్రంలో బాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన తరువాత, గోరఖ్పూర్లోని గోరఖ్పీఠానికి వెళ్లి మహంత్ అవైద్యనాథ్ శిష్యునిగా చేరారు. సన్యాసం స్వీకరించిన తరువాత "యోగి ఆదిత్యనాథ్" అనే పేరు పొందారు. ఆధ్యాత్మిక కార్యకలాపాలతో పాటు, ఆయన స్థానిక ప్రజల సమస్యలు పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించారు. ఈ సామాజిక సేవా దృక్పథమే ఆయనను రాజకీయ ప్రవేశానికి దారితీసింది. 1998లో గోరఖ్పూర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన యోగి ఆదిత్యనాథ్, కేవలం 26 ఏళ్ల వయసులో లోక్సభకు ఎన్నికయ్యారు. ఈ విజయంతో ఆయన అప్పటి అత్యంత యువ పార్లమెంట్ సభ్యులలో ఒకరయ్యారు. ఆ తరువాత వరుసగా ఐదు సార్లు గెలిచి, గోరఖ్పూర్ ప్రజలతో బలమైన సంబంధాన్ని కొనసాగించారు. ఆయన ప్రసంగాలలో క్రమశిక్షణ, ధైర్యం, మరియు స్పష్టత కనిపిస్తాయి. ఈ లక్షణాలు ఆయనను కేవలం ప్రాంతీయ నాయకుడిగా కాకుండా జాతీయస్థాయిలో గుర్తింపు పొందేలా చేశాయి. 2017లో ఉత్తరప్రదేశ్లో బీజేపీ ఘన విజయం సాధించగా, పార్టీ యోగి ఆదిత్యనాథ్ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంది. పదవి స్వీకరించిన మొదటి రోజునే ఆయన భ్రష్టాచార నిర్మూలన, చట్టం–వ్యవస్థ బలోపేతం, మరియు పారదర్శక పరిపాలనపై దృష్టి పెట్టారు. ప్రభుత్వ విభాగాలలో హాజరు నమోదు వ్యవస్థను డిజిటలైజ్ చేసి, ఉద్యోగుల క్రమశిక్షణను పెంపొందించారు. మంత్రులు, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో నేరుగా పాల్గొనాలని ఆదేశించారు.

**సంస్కరణల దిశగా :**

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత,యోగి ఆదిత్యనాథ్ చట్ట వ్యవస్థ పునరుద్ధరణను ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో మాఫియా ప్రభావాన్ని తగ్గించడానికి ప్రత్యేక టాస్క్ఫోర్స్ ఏర్పాటు చేశారు. నేరస్తుల ఆస్తులను స్వాధీనం చేసుకుని వాటిని పబ్లిక్ యూజ్కు మార్చే విధానం ప్రవేశపెట్టారు. మహిళల భద్రత కోసం "ఆంటీ–రోమియో స్క్వాడ్స్" ఏర్పాటు చేసి, స్కూళ్లు, కాలేజీలు, మరియు పబ్లిక్ ప్రదేశాల్లో భద్రతను బలోపేతం చేశారు. పోలీసులు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించేందుకు సీసీటీవీ నెట్వర్క్, డిజిటల్ ఎఫ్ ఐ ఆర్ , మరియు మహిళా హెల్ప్లైన్ వంటి సదుపాయాలను అందించారు.

**మౌలిక సదుపాయాల అభివృద్ధి:**

యోగి ఆదిత్యనాథ్ పరిపాలనలో ఉత్తరప్రదేశ్ మౌలిక సదుపాయాల రంగంలో భారీ మార్పులు చూశింది. పూర్వాంచల్ ఎక్స్ప్రెస్వే, బుందేల□ండ్ ఎక్స్ప్రెస్వే వంటి ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యాయి. జ్యువార్ అంతర్జాతీయ విమానాశ్రయం, కుషీనగర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులు రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడిదారులకు మరింత సులభంగా చేరువ చేశాయి. పరిశ్రమలకు అవసరమైన పార్కులు, డిఫెన్స్ కారిడార్, మరియు టెక్స్టైల్ క్లస్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచారు.

**పెట్టుబడుల ఆకర్షణ:**

ఉత్తరప్రదేశ్ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా మార్చడం యోగి ఆదిత్యనాథ్ ప్రధాన లక్ష్యాలలో ఒకటి. 2023 గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్లో ₹33 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు అందుకోవడం ఆయన పరిపాలనా దూరదృష్టిని సూచిస్తుంది. పరిశ్రమలకు సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను ప్రవేశపెట్టి, అనుమతుల ప్రక్రియను సులభతరం చేశారు. దీని వల్ల దేశీయ మరియు అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఉత్తరప్రదేశ్లో కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడానికి ముందుకు వచ్చారు.

**సామాజిక సంక్షేమ పథకాలు:**

యోగి ఆదిత్యనాథ్ పరిపాలనలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి, మరియు రైతు వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయి. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన కింద లక్షలాది కుటుంబాలకు పకా ఇళ్లు నిర్మించి అందించారు. ఈ ఇళ్లు విద్యుత్, నీరు, మరియు వంట గ్యాస్ సదుపాయాలతో కూడినవిగా నిర్మించబడ్డాయి. ఉజ్వల యోజన ద్వారా పేద కుటుంబాలకు ఉచిత ఎల్ పిజి కనెక్షన్లు ఇవ్వడం ద్వారా మహిళల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు ప్రతి సంవత్సరం ₹6,000 నేరుగా బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం వల్ల రైతు కుటుంబాలకు ఆర్థిక భారం కొంత తగ్గింది.

**ఆరోగ్య రంగ సంస్కరణలు:**

ఆయుష్మాన్ భారత్ యోజనను ఉత్తరప్రదేశ్లో వేగవంతంగా అమలు చేయడం ద్వారా లక్షలాది కుటుంబాలకు ₹5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా లభించింది. జిల్లా ఆసుపత్రులను ఆధునిక పరికరాలతో సమృద్ధిగా తీర్చిదిద్దారు. 100 కొత్త మెడికల్ కాలేజీల ప్రణాళికను ప్రకటించడం ద్వారా భవిష్యత్తులో వైద్య సేవల లభ్యత పెరుగుతుంది. కోవిడ్–19 మహమ్మారి సమయంలో యోగి ప్రభుత్వం వేగంగా టెస్టింగ్, ఆక్సిజన్ సరఫరా, మరియు వ్యాక్సినేషన్ కార్యక్రమాలను అమలు చేసింది. ఈ చర్యలతో ఆయన పరిపాలన సంక్షోభాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని చూపింది.

విద్యా రంగ సంస్కరణలు:

ప్రాథమిక పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు విద్యా మౌలిక వసతులపై భారీ పెట్టుబడులు పెట్టబడ్డాయి. స్కూల్ చలో అభియాన్ ద్వారా పాఠశాలల్లో డ్రాప్ అవుట్ రేటు తగ్గింది. స్మార్ట్ క్లాస్రూమ్లు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు ప్రవేశపెట్టి విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచారు. నూతన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అమలులో రాష్ట్రం వేగంగా ముందుకు సాగింది. ఉపాధ్యాయ నియామకాలను పారదర్శకంగా చేసి, గ్రామీణ ప్రాంతాల్లో కూడా బోధనా నాణ్యతను మెరుగుపరిచారు.

మహిళా సాధికారత కార్యక్రమాలు:

మహిళా భద్రత, ఉపాధి, మరియు విద్యపై యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. మిషన్ శక్తి కింద మహిళా పోలీస్ బలగాల విస్తరణ, హెల్ప్లైన్ నంబర్లు, మరియు అవగాహన కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. మహిళా స్వయం సహాయక సమూహాలకు ఆర్థిక సాయం అందించడం ద్వారా గ్రామీణ మహిళలు చిన్న వ్యాపారాలు ప్రారంభించగలిగారు. ఇంటర్కాలేజీలలో, విశ్వవిద్యాలయాలలో మహిళా విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించబడ్డాయి.

**రైతు సంక్షేమ చర్యలు:**

రైతుల పంటలకు కనీస మద్దతు ధరలు పెంచడం, సమయానికి పంట కొనుగోలు చేయడం, మరియు చెల్లింపులు నేరుగా బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేయడం వంటి చర్యలు తీసుకోబడ్డాయి. పంట బీమా పథకాల అమలు వేగవంతం చేయబడింది. సేద్యం కోసం ఉచిత విద్యుత్ సరఫరా, సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు అందించడంలో ప్రభుత్వం ముందంజలో ఉంది.

**ఆర్థిక అభివృద్ధి – పెట్టుబడులు:**

యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రత్యేక విధానాలు అమలు చేసింది. పరిశ్రమల కోసం సింగిల్ విండో సిస్టమ్, భూసమీకరణలో సౌలభ్యం, మరియు పన్ను రాయితీలు అందించడం ద్వారా రాష్ట్రంలో పెట్టుబడి వాతావరణం మెరుగుపడింది. డిఫెన్స్ కారిడార్, టెక్స్టైల్ పార్కులు, ఐటీ హబ్లు వంటి ప్రాజెక్టులు ఉపాధి అవకాశాలను విస్తరించాయి.

**అమిత్ షా :**



అమిత్ షా, ఆధునిక భారత రాజకీయాల్లో అత్యంత ప్రభావశీలమైన నాయకుల్లో ఒకరు. బీజేపీకి ఎన్నికల విజయాలను అందించిన మాస్టర్ స్ట్రాటజిస్ట ఆయన పేరు ప్రఖ్యాతులు గాంచారు. 2014లో కేంద్రంలో బీజేపీ ఘన విజయానికి తరువాత, పార్టీ అధ్యక్షుడిగా మరియు తరువాతఇప్పటికీ హెూంమంత్రిగా ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన తీసుకున్న కఠిన నిర్ణయాలు, పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కీలక బిల్లులు, మరియు చట్టం%-%వ్యవస్థ, జాతీయ భద్రత రంగాలలో చేసిన మార్పులు భారత రాజకీయ దిశను ప్రభావితం చేశాయి.

**రాజకీయ జీవితం :**

అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. తరువాత ఆయన గుజరాత్లో పెరిగారు. చిన్నప్పటి నుంచే ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) కార్యకలాపాలలో పాల్గొన్నారు. 1980లలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో చురుకైన సభ్యుడిగా పనిచేశారు. 1980 చివరలో ఆయన బీజేపీలో చేరి, 1990లలో గుజరాత్ రాజకీయాల్లో ప్రముఖంగా ఎదిగారు. ముఖ్యమంత్రి నరేంద్ర మోదీకి సన్నిహిత సహచరుడిగా, రాష్ట్రంలో ఎన్నికల వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారు.

2014లో బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టిన తరువాత, అమిత్ షా పార్టీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయన నేతృత్వంలో బీజేపీ అనేక రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది. 2019లో హెూంమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత, జాతీయ భద్రత, అంతర్గత వ్యవహారాలు, మరియు కఠిన చట్టాల అమలులో ఆయన చురుకైన పాత్ర పోషించారు.

**బిల్లులతో సంస్కరణలు:**

**1. ఆర్టికల్ 370 రద్దు:** 2019 ఆగస్టు 5న అమిత్ షా పార్లమెంట్లో ఆర్టికల్ 370 మరియు 35%ూా% రద్దు బిల్లును ప్రవేశపెట్టారు. ఈ చట్టాల రద్దుతో జమ్మూ–కాశ్మీర్ ప్రత్యేక హెూదా రద్దయి, అది పూర్తిగా భారత రాజ్యాంగ పరిధిలోకి వచ్చింది. రాష్ట్రాన్ని జమ్మూ–కాశ్మీర్ మరియు లడఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించారు.

**2. పౌరసత్వ సవరణ చట్టం (సి ఏ ఏ ):**

2019లో అమిత్ షా ప్రవేశపెట్టిన ఈ చట్టం ప్రకారం, పాకిస్తాన్, బంగ్లాదేశ్, మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి మతపరమైన హింసకు గురైన హిందూ, సిక్కు, బౌద్ధ, జైన, క్రైస్తవ మైనార్టీలకు భారత పౌరసత్వం ఇచ్చే అవకాశం కల్పించబడింది.

**3. ఉగ్రవాద వ్యతిరేక చట్టం (ఉపా ) సవరణ:**

2019లో చేసిన సవరణలతో వ్యక్తులనూ ఉగ్రవాదులుగా ప్రకటించే అధికారం కేంద్రానికి లభించింది. దీని ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలను అణచివేసే చర్యలు వేగవంతమయ్యాయి.

**4. జమ్మూ–కాశ్మీర్ రీఆర్గనైజేషన్ బిల్:**

జమ్మూ–కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ, కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్పు, మరియు కొత్త పరిపాలనా వ్యవస్థ ఏర్పాటులో ఈ బిల్లుతో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

**5. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ ఆర్ సి ):**

అమిత్ షా జాతీయ స్థాయిలో ఎన్ ఆర్ సి అమలు చేయాలనే ఉద్దేశాన్ని ప్రకటించారు. అస్సాంలో మొదట అమలైన ఈ విధానం అక్రమ వలసదారులను గుర్తించడంలో ఉపయోగపడింది.

**జాతీయ భద్రతా రంగంలో సంస్కరణలు:**

అమిత్ షా హెూంమంత్రిగా ఉన్న సమయంలో జాతీయ భద్రతకు అత్యధిక ప్రాధాన్యత లభించింది. అంతర్గత భద్రత బలగాల సామర్థ్యాన్ని పెంచడం, ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, మరియు సరిహద్దు భద్రతా మౌలిక సదుపాయాల బలోపేతం వంటి చర్యలు చేపట్టబడ్డాయి. నక్సలైట్ ప్రభావిత ప్రాంతాలలో భద్రతా బలగాల ఆపరేషన్లు మరింత క్రమబద్ధంగా నిర్వహించబడ్డాయి.

**పోలీసు డిపార్ట్మెంట్ :**

కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సి ఆర్ పి ఎఫ్ ), బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బి ఎస్ ఎఫ్ ) వంటి బలగాల ఆధునీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించారు. సిబ్బందికి మెరుగైన శిక్షణ, పరికరాలు, మరియు సంక్షేమ సదుపాయాలు అందించారు. సరిహద్దు ప్రాంతాల్లో సీసీటీవీ, డ్రోన్లు, మరియు రాడార్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా చొరబాటు ప్రయత్నాలను అడ్డుకున్నారు.

అమిత్ షా రాజకీయ వ్యూహాలలో నైపుణ్యం కలిగిన నేత. ఎన్నికల ప్రచారంలో గణాంకాలు, డేటా విశ్లేషణ, మరియు మైక్రో మేనేజ్మెంట్ను సమర్థంగా వినియోగిస్తారు. కఠిన నిర్ణయాలను తీసుకోవడంలో ఆయన వెనుకాడరు. రాష్ట్రాల వారీగా వేర్వేరు రాజకీయ సమీకరణాలను అర్థం చేసుకొని, వాటికి తగిన వ్యూహాలను అమలు చేయగల సామర్థ్యం ఆయన ప్రత్యేకత. ప్రజా సమస్యల పరిష్కారంలో వేగవంతమైన చర్యలు తీసుకోవడం, మరియు అధికార యంత్రాంగాన్ని సమర్థవంతంగా నడపడం ఆయన పోటీ శక్తిని పెంచుతున్నాయి.

భారతదేశం వంటి విశాలమైన, వైవిధ్యభరితమైన దేశాన్ని నడిపించడం అనేది అసాధారణమైన దూరదృష్టి, కఠినమైన నిర్ణయాలు, ప్రజల మనోభావాలను అర్థం చేసుకునే సామర్థ్యం, దేశభక్తితో కూడిన సేవా భావం కలిగి ఉండే నాయకుల వల్లే సాధ్యం అవుతుంది. ఈ దృష్టిలో అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ ఇద్దరూ నేటి భారత రాజకీయాల్లో అగ్రగాములుగా ఎదుగుతున్నారు. అమిత్ షా దేశ భద్రత, పరిపాలన సవ్యవస్థ, మరియు చట్టసభల్లో కీలక బిల్లుల ఆమోదం ద్వారా దేశ స్థిరత్వానికి పునాది వేశారు. యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రపరిపాలనలో కఠినచర్యలు, మౌలిక వసతుల అభివృద్ధి, మరియు నేరరహిత సమాజ నిర్మాణం ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు.

ఇద్దరి నాయకత్వ శైలులు వేర్వేరు అయినా, లక్ష్యం మాత్రం ఒకటే భారతదేశాన్ని మరింత శక్తివంతం చేసి, ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్టను పెంచడం. అమిత్ షా యొక్క వ్యూహాత్మక ఆలోచన, జాతీయ భద్రతపై కేంద్రీకృత దృష్టి, రాజకీయ నిర్వహణలో ఉన్న అనుభవం దేశానికి అంతర్గత మరియు బాహ్య సవాళ్లను ఎదుర్కొనే శక్తిని ఇస్తుంది. యోగి ఆదిత్యనాథ్ యొక్క కఠినమైన పరిపాలన, అభివృద్ధి పట్ల అచంచలమైన కట్టుబాటు, మరియు సామాజిక సమానత్వం పట్ల ఉన్న దృఢమైన దృష్టి ప్రజల్లో భద్రతా భావం మరియు ఆర్థిక పురోగతిని కలిగిస్తాయి.

భారత ప్రజాస్వామ్యానికి శక్తినిస్తూ, భవిష్యత్ తరాలకు మరింత బలమైన, సమర్థమైన దేశాన్ని అందించగల ఈ ఇద్దరూ ఒకరికొకరు పోటాపోటిగా ఎదుగుతున్నారు. వీరిలో ఎవరు తర్వాతి నాయకుడిగా నిలబడతారో కాలమే నిర్ణయించాలి!

# భవిష్యత్తు ఇంధన ఆశాకిరణాలు 'బయోఫ్యుయల్స్'!

బయోఫ్యుయల్' లేదా 'జీవ ఇంధనం' అనే పదం 'బయోమాస్' నుంచి ఆవిర్భవించింది. మొక్కలు, ఆల్గేలతో పాటు పునరుత్పాదక జీవ వనరుల నుండి ఉత్పత్తి చేసిన ఇంధనాలను "బయో ఫ్యుయల్స్" లేదా "జీవ ఇంధనాలు" అంటాం. సౌర, పవన, ఇతర ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సవాళ్లకు సరైన సమాధానంగా జీవ ఇంధనాలు పరిష్కారాలను అందిస్తున్నాయి. జీవ ఇంధనాల్లో ముఖ్యమైనదిగా 'బయోడిజిల్'ను గుర్తిస్తున్నారు. కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వులు వంటి పునరుత్పాదక వనరుల నుంచి ఉత్పత్తి చేయబడిన ద్రవ ఇంధనమే బయోడిజిల్ అని పిలువబడుతున్నది. పెట్రోల్ లేదా డిజిల్ లాంటి శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా బయోడిజిల్ వాడబడుతున్నది. చక్కెర, స్టార్చ్, కూరగాయల నూనె, ఆల్గల్ బయోఫ్యుయల్, బయోబ్యుటనాల్, వుడ్ – పెల్లెట్ ఫ్యుయల్, జంతువుల కొవ్వుల లాంటి ఆహార వనరుల నుంచి ఉత్పత్తి చేయబడిన బయో ఇంధనాల్లో బయోడిజిల్, బయో ఇథనాల్ (ఆల్కహాల్), బయోగ్యాస్, బయోహైడ్రోజన్, కూరగాయల నూనె, బయోఈథర్, బయోమాస్ లాంటివి వస్తాయి. నేడు అమెరికా అతి పెద్ద బయో ఇంధన ఉత్పత్తిదారుగా నిలుస్తున్నది. బయో ఇంధనాలకు భారతదేశంలో ఆశాజనకమైన ఉజ్వల భవిష్యత్తు ఉన్నది. వాతావరణ ప్రతికూల మార్పులు, హరిత గృహ వాయు ఉద్గారకాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాలకు తగిన ప్రత్యామ్నాయంగా బయోఫ్యుయల్స్ నిలుస్తున్నాయి. జీవ ఇంధనాలను రవాణా, హీటింగ్, విద్యుత్తు ఉత్పత్తులకు ఉపయోగిస్తున్నారు. వ్యవసాయ లేదా పరిశ్రమల వ్యర్థాలు, వ్యాపారాలు, మునిసిపాలిటీల నుంచి ఉత్పన్నం అవుతున్న సేంద్రీయ వ్యర్థాల నుంచి బయో ఇంధనాలను తయారు చేయడం వల్ల వాతావరణ సానుకూల మార్పులకు కూడా అవకాశం ఉంటుంది. శిలాజ ఇంధనాలతో పోల్చితే పర్యావరణ హిత ప్రత్యామ్నాయ ఇంధనాలుగా జీవ ఇంధనాలను వాడకం క్రమంగా పెరుగుతోంది. సాంప్రదాయ బయో ఫ్యుయల్స్ వనరులుగా చక్కెర, కూరగాయల నూనెలు, జంతు కొవ్వులు వాడడం అనాదిగా జరుగుతున్నది. మొదటి తరం బయోఫ్యుయల్స్గా బయోడిజిల్, వెజిటెబుల్ ఆయిల్, బయోమాస్ వినియోగం జరుగుతున్నది. రెండవ తరం బయోఫ్యుయల్స్గా వ్యవసాయ లేదా ఇతర వ్యర్థాల నుంచి తయారు చేస్తున్న ఇథనాల్, బయోడిజిల్ లాంటివి వాడబడుతున్నాయి. మూడవ తరం బయో ఫ్యుయల్స్లో ఆల్గేల నుంచి తయారు చేసే బ్యుటనాల్, నాలుగవ తరంలో జెనెటిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో తయారు చేసే జీవ ఇంధనాలు వస్తాయి. జీవ ఇంధనాలను రవాణా, విద్యుత్తు ఉత్పత్తి, హీటింగ్ (వుడ్ పెలెట్స్), పరిశ్రమలు, ఏవియోషన్(బయో జెట్ ఫ్యుయల్), వ్యవసాయం (బయో మాస్), సముద్ర రవాణా (బయో డిజిల్/ఇథనాల్) లాంటి రంగాలు వినియోగిస్తున్నాయి. పునరుత్పాదక, కార్బన్ లేదా గ్రీన్ హౌజ్ వాయు ఉద్గార రహిత, శక్తి భద్రత కలిగిన, వ్యర్థాల వినియోగం, ఉద్యోగ కల్పన, అందుబాటులో వనరులు, ఆర్థికాభివృద్ధి లాంటి పలు ప్రయోజనాలను కల్పిస్తున్న జీవ ఇంధనాలను ప్రోత్సహించాల్సిన అగత్యం ఏర్పడిందని గమనించాలి. శిలాజ ఇంధనాలతో పోల్చితే వాతావరణ సానుకూల జీవ ఇంధనాల ఉత్పత్తి పట్ల ప్రభుత్వాలు చొరవ తీసుకోవలసి ఉన్నది. తరగని ఇంధన వనరులతో పాచు బయో ఫ్యుయల్స్ వాడకాన్ని, ఉత్పత్తులను పెద్ద ఎత్తున చేపట్టవలసి ఉన్నది వ్యవసాయ వ్యర్థాలను సాగు క్షేత్రాల్లో కాల్చడానికి బదులుగా బయో ఫ్యుయల్స్ తయారీలకు వినియోగించడం సముచితంగా ఉంటుందని గమనిద్దాం, భారత్లో కూడా పెద్ద ఎత్తున జీవ ఇంధనాలను ఉత్పత్తి చేద్దాం.

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700047

# బిజినెస్

## జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యుడిగా వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి నియామకం

కేంద్ర ప్రభుత్వం సీనియర్ న్యాయవాది వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ (%+ూూూ%) జ్యుడీషియల్ సభ్యుడిగా నియమించింది. ఈ నియామకం దేశవ్యాప్తంగా జీఎస్టీ అప్పిలేట్ వ్యవస్థను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, వివాదాలను వేగంగా పరిష్కరించడానికి కీలకమైన దశగా భావిస్తున్నారు. మొత్తం 53 జ్యుడీషియల్ సభ్యుల నియామకాలు జరిగిన ఈ కార్యక్రమం, జీఎస్టీ విధానంలో నమ్మకం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి, విజయవాడకు చెందిన సీనియర్ న్యాయవాది, 1987 నుండి పన్నుల చట్టాలపై అనుభవం కలిగి ఉన్నారు. 1993లో ప్రత్యేక అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా పనిచేశారు. 2022లో తెలంగాణ హైకోర్టు ఆయనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయన మంచి ప్రాక్టీస్ కొనసాగిస్తున్నారు.ఈ నియామకంతో, జీఎస్టీ సంబంధిత వివాదాలు తక్కువ సమయాల్లో, నిష్పక్షపాతంగా పరిష్కరించబడతాయి. దీంతో పన్నుల వ్యవస్థపై వ్యాపారుల నమ్మకం పెరిగి, ఉన్నత న్యాయస్థానాల్లో కేసుల భారాన్ని తగ్గించే అవకాశం కలుగుతుంది. ఈ చర్య పన్నుల వ్యవస్థకు స్థిరత్వం మరియు పారదర్శకతను అందిస్తుంది.వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి నియామకం ద్వారా జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ వ్యవస్థ మరింత శక్తివంతంగా పనిచేయడం ప్రారంభమవుతుంది. ఇది పన్నులపై ఏర్పడే వివాదాలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడం ద్వారా వ్యాపారులకు న్యాయ సాయం అందించేలా ఉంటుంది. ట్రిబ్యునల్‌లో నిపుణులు ఉన్నారు కాబట్టి, సాంకేతిక, క్లిష్టమైన పన్నుల విషయాలు కూడా సరైన రీతిలో పరిష్కరించబడతాయి.ఇలాంటి నియామకాల వల్ల పన్నుల విధానం పై అవగాహన, నమ్మకం పెరిగి, వ్యాపార వాతావరణం మెరుగవుతుంది. జీఎస్టీకి సంబంధించిన కేసులు జడ్జిమెంట్లు వేగంగా రావడం వల్ల వ్యాపారులు తాము ఎదుర్కొంటున్న న్యాయ సమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చని భావిస్తారు. దీనివల్ల దేశంలో పన్ను వ్యవస్థ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుందని ఆశిస్తున్నారు.వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి అనుభవజ్ఞుల నియామకం ద్వారా జీఎస్టీ వ్యవస్థలో న్యాయపరమైన నాణ్యత పెరిగి, జాతీయ ఆర్థిక వ్యవస్థలో పన్నుల సరళత, పారదర్శకత పెంపొందుతుంది.



### దేశాలవారీగా వాల్యూమ్ వృద్ధితో రెవెన్యూ పెరుగుదల



ప్రతి దేశంలో వాల్యూమ్ పెరుగుదలతో ఆర్థిక సంవత్సరం త్రైమాసికం 2026లో కంపెనీ మొత్తం అమ్మకాలు 10% పెరిగాయి. ఇండియా వ్యాపారం 5% వాల్యూమ్ వృద్ధితో 8% అమ్మకాల వృద్ధిని నమోదు చేసుకుంది. ఇండోనేషియాలో వృద్ధి స్థిరంగా ఉండగా, అమ్మకాలు 4% తగ్గాయి. ఆఫ్రికా, అమెరికా, మిడిల్ ఈస్ట్ మార్కెట్లలో 30% వృద్ధి, లాటిన్ అమెరికా తదితర దేశాలలో 18% వృద్ధి నమోదైంది. ఇబిటిడిఎ మార్జిన్లు 19.2%గా ఉండగా, తాత్కాలిక ఆటంకాల వల్ల నికర లాభంతో సమానంగా ఉంది.

### భారత్‌కు ప్రాధాన్యతగా శాంసంగ్ దృష్టి



శాంసంగ్ తాజా ఫోల్డబుల్ ఫోన్లు భారత్‌లో విపరీతమైన డిమాండ్‌ను సాధించాయి. జూలై 9న విడుదలైన వెంటనే మొదటి 48 గంటల్లోనే 2.1 లక్షలకి పైగా ప్రీ-ఆర్డర్లు వచ్చాయి. భారతే కీలక వ్యూహాత్మక మార్కెట్‌గా చూస్తున్న శాంసంగ్, నోయిడా ప్లాంట్‌లో ఈ ఫోన్లను తయారు చేస్తోంది. బెంగళూరులోని పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రంలోని భారతీయ ఇంజనీర్లు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. "మేక్ ఇన్ ఇండియా", "డిజిటల్ ఇండియా" వంటి ప్రభుత్వ కార్యక్రమాల వల్ల భారత్ వృద్ధిలో ముందంజలో ఉందని, శాశ్వతంగా ఇక్కడ పెట్టుబడులు పెడుతున్నామని శాంసంగ్ సిఇఒ. జెబి పార్క్ పేర్కొన్నారు.

### కల్పతరు ప్రాజెక్ట్‌కి గణనీయ వృద్ధి లాభాలు

KALPATARU PROJECTS INTERNATIONAL LIMITED (Formerly Kalpataru Power Transmission Limited)

ఆర్థిక సంవత్సర త్రైమాసికం 26లో కల్పతరు ప్రాజెక్ట్ 35% ఆదాయ వృద్ధితో ₹6,171 కోట్ల ఆదాయాన్ని సాధించింది. పిఎటి 154% పెరిగి ₹214 కోట్లకు చేరుకుంది. ఇబిఐటిడిఎ 39% పెరిగింది, మార్జిన్ 8.5% వద్ద నిలిచింది. కన్సాలిడేటెడ్ ఆర్డర్ బుక్ ₹65,475 కోట్లతో రికార్డు స్థాయిలో ఉంది. కొత్త ఆర్డర్లతో వ్యాపార దృఢత్వం పెరిగింది. సిఇఒ మనీష్ మోహనోత్ ప్రకారం, ప్రణాళికాబద్ధమైన విభజన, సమర్థవంతమైన నిర్వహణ కెపిఐఎల్ కి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బలమైన ప్రారంభాన్ని అందించాయి.

### మహిళల కోసం టాటా ఏఐఏ "శుభ శక్తి"

టాటా ఏఐఏ "శుభ శక్తి" పేరుతో మహిళలకు ప్రత్యేకంగా రూపొందించిన టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఈ పాలసీలో ప్రసవం తరువాత రెండు 12 నెలల ప్రీమియం సెలవులు, మహిళలకు 15% తక్కువ ప్రీమియం, ఒంటరిగా పిల్లలను పెంచే తల్లులకు అదనంగా 1% జీవితకాల డిస్కౌంట్ ఉన్నాయి. ఆరోగ్య పరంగా పిసిఓడి, ఐవిఎఫ్ సలహాలు, టీకాలు, వార్షిక వైద్య పరీక్షలు అందుతాయి. పిల్లల విద్య కోసం నెలనెలా ఆదాయం కల్పించే ఫీచర్ మరియు భర్త మరణించినా పాలసీ కొనసాగేలా ప్రీమియం మినహాయింపు కలదు.

### డిజిటల్ మాధ్యమాల్లో ఆర్థిక కీలక నిర్ణయాలకు మెటా

"ఫీడ్స్ టు ఫైనాన్షియల్ ఫ్యూచర్స్" అధ్యయనం ప్రకారం, భారత్‌లో ఆర్థిక ఉత్పత్తుల కొనుగోలు ప్రయాణంలో 6లో 3 టచ్‌పాయింట్లు మెటా ప్లాట్‌ఫామ్స్‌కు చెందినవే. 81% వినియోగదారులు ఫైనాన్స్ ఉత్పత్తుల వివరాలను తెలుసుకోవడంలో మెటా ప్లాట్‌ఫామ్స్ ఉపయోగిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, క్రియేటర్ల వీడియోలు ఫైనాన్స్‌ను సులభంగా అర్థం చేసుకునేలా చేస్తున్నాయి. మహిళలు స్వతంత్ర ఆర్థిక నిర్ణయాల్లో ముందుండగా, వాట్సాప్ వాడకమూ నిర్ణయాల ప్రతి దశలో కీలకంగా ఉంది. డిజిటల్ కంటెంట్, కమ్యూనిటీలు, మరియు బిజినెస్ మెసేజింగ్ ఫైనాన్షియల్ రంగాన్ని వేగంగా మార్చుతున్నాయి.

### విశాఖలో కోల్డ్‌స్టార్ లాజిస్టిక్స్ కేంద్రం ప్రారంభం



కోల్డ్‌స్టార్ లాజిస్టిక్స్ విశాఖపట్నంలోని సోంత్యం వద్ద తమ రెండవ హబ్‌ను ప్రారంభించింది. 33,000 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఏర్పాటైన ఈ సెంటర్ సముద్ర ఆహారం, ఔషధాలు, ఎఫ్ఎంసిజి రంగాలకు సేవలు అందిస్తుంది. 3,500o పెల్లెట్ సామర్థ్యంతో, దేశవ్యాప్తంగా సరుకుల సరళమైన రవాణా కోసం రూపొందించబడింది. ఇప్పటికే 23o నగరాల్లో విస్తరించిన కోల్డ్‌స్టార్, టెక్నాలజీ ఆధారిత కోల్డ్ చైన్ సేవల ద్వారా సంపూర్ణ దృష్టి, నియంత్రణతో ఉత్పత్తుల గుణనిల్వను కాపాడుతోంది.

### స్లాట్ 2026 కోసం నమోదు ప్రక్రియ ప్రారంభం




భారతదేశం యొక్క భవిష్యత్తు న్యాయనాయకుల కోసం స్లాట్ 2026 నమోదు ఆగస్టు 8, 2025న ప్రారంభమైంది. డిసెంబరు 20 మరియు 28 తేదీలలో సిబిటి విధానంలో పరీక్ష నిర్వహించబడుతుంది. 60 నిమిషాల్లో 60 ప్రశ్నలతో ఐదు విభాగాల్లో అభ్యాసాన్ని పరీక్షించనుంది. పరీక్ష ఫలితాలు జనవరి 15, 2026న విడుదలవుతాయి. ఎస్ఎల్ఎస్ పూణేలో కొత్తగా ప్రారంభించిన బి.కాం, ఎల్.ఎల్.బి. (హానర్స్) సహా సహజీవనం లా స్కూల్స్‌కి ప్రవేశానికి ఇది ద్వారమవుతుంది. 12వ తరగతి ఉత్తీర్ణులే అర్హులు. నమోదు చివరి తేదీ: నవంబర్ 30, 2025.

### బిఎస్ఇఎస్ డిస్కామ్‌లకు రూ. 21,413 కోట్లు వసూలు హక్కు

ఆగస్టు 6, 2025న సుప్రీం కోర్టు బిఎస్ఇఎస్ యమునా పవర్ మరియు బిఎస్ఇఎస్ రాజధాని పవర్ దాఖలు చేసిన వ్యాజ్యాలను పరిష్కరించింది. రూ. 21,413 కోట్ల రెగ్యులేటరీ ఆస్తుల పునరుద్ధరణకు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. రెగ్యులేటరీ ఆస్తుల సృష్టి, కొనసాగింపు, తీర్మానానికి సంబంధించి 10 సూత్రాలు, 9 ఆదేశాలు ఈఆర్‌సిలకూ ఆప్టెల్ కూ ఇచ్చింది. ఈ ఆస్తులను 2024 ఏప్రిల్ 1 నుండి నాలుగు సంవత్సరాల్లో పరిష్కరించాలి. టారిఫ్ ఖర్చుకు ప్రతిబింబంగా ఉండాలని, ఆడిట్, మార్గపటాలుతో సహా వ్యవస్థాత్మక పర్యవేక్షణ ఉండాలని పేర్కొంది.

### తాజ్‌జివికె టాప్ క్యూ1 వృద్ధితో మెరిసింది

తాజ్‌జివికె హోటల్స్ %డ% రిసార్ట్‌లు 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ. 106.39 కోట్ల ఆదాయంతో తమ ఉత్తమ పనితీరును నమోదు చేశాయి. జాయింట్ వెంచర్ అయిన గ్రీన్‌వుడ్స్ పాలేసెస్ %డ% రిసార్ట్‌ల నుంచి లభించిన రూ. 20.21 కోట్ల డివిడెండ్ ఇతర ఆదాయంగా చేర్చబడింది. తాజ్ సంతాక్రూస్, ముంబై, క్యూ1 లో రూ. 54.45 కోట్ల ఆదాయం, రూ. 20.62 కోట్ల ఈబిటిడా సాధించింది. బ్రాండ్ ఫైనాన్స్ యుకె ప్రకారం, తాజ్ బ్రాండ్‌కు భారతదేశపు మరియు ప్రపంచపు అత్యుత్తమ హోటల్ బ్రాండ్ గౌరవం లభించింది.

### పంచకట్టు దోస కే 101 రెట్లు వృద్ధి

హైదరాబాద్‌లో రాయలసీమ రుచి గల దోసలతో ప్రసిద్ధమైన పంచకట్టు దోస 2019లో ఒక చిన్న ఫుడ్ ట్రక్‌గా ప్రారంభమై, ఇప్పుడు ఐదు అవుట్‌లెట్లతో విస్తరించింది. 2020లో 1,500 ఆర్డర్ల నుంచి 2024లో 1.5 లక్షల ఆర్డర్లకు చేరి 101 రెట్లు వృద్ధి సాధించింది. జొమాటోపై ఉన్నత స్థాయి చేరుకోవడంలో కీలకపాత్ర పోషించగా, మెను నవీకరణ, లంచ్ కాంబోలు, అదనపు సేవలతో కస్టమర్ బేస్ పెరిగింది. సంవత్సరం చివరి నాటికి మరో రెండు బ్రాంచ్‌లు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది.

### ఎస్‌బీఐ లాభం 19,160 కోట్లకు చేరింది

ఎస్‌బీఐ 2025-26 మొదటి త్రైమాసికంలో రూ. 19,160 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది, ఇది సంవత్సరానికొకసారి 12.48% వృద్ధిని సూచిస్తుంది. ఆపరేటింగ్ లాభం రూ. 30,544 కోట్లు (సంవత్సరం 15.49%), ఋణం మరియు డిపాజిట్లు వరుసగా 11.61% మరియు 11.66% పెరిగాయి. రిటైల్ విభాగాల్లో మన్నికైన వృద్ధి కనబర్చింది. స్థూల ఎన్‌పిఎ 1.83%, నికర ఎన్‌పిఎ 0.47%గా ఉంది. ఆర్‌ఓఏ 1.14%, ఆర్‌ఓఈ 19.70%, స్లిప్పేజ్ రేషియో 0.75%గా ఉంది.

## కాటియోకు ₹25 కోట్లు, 46 నగరాలకు విస్తరణ



భారతదేశ రహదారుల్ని మరింత సురక్షితంగా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఒడిశా యువకుడు అంకిత్ ఆచార్య స్థాపించిన కాటియో సంస్థ, సీడ్ ఫండింగ్ రౌండ్‌లో మొత్తం 3 మిలియన్ డాలర్లు (సుమారు ₹25 కోట్లు) సేకరించింది. ఈ పెట్టుబడులు, కంపెనీకి చెందిన ఎఐ ఆధారిత డాష్‌క్యామ్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో, పరిశోధనను బలోపేతం చేయడంలో, మరియు మరింత నగరాలలో విస్తరించడంలో ఉపయోగించబడ్డాయి. ప్రస్తుతం కంపెనీ 46 నగరాల్లో 60కి పైగా కస్టమర్లతో పనిచేస్తోంది.

కాటియో డాష్‌క్యామ్‌లు కేవలం రికార్డింగ్‌కే కాకుండా, ప్రమాదాలను ముందుగా గుర్తించి హెచ్చరించే సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఇవి పాఠశాల రవాణా, వాణిజ్య వాహనాలు, ప్రజారవాణా వంటి రంగాలలో ప్రమాదాలను తగ్గించడంలో కీలకంగా మారాయి. సహ వ్యవస్థాపకుడు ప్రాంజల్ తెలిపారు కి ఈ పెట్టుబడితో సంస్థ తన బృందాన్ని విస్తరించి, టెక్నాలజీని మరింత మెరుగుపరచనుందని. సంస్థ అనుసరిస్తున్న దృష్టికోణం, రహదారి భద్రతను మినహాయింపు కాదు, తప్పనిసరి ప్రామాణికంగా మార్చాలన్నదే.

ఈ పెట్టుబడిలో ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, వెంచర్ క్యాటలిస్ట్స్, చెరవి వెంచర్స్, మల్టిప్లై వెంచర్స్, బౌన్స్, జార్ సహ వ్యవస్థాపకులు పాల్గొన్నారు. అమల్ పారిఖ్ నాయకత్వం వహించిన ఈ పెట్టుబడిలో కంపెనీ విలువైన మౌలిక సదుపాయాలకు ఎఐ టెక్నాలజీని అనుసంధానం చేస్తూ, అత్యవసరమైన రహదారి భద్రత సమస్యకు వినూత్న పరిష్కారాలను అందిస్తోంది. ఇప్పటికే %ఐ%3.6 మిలియన్లకుపైగా నిధులు సేకరించిన కాటియో, భారతీయ రవాణా భద్రత రంగంలో గణనీయమైన మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్తోంది.

## గౌరవ్ గుప్తా 'క్వాంటం ఎంటాంగిల్‌మెంట్'తో ఆధునిక బ్రైడల్ విప్లవం

గౌరవ్ గుప్తా తన నూతన బ్రైడల్ కౌచర్ కలెక్షన్ "క్వాంటం ఎంటాంగిల్‌మెంట్" ద్వారా భారతీయ ఫ్యాషన్ ప్రపంచాన్ని మరో మెట్టు ఎక్కించారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ గ్రాండ్ షోలో, వివాహ జీవితంలోని అనుబంధాలను క్వాంటం ఫిజిక్స్ సిద్ధాంతంతో అనుసంధానిస్తూ ఆధునిక కళాత్మకతను ప్రదర్శించారు. మూడు అనుసంధానిత విభాగాలుగా రూపుదిద్దుకున్న ఈ ప్రదర్శన %-% కాక్‌టెయిల్, ప్రమాణాలు, మరియు రిసెప్షన్ %-% 500 మందికి పైగా ప్రముఖులను ఒక భావోద్వేగ ప్రయాణానికి తీసుకెళ్లింది. బ్రైడల్ కలెక్షన్‌లో ఉపయోగించిన రంగుల నుండి, పదునైన శిల్పకళా డిజైన్ల వరకు ప్రతీ అంశం భావోద్వేగాలతో నిండి ఉంది. బనారస్‌లో 200 రోజులకు పైగా నెయ్యబడిన బ్రోకేడ్‌లపై జర్దోజీ, క్రిస్టల్స్, మరియు 3%ణ% పువ్వుల ఎంబ్రాయిడరీ వలెనే ప్రతీ వస్త్రం ఒక కళాఖండంగా తీర్చిదిద్దబడింది.



ఈ కలెక్షన్‌లోని పురుషుల కౌచర్ కూడా అంతే ప్రత్యేకంగా నిలిచింది. క్లాసిక్ టక్సీడోలను, బంధ్‌గళాలను, మరియు ఫ్యూచరిస్టిక్ ఎలిమెంట్లతో మేళవించి, ఒక ఆధునిక వరుడి దృక్కోణాన్ని ముందుకు తెచ్చారు. చీరలు, లెహంగాలు, శిల్పకళా గౌన్లు, అన్నీ కలిపి బ్రైడల్ కౌచర్‌ను ఒక కళాత్మక, భావోద్వేగ, మరియు ఆధ్యాత్మిక ప్రయోగంగా తీర్చిదిద్దారు. ఎలక్ట్రిక్ బ్లూ నుండి వెర్మిలియన్ రెడ్ వరకూ రంగుల ప్రయోగం, ప్రతి సిల్హౌట్‌కి ప్రత్యేకమైన భావప్రకటనను ఇచ్చింది. వధువుల లెహంగాల్లో ఉపయోగించిన నక్షత్రాకార బీడ్స్, ఒంబ్రే షేడ్స్, పారదర్శక వీల్స్‌అన్నీ కలిసివధువును ఒక కల్పిత, అతీంద్రియ శక్తిగా చూపించాయి.

ఈ ప్రదర్శనలో ప్రముఖ బ్రాండ్లు భాగస్వాములయ్యారు: చివాస్ లక్స్ కలెక్టివ్, నైకా లక్స్, కెరాస్టేస్, రెనే కావోవిల్లా, మరియు ఫరె-వర్‌మార్క్. ఈ సహకారాల ద్వారా బ్రైడల్ ఫ్యాషన్‌కు విలాసవంతమైన పరిమాణం చేరింది. నైకా ఆధ్వర్యంలో జెన్ %%% వధువుల కోసం కొత్త బ్యూటీ భాష రూపొందించబడింది %-% ఎలక్ట్రిక్ బ్లూ ఐలైనర్లు, మెరిసే బ్లష్‌లు, డైరింగ్ హై-ఫ్యాషన్ లుక్స్. కెరాస్టేస్‌తో కలిసి ప్రతి మోడల్ జుట్టును ద్రవశీలంగా, శిల్పకళాత్మకంగా తీర్చిదిద్దారు. ఫరె-వర్‌మార్క్ వజ్రాలతో డిజైన్ చేయబడిన ఆభరణాలు ఈ రన్‌వేను మరింత ప్రకాశవంతం చేశాయి. శిల్పకళా వస్త్రాలు, భావోద్వేగ బ్యూటీ, ఆధునిక భావప్రకటనలుఈ కలెక్షన్ కేవలం ఫ్యాషన్ షో కాదు, ఒక ఆత్మవిశ్వాసంతో నిండి ఉన్న కాలాతీత కథా ప్రకటన.

## సామ్‌సంగ్ "సాల్వ్ ఫర్ టుమారో": 40 జట్లు ఎంపిక

భవిష్యత్ ఆవిష్కర్తల కోసం వేదికగా మారిన సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో భారతదేశ యువతలో నూతన ఆలోచనలకు సహకరించే లక్ష్యంతో, సామ్‌సంగ్ ఇండియా "సాల్వ్ ఫర్ టుమారో 2025" పోటీకి 40 సెమీ-ఫైనలిస్ట్ జట్లను ఎంపిక చేసింది. ఈ జట్లు దేశం నలుమూలల నుండి వచ్చి, తమ సమస్యల పరిష్కార ఆలోచనలతో భారతీయ సమాజాన్ని మెరుగుపరిచే లక్ష్యాన్ని ఆశ్రయిస్తున్నాయి. మెంటర్‌షిప్, ప్రోటోటైపింగ్ మద్దతుతో పాటు, ఐఐటీ ఢిల్లీ వంటి సంస్థల ప్రగాఢ మార్గదర్శకత్వాన్ని ఈ జట్లు పొందబోతున్నాయి. ముఖ్యంగా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల యువత పాల్గొనడం గమనార్హం. ఇది భారత యువత యొక్క సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించే చక్కటి వేదికగా నిలుస్తోంది.

ఈ పోటీ నాలుగు ప్రధాన ఇతివృత్తాలపై ఆధారపడి ఉంది %-% ఆరోగ్యం %డ% శ్రేయస్సు, పర్యావరణ సుస్థిరత, విద్య %డ% సామాజిక మార్పు, అలాగే ఏఐ ద్వారా సురక్షితమైన భారత్. ఎంపికైన ఆవిష్కరణలు




విద్యార్థుల అభినవ దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి. వాటిలో ఆటిజం ఉన్న పిల్లల కోసం క్రీడా ఆధారిత జోక్యాలు, వాయు నాణ్యత పర్యవేక్షణ టూల్స్, మానసిక ఆరోగ్య యాప్‌లు, గేమిఫైడ్ లెర్నింగ్ మాడ్యూల్స్ మరియు స్మార్ట్ ఈ-వ్యర్థాల నిర్వహణ వంటివి ఉన్నాయి. ఈ ఆవిష్కరణలన్నీ ఒక గొప్ప సామాజిక మార్పు దిశగా తీసుకువెళ్తాయి.

పురస్కారాలు, మద్దతుతో భవిష్యత్తు నిర్మాణం

టాప్ 40 జట్లకు ఒక్కొక్కటి రూ. 8 లక్షల బహుమతి మరియు సామ్‌సంగ్ ల్యాప్‌టాప్‌లు లభిస్తాయి. తదుపరి దశగా 20 జట్లు ఎంపికవుతాయి %-% వీరికి రూ. 20 లక్షల బహుమతితో పాటు గెలాక్సీ జెడ్ ఫ్లిప్ ఫోన్‌లు ఇవ్వబడతాయి. ఫైనల్ విజేతలైన నాలుగు జట్లకు ఐఐటీ ఢిల్లీలో రూ. 1 కోటి విలువైన ఇంక్యుబేషన్ గ్రాంట్ లభించనుంది. అదనంగా గుడ్‌విల్, యంగ్ ఇన్నోవేటర్, సోషల్ మీడియా ఛాంపియన్ వంటి ప్రత్యేక బహుమతులు కూడా అందుబాటులో ఉంటాయి. ఈ ప్రోత్సాహాలు యువ ఆవిష్కర్తల్లో నైపుణ్యాల అభివృద్ధికి, ప్రాక్టికల్ పరిష్కారాల రూపకల్పనకు మార్గం వేస్తాయి.

గ్లోబల్ దృష్టితో యువత సాధికారత

"టుగెదర్ ఫర్ టుమారో! ఎనేబుల్ పీపుల్" అనే గ్లోబల్ దృష్టితో, సామ్‌సంగ్ ప్రపంచవ్యాప్తంగా 68 దేశాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది. ఇప్పటివరకు 3 మిలియన్లకు పైగా యువత ఇందులో భాగమై కొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేసారు. భారతదేశం ఈ ఉద్యమంలో కీలక భాగస్వామిగా, తన యువతలోని సృజనాత్మకతను ప్రపంచానికి పరిచయం చేస్తోంది. ఇదే వేగంతో, "సాల్వ్ ఫర్ టుమారో" భవిష్యత్ నాయకులను, ఆవిష్కర్తలను తయారుచేస్తూ దేశ అభివృద్ధిలో పాలు పంచుకుంటోంది.

## ఆభరణాల భద్రతకు స్టీలేజ్ ఉత్సవం ప్రారంభం

భద్రతా ప్రమాణాలపై అవగాహన కలిగించేందుకు పాన్-ఇండియా ప్రచారం.భారతదేశంలో ఆభరణాల వ్యాపారులకు భద్రత పరంగా అత్యుత్తమ పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతో గన్నేబో సంస్థ, 'స్టీలేజ్ ఉత్సవం' పేరుతో విస్తృత ప్రచారాన్ని ఆగస్టు 1 నుండి 14 వరకు నిర్వహిస్తోంది. 90 సంవత్సరాలుగా స్టీలాజ్, చబ్ సేఫ్స్ వంటి బ్రాండ్ల ద్వారా విశ్వసనీయ భద్రతా పరిష్కారాలను అందిస్తున్న గన్నేబో సంస్థ, ఇప్పుడు భద్రతా ప్రమాణాల్లో ఒక కొత్త దశకు నాంది పలుకుతోంది. ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ధృవీకరణ పొందిన సేఫ్లు, స్ట్రాంగ్ రూమ్ డోర్లు, లాకర్ల వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ ప్రచారం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

దేశంలోని 100కి పైగా ప్రధాన నగరాల్లో ప్రారంభమైన ఈ ప్రచారం, ఫిజికల్ సెక్యూరిటీ రంగంలో ఇప్పటివరకు చేసిన అతిపెద్ద ఆన్-గ్రౌండ్ యాక్టివేషన్గా నిలుస్తోంది. ఆభరణాల తయారీదారులు, విక్రేతలు భద్రతా ప్రమాణాలపై సరైన అవగాహన కలిగి ఉండేలా చేయడమే గన్నేబో లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కేవలం మార్కెటింగ్ ప్రచారం కాకుండా, భద్రతను



నిజంగా శ్రద్ధగా తీసుకోవాలన్న ప్రకటనగా కూడా చెప్పవచ్చు.

హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమం

ఆగస్టు 8న హైదరాబాద్‌లో గన్నేబో ఛానల్ భాగస్వాముల మద్దతుతో నిర్వహించిన కార్యక్రమం, ప్రచారానికి ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రత్యక్ష ప్రదర్శనలు, నిపుణుల చర్చలు, ఇంటరాక్టివ్ సెషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆభరణాల వ్యాపారులకు బిఐఎస్ ధృవీకృత ఉత్పత్తుల ప్రాముఖ్యతను వివరించడమైంది. ఉత్పత్తుల ప్రదర్శన కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన వ్యాన్లు, బ్రాండ్ స్టోర్లలో చేసిన ఆన్-గ్రౌండ్ యాక్టివేషన్లు ఈ ప్రచారానికి బలాన్నిచ్చాయి.

ఈ సందర్భంగా గన్నేబో మార్కెటింగ్ %డ% ప్రొడక్ట్ మేనేజ్మెంట్ హెడ్ అనిర్బన్ ముఖుతి మాట్లాడుతూ, "భద్రతపై చురుకైన చర్చను మొదలుపెట్టి, ఆభరణాల వ్యాపారులను సరైన భద్రతా పరిష్కారాల వైపు దారి మళ్లించడమే మా లక్ష్యం" అని అన్నారు. ఈ చర్యకు భాగస్వాముల నుండి భారీ స్పందన లభించిందని కూడా వెల్లడించారు.

భారతదేశ వ్యాప్తంగా వ్యాపించనున్న 'స్టీలేజ్ ఉత్సవం'ఈ ప్రచారం త్వరలోనే దేశంలోని అన్ని ప్రధాన పట్టణాలను కవర్ చేస్తూ, విస్తృత శ్రేణిలో ఉన్న వ్యాపార వర్గాలకు బిఐఎస్ ధృవీకృత భద్రతా పరిష్కారాలను అందించనుంది. ఫిజికల్ సెక్యూరిటీ రంగంలో సరైన ప్రమాణాల పాటించాల్సిన అవసరాన్ని ఈ ప్రచారం స్పష్టంగా హైలైట్ చేస్తోంది.

గన్నేబో సంస్థ అందిస్తున్న ఈ చొరవ, భద్రతపై ప్రామాణికతను నమ్మే నూతన యుగానికి దారితీసే మైలురాయిగా నిలవనుంది.

ఈ విధంగా, "స్టీలేజ్ ఉత్సవం" ఒక జాతీయ స్థాయి ఉద్యమంగా, భద్రతను విలాసం కాదు, అవసరంగా భావించే దిశగా మార్పును తీసుకువస్తోంది.

## హెచ్‌సీఎల్‌టెక్ ఐఎస్‌జి సర్వీస్‌నౌ 2025లో అందరికీ నాయకత్వం

నోయిడా కేంద్రంగా ఉన్న ప్రపంచ ప్రముఖ సాంకేతిక సంస్థ హెచ్‌సీఎల్‌టెక్, ఐఎస్‌జి ప్రొవైడర్ లెన్స్‌ %-% సర్వీస్‌నౌ ఈకోసిస్టమ్ పార్ట్నర్స్ 2025 రిపోర్టులో పాల్గొన్న తొమ్మిది విభాగాల్లోనూ సర్వోన్నత నాయకత్వ స్థానం పొందింది. అందులోనే, వినియోగదారుల అనుభవం మరియు సంతృప్తి విషయంలో 100లో 95 మార్కులతో హెచ్‌సీఎల్‌టెక్‌ను అత్యుత్తమ %జశ% స్టార్ పెర్ఫార్మర్ గా గుర్తించారు. ఇది అమెరికా, యూరోప్, ఆసియా పసిఫిక్, జపాన్ సహా అన్ని ప్రాంతాల్లో ఉన్న సంస్థలలో అత్యధిక గుర్తింపు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు హెచ్‌సీఎల్‌టెక్ యొక్క లోతైన సలహా, అమలు నైపుణ్యాలు, జెన్‌ఎఐ ఆధారిత ఆవిష్కరణల సహకారాన్ని ప్రతిబింబిస్తుంది. సంస్థ తమ సేవల ద్వారా వ్యాపార సంస్థలకు ఆధునిక పరిష్కారాలను అందించి, సమగ్ర అనుభవాన్ని పెంపొందిస్తూ, సర్వీస్‌నౌ వేదికను పూర్తిగా వినియోగించేందుకు సహాయం అందిస్తుంది. రవి యెద్దనపూడి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, ఈ విజయం సంస్థ యొక్క కృషి, లక్ష్యాలను బలంగా తెలియజేశారు. రిపోర్ట్ ప్రకారం, హెచ్‌సీఎల్‌టెక్ సర్వీస్‌నౌ కన్సల్టింగ్, అమలులో ప్రత్యేక ప్రగతిని సాధించి, సంస్థల సేవా నిర్వహణలో సమర్థతను పెంచేందుకు జెన్‌ఎఐను అనుసంధానించింది. ఈ వ్యూహం ద్వారా వివిధ రంగాలకు ప్రత్యేకమైన సాంకేతిక పరిష్కారాలను సృష్టించడంలో ముందుంటోంది. ఈ చర్యలు సంస్థ సేవా నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, వాణిజ్య సంబంధాలను బలపరిచాయి.

## రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ కొత్త ఒరిజినల్ సాంగ్ 'మేబి'




రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ యూనివర్సల్ మ్యూజిక్ గ్రూప్ భాగస్వామ్యంతో 'మేబి' అనే కొత్త బూమ్ బాక్స్ ఒరిజినల్ సాంగ్‌ను విడుదల చేసింది. అర్మాన్ మలిక్ మరియు ఇక్కా కలసి ఈ పాటను రూపొందించి, బాలీఉడ్ మెలడీ మరియు హిప్-హాప్ శైలుల సాంప్రదాయాలను కలిపి ప్రత్యేకమైన సంగీతాన్ని అందిస్తున్నారు. గత కొన్ని సీజన్లలో విజయవంతమైన ట్రాక్స్ తర్వాత, ఇది మూడవ ఒరిజినల్ సాంగ్‌గా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై అందుబాటులోకి వచ్చింది.ఈ సాంగ్ ప్రేమలోని భావోద్వేగాలపై దృష్టిపెట్టింది. అర్మాన్ మలిక్, ఇక్కా కలిసి సంగీతంలో వినూత్న ప్రయోగాలు చేసి, సంగీతానికి కొత్త శక్తి తెచ్చినట్లు తెలిపారు. రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ కళాకారులకు ప్రయోగాలు చేసేందుకు వేదికగా నిలుస్తోంది, ఇది సంగీత పండుగను మరింత విస్తృతంగా మార్చే అవకాశాన్ని కల్పిస్తోంది.కార్తిక్ మొహీంద్ర, ప్రీతి నయ్యర్ వంటి ప్రముఖులు ఈ ప్రాజెక్టు పట్ల తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. యువతరంలో హిప్-హాప్ మరియు బాలీఉడ్ మెలడీ కలయికకు ఈ సాంగ్ గొప్ప దృష్టాంతం. రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ సాంస్కృతికంగా కొత్త స్వరాలతో సంగీత ప్రపంచానికి దోహదం చేస్తూ, యువతర కోసం ప్రత్యేకమైన అనుభవాన్ని సృష్టిస్తోంది.

### భీమ్ యాప్‌తో డిజిటల్ చెల్లింపుల సాధన




భారతదేశంలోని గ్రామాల నుండి మెట్రోల వరకు వినియోగదారులకు భీమప్ యాప్ డిజిటల్ లావాదేవీలను సులభతరం చేస్తోంది. ఈ యాప్ 15o భాషలను మద్దతిస్తోంది, నీరసమైన నెట్‌వర్క్‌లో కూడా పనిచేస్తుంది, ఖర్చుల ట్రాకింగ్, కుటుంబ ఖర్చుల సమన్వయం, నమ్మకమైన వ్యక్తులచే చెల్లింపుల అనుమతి వంటి ఫీచర్లతో వినియోగదారుల ఆర్థిక నియంత్రణను మెరుగుపరుస్తోంది. అలాగే, బిల్లుల రిమైండర్లు, యూజర్ కంట్రోల్‌తో సురక్షిత చెల్లింపుల సౌలభ్యం కల్పిస్తోంది.

### హైదరాబాద్‌లో టెక్ అకాడమీ ప్రారంభం



హైదరాబాద్‌లో ఫ్రెష్‌వర్క్స్ మరియు ఎడునెట్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రారంభించిన టెక్నాలజీ కెరీర్ అకాడమీ ద్వారా, 12వ తరగతి పూర్తి చేసిన పేద నవలిన యువతకు ఫుల్‌స్టాక్ డెవలప్మెంట్, ప్రాజెక్ట్ ఆధారిత శిక్షణ, ఉద్యోగ నైపుణ్యాలపై 1000 గంటల ప్రామాణిక శిక్షణ అందించబడుతుంది. తొలి దశలో 30 మంది విద్యార్థులు ఎంపికై శిక్షణ పొందుతున్నారు. అవసరమైన వారికి ఆర్థిక సహాయం కల్పించబడుతుంది.

### ఇండియాలో రోల్స్‌రాయిస్ సామర్థ్యాలు విస్తరణ

భారత-ఇంగ్లాండ్ సీఈటీఏ ఒప్పందంతో అనుసంధానంగా, రోల్స్‌రాయిస్ భారతదేశంలో తన రక్షణ, ఏరోస్పేస్ కార్యకలాపాలను విస్తరించనున్నది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఎఇ2100 ఇంజిన్‌కు ఎంఆర్‌ఓ కేంద్రాన్ని స్థాపించాలన్న యోచనతో పాటు, మల్టీ-రోల్ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ అసెంబ్లీ, టెస్టింగ్‌లో భాగస్వామ్యం పెంచేందుకు ప్రణాళికలు రూపొందించబడ్డాయి. భారతదేశంలో సరఫరా దారుల నెట్‌వర్క్‌ను విస్తరించాలన్న లక్ష్యంతో, సంస్థ తన సోర్సింగ్‌ను రెండింతలు చేయాలని సంకల్పించింది. ఈ భాగస్వామ్యం నూతన టెక్నాలజీలు అభివృద్ధి చేయడంలో రెండు దేశాల మధ్య నమ్మకం, ప్రతిభ, ప్రావీణ్యాన్ని బలపరిచే అవకాశంగా భావిస్తున్నారు.

### బీఎల్ఎస్ పాలిమర్స్ డిఆర్‌హెచ్‌పిను సెబీకి సమర్పించింది




వైర్లు, కేబుళ్లు, నలాల కోసం పాలిమర్ కంపౌండ్స్ తయారీలో నిపుణత కలిగిన బీఎల్ఎస్ పాలిమర్స్ లిమిటెడ్, తన ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డిఆర్‌హెచ్‌పిను సమర్పించింది. కంపెనీ రూ.10 ముఖ విలువ కలిగిన 1.7 కోట్ల ఈక్విటీ షేర్లను తాజా జారీ ద్వారా సమర్పించనుంది. ఈ కంపెనీ ఉత్పత్తులు, టెలికమ్యూనికేషన్, పవర్, రైల్వే, నూనె, గ్యాస్ మరియు నీటి పంపిణీ వంటి విభిన్న పరిశ్రమలలో కీలకంగా ఉపయోగపడతాయి. ఈ ఇష్యూకు యూనిస్టోన్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రధాన బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉంది.

### వర్మోరా గ్రానిటో డిఆర్‌హెచ్‌పి సెబీకి సమర్పణ

రాజ్‌కోట్‌కు కేంద్రంగా ఉన్న వర్మోరా గ్రానిటో లిమిటెడ్ (విజిఎల్) తన ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) కోసం సెబీకి డిఆర్‌హెచ్‌పిను సమర్పించింది. ఈ ఆఫర్‌లో ₹400 కోట్ల విలువైన తాజా జారీతో పాటు 5.24 కోట్ల షేర్లకు ఆఫ్స్ (ఆఫర్ ఫర్ సేల్) ఉన్నాయి. కంపెనీ ఇండియన్ టైల్స్ మార్కెట్‌లో ముఖ్య స్థానంలో ఉండి, గత మూడు సంవత్సరాలలో వేగంగా పెరుగుతున్న కంపెనీల్లో ఒకటిగా నిలిచింది.
వర్మోరా నూతన టెక్నాలజీలను ప్రవేశపెట్టడంలో ముందున్నదిగా టెక్నోపాక్ నివేదిక తెలిపింది. కంపెనీ ప్రధానంగా ప్రీమియం జివిటి టైల్స్ తయారీలో దృష్టి సారిస్తుంది, గుజరాత్‌లోని మోర్బీ క్లస్టర్‌లో 9 ఫ్యాక్టరీలు కలిగి ఉంది.

### సిల్వర్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ డిఆర్‌హెచ్‌పిల సమర్పణ

రాజ్‌కోట్ కేంద్రంగా ఉన్న సిల్వర్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ రూ. 1,400 కోట్ల ఐపిఓ కోసం సెబీకి డిఆర్‌హెచ్‌పిను సమర్పించింది. ఇందులో రూ. 1,000 కోట్ల తాజా జారీ మరియు రూ. 400 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ ఉన్నాయి. కంపెనీ పంకెలు, మోటార్లు, సోలార్ పంకెలు, ఫ్యాన్స్, లైటింగ్, వ్యవసాయ పరికరాలు వంటి ఎలక్ట్రికల్ కన్స్యూమర్ డ్యూరబుల్ ఉత్పత్తుల్లో అతివృద్ధిగా పెరుగుతోంది. రాజ్‌కోట్‌లోని పెద్దసంఖ్యలో సంయుక్త ప్లాంట్‌లో అత్యాధునిక సాంకేతికతతో ఉత్పత్తులు జరుగుతాయి. "సిల్వర్" మరియు "బేడియా" బ్రాండ్లతో పాటు ఓఈఎమ్ లకు కూడా సరఫరా చేస్తుంది.

### కోరోమాండెల్ 53% వాటా కొనుగోలు

కోరోమాండెల్ ఇంటర్నేషనల్ నేచురల్ ఇండస్ట్రీస్‌లో 53% నియంత్రణ వాటాను సొంతం చేసుకున్నది. ఇది మురుగప్పా గ్రూప్‌లో భాగమైన అగ్రి పరిష్కారాల ప్రముఖ సంస్థ. ఈ కొనుగోలుతో కొత్త బోర్డు సభ్యులు చేరారు మరియు డాక్టర్ రఘురాం దేవరకొండ ను మేనేజింగ్ డైరెక్టర్ %డ% సిఇఒగా నియమించారు. కోరోమాండెల్ ఈ ఒప్పందంతో వ్యవసాయ పరిష్కార రంగంలో తన ప్రభావాన్ని పెంపొందించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### గోబౌల్ట్ బ్రాండ్: 1000 కోట్లు లక్ష్యం



భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న బౌల్ట్ కంపెనీ తన కొత్త బ్రాండ్ 'గోబౌల్ట్'తో 2026 ఆర్థిక సంవత్సరంలో ₹1,000 కోట్లు ఆదాయం లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త వ్యూహంతో 18 నెలల్లో రిటైల్ స్టోర్ల సంఖ్యను 3,000 నుండి 30,000 కి పెంచనున్నది. ₹2,000 పైగా ధరల ఉన్న డిజైన్ ఆధారిత ప్రీమియం ఉత్పత్తులతో పాటు 25 కోట్ల రూపాయల పరిశోధన మరియు అభివృద్ధి లో పెట్టుబడి పెట్టి, గ్లోబల్ మార్కెట్లో అమెరికా, యూరప్, ఆసియా ప్రాంతాల్లో విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. గోబౌల్ట్ యువతకు అనుగుణమైన, భవిష్యత్ సాంకేతికతతో కూడిన భారతీయ టెక్ బ్రాండ్‌గా మారాలని ఆశిస్తోంది.

### భారత్‌పే లాభాల్లోకి, ₹6 కోట్లు పిబిటి




ఫిన్‌టెక్ రంగంలో వేగంగా ఎదుగుతున్న భారత్‌పే ఆర్థిక సంవత్సరం25లో తొలి సారి లాభాల్లోకి వచ్చి, ₹6 కోట్ల లాభం (పిబిటి, ఈఎస్‌ఓపి ఖర్చులు మినహాయించి) సాధించింది. గత సంవత్సరం ₹342 కోట్ల నష్టాన్ని అధిగమించి, ₹1,734 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇబిఐటిడిఏ కూడా ₹141 కోట్లకు చేరింది. ఆర్‌బిఐ నుండి పేమెంట్ అగ్రిగేటర్ అనుమతితో దేశవ్యాప్తంగా 450 నగరాల్లో 1.7 కోట్లకు పైగా వ్యాపారులను భారత్‌పే సేవలు అందిస్తున్నది. యుపిఐ ట్రాన్సాక్షన్లు నెలకు సగటుగా 450 మిలియన్లు కాగా, వారి వ్యాపార నమూనా లాభదాయకంగా మారింది.

### సెంటర్ ఫ్రెష్ తాజా ప్రచారం విడుదల




సెంటర్ ఫ్రెష్ బ్రాండ్ "దిమాగ్ పే రఖే లగామ్" అనే నూతన ప్రకటనను విడుదల చేసింది. ఇది ప్రతి రోజు మనలో చాలామందిని బాధించే ఓవర్‌థింకింగ్ సమస్యపై హాస్యంతో కూడిన వ్యాఖ్యానం. యుగోవ్ సహకారంతో రూపొందించిన "ఇండియా ఓవర్‌థింకింగ్ రిపోర్ట్" ప్రకారం, 81% ప్రజలు రోజుకి కనీసం 3 గంటలు ఆలోచనల్లోనే గడుపుతున్నారు. ఈ సందర్భాన్ని ఉపయోగించుకొని సెంటర్ ఫ్రెష్ తన ఉత్పత్తిని ఓవర్‌థింకింగ్ నుంచి బయటపడేందుకు తాత్కాలిక విశ్రాంతిగా వినియోగించుకోవచ్చని సూచిస్తోంది. ఒగిల్వీ రూపొందించిన ఈ ప్రకటనలను నితేశ్ తివారీ దర్శకత్వం వహించారు. అవి యువతను ఆకట్టుకునేలా వినోదాత్మకంగా రూపొందించబడ్డాయి. ఈ ప్రచారం టీవీ, డిజిటల్ మరియు సోషల్ మీడియా వేదికలపై ప్రచారం అవుతుంది.

### టైడ్ యాప్‌లో ఎస్‌ఎంఈలకు ఎఫ్‌డి సేవలు

టైడ్ తన యాప్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డి) ప్రారంభించింది, దీని ద్వారా చిన్న, మధ్యతరహా వ్యాపారాలు (ఎస్‌ఎంఈ) తక్కువ కేటాయింపు ద్వారా అధిక వడ్డీ రాబడులు పొందవచ్చు. సూర్యోదయ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహీంద్రా ఫైనాన్స్ వంటి ఆర్‌బిఐ-నియంత్రిత సంస్థలతో భాగస్వామ్యంతో, సురక్షిత ఎఫ్‌డి పెట్టుబడులను కేవలం ₹1,000 నుంచే ప్రారంభించవచ్చు. పేపర్‌లెస్ ప్రక్రియలో, ఎస్‌ఎంఈ వడ్డీ రేట్లు, గడువులను పోల్చుకొని, ఒకే యాప్‌లో పేమెంట్స్, ఇన్వాయిస్‌లు, ఖర్చులు, ఎఫ్‌డి లతో సహా అన్ని ఆర్థిక సేవలను నిర్వహించవచ్చు.టైడ్ ఇండియా సీఈఓ, గుర్జోధ్‌పాల్ సింగ్ వ్యాఖ్యానిస్తూ, "భారతదేశంలో ఎస్‌ఎంఈల నిధులలో అధిక భాగం కరెంట్ ఖాతాలలో నిష్క్రియంగా ఉండి, చాలా తక్కువ లేదా అసలు వడ్డీని సంపాదించడం లేదు.



# నేడు బెంగళూరులో మోడీ పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

బెంగళూరుః ప్రధాని మోడీ ఆదివారం బెంగళూరులో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. నాలుగు గంటల పాటు బెంగళూరులో ఉండనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఎయిర్‌పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో రోడ్డు మార్గం ద్వారా కేఎస్‌ఆర్ బెంగళూరు రైల్వేస్టేషన్‌కు చేరుకుంటారు. మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్నారు. కేఎస్‌ఆర్ బెంగళూరు-బెళగావి, అమృత్సర్-శ్రీ మాతా వైష్ణో దేవి కత్రి, అజ్ని (నాగ్‌పూర్)-పుణే రైళ్లను ప్రారంభించనున్నారు. అనంతరం రాగిగుడ్డ మెట్రో స్టేషన్‌కు మోడీ రోడ్డు మార్గంలో ప్రయాణించనున్నారు. ఉదయం 11:45 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల మధ్య రాగిగుడ్డ నుంచి ఎలక్ట్రానిక్స్ సిటీకి మెట్రోలో వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12:50 గంటలకు ఎలక్ట్రానిక్స్ సిటీ మెట్రో స్టేషన్ నుంచి ఎలక్ట్రానిక్స్ సిటీ ఫేజ్ 1లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ దగ్గర ఎల్లో లైన్‌ను ప్రారంభించిన తర్వాత నమ్మ మెట్రో మూడో దశకు శంకుస్థాపన చేయనున్నారు.

అనంతరం హెలికాప్టర్ ద్వారా విమానాశ్రయానికి చేరుకుని మధ్యాహ్నం 2:45 గంటలకు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న నేపథ్యంలో ఆదివారం బెంగళూరులో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మేరకు నగర ప్రజలకు పోలీసులు సూచనలు చేశారు.

# జాబితా నుంచి 334 పార్టీల తొలగింపు

## ఈసీ సంచలన నిర్ణయం..




ఎన్నికల సంఘం ఇటీవల బీహార్లో చేపట్టిన ఓట్ల తొలగింపు ప్రక్రియ సంచలనంగా మారింది. ఈసీ అన్యాయంగా ఓట్లను తొలగిస్తుందని విపక్షాలు ఆరోపనలు గుప్పించాయి. ఈసీ బీజేపీ అనుబంధ సంఘంగా పనిచేస్తుందని.. అక్రమాలకు పాల్పడుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరింది. నకిలీ ఓట్లను తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఈసీ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. 334 గుర్తింపు లేని రాజకీయ పార్టీలపై నిషేధం విధించింది. పన్ను మినహాయింపు వంటి ప్రత్యేక హక్కులు, ప్రయోజనాలను పొందుతున్న ఈ పార్టీలు 2019 నుండి ఎన్నికల్లో పోటీ చేయాలనే తప్పనిసరి షరతును పాటించలేవు. దీంతో ఎన్నికల సంఘం రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించింది.

ఈ పార్టీలు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవి. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 29ఏ నిబంధనల ప్రకారం ఈసీఐలో నమోదు చేసుకుంటాయి. ఈ నిబంధనల ప్రకారం.. సదరు రాజకీయ పార్టీ పన్ను మినహాయింపు వంటి కొన్ని ప్రత్యేక హక్కులు, ప్రయోజనాలను పొందుతుంది. అయితే కొన్ని పార్టీలు 2019 నుండి ఏ లోక్సభ లేదా రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత అసెంబ్లీ లేదా ఉప ఎన్నికలలో పోటీ చేయలేవు. దీంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ఈసీ అటువంటి 334 పార్టీలను గుర్తించి జాబితా నుంచి తొలగించింది. రాజకీయ వ్యవస్థలో స్వచ్ఛతను తీసుకురావాలనే లక్ష్యంతోనే ఈ చర్య తీసుకున్నట్లు ఈసీ తెలిపింది.

**షోకాజ్ నోటీసు జారీ..** ఈసీ ఉన్నపళంగా ఈ నిర్ణయం తీసుకోలేదు. గత కొన్నాళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను గుర్తించి షోకాజ్ నోటీసు జారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారులను సీఈసీ ఆదేశించింది. ఆ తర్వాత అన్ని వైపుల నుంచి అభిప్రాయాలను తెలుసుకుంది. చివరకు గత ఆరేళ్లుగా 334 పార్టీలు ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయలేదని తేల్చి.. జాబితా నుంచి తొలగించింది.

**30 రోజుల్లోపు అప్పీల్..** ప్రస్తుతం దేశంలో 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర పార్టీలు, 2854 గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఉన్నాయి. పార్టీలు తమ రిజిస్ట్రేషన్ సమయంలో పేరు, చిరునామా, ఆఫీస్ బేరర్లు మొదలైన వివరాలను అందించాలి. ఏదైనా మార్పులు ఉంటే ఎటువంటి ఆలస్యం లేకుండా కమిషన్కు తెలియజేయాలి. తొలగించబడిన గుర్తింపు లేని పార్టీలు %ఆ% చట్టంలోని సెక్షన్ 29%దీ% , సెక్షన్ 29%జ% నిబంధనల ప్రకారం ఎటువంటి ప్రయోజనాలను పొందేందుకు అర్హులు కావు. అయితే కమిషన్ యొక్క ఈ నిర్ణయంపై వేటు పడిన పార్టీలు 30 రోజుల్లోపు అప్పీల్ చేసుకోవచ్చు.



# 5 పాక్ యుద్ధ విమానాలు కూల్చేశాం

**మెరుపుదాడులతో శత్రు సేనల స్థావరాలు తీవ్ర ధ్వంసం - "పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్ - ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్**

బెంగళూరు: పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్కు భారత్ గట్టి దెబ్బకొట్టింది. మన సైన్యం జరిపిన మెరుపుదాడులతో శత్రు సేనల స్థావరాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ఈ ఆపరేషన్పై తాజాగా వాయు సేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. 'సిందూర్ సమయంలో పాక్కు చెందిన ఐదు యుద్ధ విమానాలను మన సైన్యం కూల్చేసినట్లు తెలిపారు. దాయాది వాయుసేన సామర్థ్యానికి జరిగిన నష్టంపై భారత్ ప్రకటన చేయడం ఇదే తొలిసారి.

బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. "పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్ను నిర్వహించాం. అది చాలా హై-టెక్ యుద్ధం. కేవలం 80-90 గంటల్లోనే మా లక్ష్యాల్లో చాలావరకు సాధించాం. యుద్ధం ఇలాగే కొనసాగితే.. భారీ మూల్యం తప్పదని వారికి (పాక్) అర్థమైంది. అందుకే కాళ్ల బేరానికి వచ్చారు. చర్చలు జరుపుదామని సందేశమిచ్చారు. మేం దానికి అంగీకరించాం" అని ఏపీ సింగ్ తెలిపారు.

"ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్కు చెందిన కనీసం ఐదు యుద్ధ విమానాలను కూల్చేశాం. మరో పెద్ద విమానాన్ని కూడా ధ్వంసం చేశాం. మన సైన్యం దాడి చేసిన పాక్ ప్రధాన ఎయిర్ఫీల్డ్లో షహబాజ్ జకోబాబాద్ స్థావరం ఒకటి. అక్కడ ఎఫ్-16 హ్యాంగర్ ఉంది. మన సైన్యం దాడితో అది సగానికి పైగా దెబ్బతింది. అక్కడ కొన్ని యుద్ధ విమానాలు ఉన్నాయని, అవి తీవ్రంగా దెబ్బతిన్నాయని మేం అంచనాకు వచ్చాం. ఆపరేషన్ సమయంలో మన గగనతల రక్షణ వ్యవస్థ, ఎస్-400 క్షిపణి వ్యవస్థ సమర్థంగా పనిచేశాయి" అని ఎయిర్ చీఫ్ మార్షల్ వివరించారు.

# ట్రంప్-పుతిన్ భేటీకి కొన్ని దేశాలు అడ్డుపుల్ల!

**అలస్కా వేదికగా ఇది జరగనుందన్న ట్రంప్ - భేటీకి అంతరాయం కలిగించేందుకు ప్రయత్నాలు**

**రెచ్చగొట్టే ప్రకటనలు, తప్పుడు సమాచారం వ్యాప్తి - ఆగ్రహం వ్యక్తం చేసిన ష్యన్ డైరెక్ట్ ఇన్వెస్టిమెంట్ ఫండ్ సీఈవో కిరిల్ దిమిత్రివ్**



మాస్కో : రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు ప్రయత్నాలు చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. త్వరలోనే పుతిన్తో భేటీ కానున్నారు. అలస్కా వేదికగా ఇది జరగనుందని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. ఈ క్రమంలో స్పందించిన రష్యా.. వీరి భేటీకి అంతరాయం కలిగించేందుకు కొన్ని దేశాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని పేర్కొంది. ఇందుకోసం రెచ్చగొట్టే ప్రకటనలు, తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయని ఆరోపించింది.

"యుద్ధం కొనసాగింపును కోరుకునే దేశాలు పుతిన్-ట్రంప్ సమావేశానికి అంతరాయం కలిగించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయనడంలో సందేహం లేదు. కొన్ని దేశాలు రెచ్చగొట్టే ప్రకటనలు, తప్పుడు సమాచార వ్యాప్తికి పాల్పడుతున్నాయి" అని రష్యన్ డైరెక్ట్ ఇన్వెస్టిమెంట్ ఫండ్ సీఈవో కిరిల్ దిమిత్రివ్ పేర్కొన్నారు. అయితే, ఏయే దేశాలు, ఎటువంటి ప్రకటనలు చేస్తున్నాయన్న విషయంపై మాత్రం ఆయన స్పష్టత ఇవ్వలేదు.

రష్యా-ఉక్రెయిన్ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగేలా ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్.. పుతిన్తో చర్చలకు సిద్ధమయ్యారు. ఈ శాంతి ఒప్పందంలో భూభాగాల మార్పిడి ఉంటుందనే సంకేతాలివ్వగా.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మాత్రం భూభాగాన్ని వదులుకోమని చెబుతున్నారు. మరోవైపు పుతిన్, ట్రంప్ల భేటీని క్రెమ్లిన్ కూడా ధ్రువీకరించింది. దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారంపై దృష్టి సారించామని తెలిపింది.



# ట్రంప్ సమక్షంలో ఆర్మేనియా-అజర్ బైజాన్ శాంతి ఒప్పందం

వాషింగ్టన్ః అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమక్షంలో రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం జరిగింది. ఆర్మేనియా-అజర్బైజాన్ మధ్య శాంతి ఒప్పందం జరిగింది. అర్మేనియన్ ప్రధాన మంత్రి నికోల్ పషిన్యన్, అజర్బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలీయేవ్తో కరచాలనం చేసుకున్నారు. ఇద్దరి చేతులను ట్రంప్ కలిపారు. దీంతో 35 ఏళ్ల నుంచి ఉన్న ఘర్షణ ముగిసిపోయింది. అనంతరం ఇద్దరు నాయకులు ట్రంప్ను ప్రశంసిస్తూ.. శాంతి బహుమతికి నామినేట్ చేస్తామని ప్రకటించారు. మూడు దశాబ్దాలుగా ఆర్మేనియా-అజర్బైజాన్ దేశాల మధ్య ఘర్షణ జరుగుతోంది. ఇరు దేశాల నాయకులను ట్రంప్ వైట్హౌస్కు ఆహ్వానించారు.

ఇద్దరితో చర్చించాక శాంతి ఒప్పందానికి అంగీకరించారు. దీంతో ట్రంప్ సమక్షంలో శాంతి ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ పరిణామం ట్రంప్ దౌత్యానికి విజయంగా సూచించింది. కొత్త శకానికి నాంది పలికినట్లైంది. ఇక ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం జరిగాక.. ట్రంప్ను శాంతి బహుమతికి నామినేట్ చేస్తూ నోబెల్ కమిటీకి ఉమ్మడి విజ్ఞప్తిని చేశారు. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ అర్హుడని తాము భావిస్తున్నట్లు ఇరు దేశాధినేతలు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని సమర్థించడమే కాకుండా ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇక ఈనెల 15న అలాస్కాలో రష్యా అధ్యక్షుడు పుతిన్తో ట్రంప్ సమావేశం అవుతున్నారు. ఉక్రెయిన్తో శాంతి ఒప్పందానికి రావాలని కోరనున్నారు. అందుకు రష్యా కూడా సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అదే గనుక జరిగితే నాలుగేళ్ల యుద్ధానికి ముగింపు దొరికినట్లే అవుతుంది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఆపేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. కానీ సాధ్యపడలేదు. దీంతో ట్రంపే స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. ఈసారి శాంతి ఒప్పందం జరగడం ఖాయమని వార్తలు వినిపిస్తున్నాయి.

# ఈసీపై నమ్మకం లేకపోతే రాజీనామా చేయండి

**రాహుల్కు బీజేపీ సవాల్ - లిఖితపూర్వక అఫిడవిటు ఇవ్వరెందుకని నిలదీత - కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు కూడా విమర్శలు**



న్యూఢిల్లీ : ఓట్ల చోరీ ఆరోపణలపై లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లిఖితపూర్వక అఫిడవిట్ను ఇవ్వనందుకు బీజేపీ తీవ్రంగా విమర్శించింది. ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీకి నమ్మకం లేకపోతే తన పదవికి రాజీనామా చేయాలని పేర్కొంది. కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఈసీపై నమ్మకం లేకుంటే తమ పదవులకు రాజీనామా చేయాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'రాహుల్ గాంధీ మీడియా ముందుకు వచ్చి నిరాధారమైన ఆరోపణలు చేస్తారు. కానీ రాజ్యాంగబద్ధమైన సంస్థ సాక్ష్యాలు, లిఖితపూర్వక ప్రకటన అడిగితే నిరాకరిస్తారు. అలాగే ఎన్నికల సంఘం నిజాయితీపై ఎలాంటి సందేహం లేదని, సంవత్సరాలుగా నిష్పక్షపాత సంస్థగా పేరు తెచ్చుకుందని సుప్రీం కోర్టు గమనించింది(గతంలోని సుప్రీం కోర్టు తీర్పులను ప్రకారం). రాహుల్ గాంధీ మీకు ఎన్నికల సంఘం, సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై నమ్మకం లేకపోతే ఒక పని చేయండి. ముందుగా మీరు లోక్సభ సభ్యత్వానికి రాజీనామా చేయండి. ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ కూడా రాజీనామా చేయండి. ఎందుకంటే మీరు ఎన్నికల సంఘంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు' అని భాటియా అన్నారు.

రాహుల్ గాంధీ ఓటు ఛోరీ వాదనను అబద్ధమని భాటియా అభివర్ణించారు. అశాంతికర శక్తి రాహుల్ ఇప్పుడు విధ్వంసకుడుగా మారాడని అన్నారు. ఆయన రాజ్యాంగాన్ని, భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈసీ అధికారులను బెదిరించడం ద్వారా రాజ్యాంగ సంస్థలపై యుద్ధం మొదలుపెట్టారని భాటియా విమర్శించారు. ఇక కాంగ్రెస్ పాలిత కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా రాజీనామా చేయాలని గౌరవ్ భాటియా అన్నారు. ఎందుకంటే వారి పార్టీ ప్రధాన నాయకులకు ఎన్నికల సంఘంపై నమ్మకం లేదని అన్నారు. మీకు అనుకూలంగా ఉంటే ఆమోదిస్తారు, అసౌకర్యంగా ఉంటే తిరస్కరించి ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తారని ఆరోపించారు. అలాంటివి పనిచేయవని అని అన్నారు.



# 'ఇండియా ఎవరి ముందూ తలవంచదు'

**సుంకాల పేరుతో లొంగదీసుకోవాలనుకుంటున్న అమెరికా - ట్రంప్కు మరోసారి పరోక్షంగా గట్టి సమాధానం!**

**బిజినెస్ టుడే ఇండియాఏ100 సమ్మిట్లో కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ : సుంకాల పేరుతో లొంగదీసుకోవాలనుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇప్పటికే 50 శాతం టారిఫ్ ట్రంప్ విధించగా, ఎవరి దగ్గర దిగుమతి చేసుకోవాలో అమెరికా నిర్దేశించలేదని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఇప్పుడు ఇండియా ఎవరి ముందు తలవంచదని తేల్చిచెప్పింది. ట్రంప్కు మరోసారి పరోక్షంగా గట్టి సమాధానం పంపింది!

ఈ మేరకు ఇటీవల జరిగిన బిజినెస్ టుడే ఇండియాఏ100 సమ్మిట్లో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్, ఇండియా ఎవరి ముందు తలవంచదని వ్యాఖ్యానించారు. ప్రపంచ వాణిజ్య సమూహాలతో భారత్ భవిష్యత్తు సంబంధాలు చాలా బలంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నాయని తెలిపారు. ఏటా ఆరున్నర శాతం వృద్ధి చెందుతుందని, మరింత వేగవంతంగా వృద్ధి చెందడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

గత సంవత్సరం కంటే ఈ ఏడాది భారత్ ఎక్కువ ఎగుమతులు చేస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. వాణిజ్య అడ్డంకులను ఎదుర్కోవడానికి ఇప్పటికే చర్యలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నాలుగు దేశాల ఈఎఫ్ టిఏ (యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్) కూటమితో జరిగిన చర్చలను గుర్తుచేసుకుంటూ, భారత్ది నాలుగు ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదేనని తెలిపారు.

భారత్లో యువ శక్తి ఉందని అన్నారు. ఈఎఫ్ టిఏ దేశాలు భారత్లో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి అంగీకరించాయని కేంద్రమంత్రి వెల్లడించారు. దీని ద్వారా 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు, మొత్తం 50 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి ఈఎఫ్ టిఏ ఒప్పందం అమలులోకి రానుందని ప్రకటించారు. అక్కడ నుంచి నాలుగు దేశాల మధ్య వాణిజ్యం మరింత సులువుగా మారుతుందని తెలిపారు.

దేశాల టారిఫ్స్, సాంక్షన్స్ కారణంగా వాణిజ్యంలో డీ గ్లోబలైజేషన్ అవుతోందని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ఇండియా ఎగుమతులు, దిగుమతులపై ఎవరూ ప్రభావం చూపలేరని తెలిపారు. భారత్ ఎవరి ముందు తలవొంచదని స్పష్టం చేశారు. దేశ కరెన్సీ, విదేశీ మారక నిల్వలు, స్టాక్ మార్కెట్లు బలంగా ఉన్నాయని తెలిపారు. సవాళ్ల సమయాల్లో భారత్ ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంటి ఉన్నత నాయకుడి నేతృత్వంలోని దేశం నేడు బలంగా, గౌరవంగా ఉందని తెలిపారు.

# రాహుల్ గాంధీ విందులో ఉద్ధవ్ థాక్రేకు అవమానం

**వెనుక సీటులో కూర్చోబెట్టారని బీజేపీ విమర్శ**



పాట్నా: కాంగ్రెస్ అగ్ర నేత, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన విందులో ఉద్ధవ్ థాక్రే, ఆయన కుమారుడు ఆదిత్య థాక్రేకు అవమానం జరిగిందంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఆరోపించారు. రాహుల్గాంధీ విందులో ఉద్ధవ్, ఆదిత్యకు చివరి సీటులో కూర్చోబెట్టారని విమర్శించారు. ఎన్డీఏలో ఉన్నప్పుడు ఎప్పుడూ ముందు వరుసలో కూర్చునేవారిని గుర్తుచేశారు. ఉద్ధవ్ థాక్రే ఎప్పుడూ ఢిల్లీ ముందు తలవంచకూడదని మాట్లాడేవారని.. ఇప్పుడేమో ఇండియా కూటమిలో పరిస్థితి మారిపోయిందని ఫడ్నవీస్ పేర్కొన్నారు. అయితే దేవేంద్ర ఫడ్నవిస్ చేసిన ఆరోపణలను సంజయ్ రౌత్ ఖండించారు. టీవీ స్క్రీన్ బాగా చూడటం కోసమే చివరి వరుసలో కూర్చున్నట్లు సంజయ్ రౌత్ తెలిపారు. వాస్తవానికి రాహుల్ విందులో ముందు కూర్చున్నట్లు తెలిపారు. ఓట్ల కుట్రపై రాహుల్ గాంధీ ప్రజెంటేషన్ ఇస్తున్నారని.. టీవీ స్క్రీన్ కళ్లకు నొప్పిగా ఉండడంతో వెనక్కి వెళ్లి కూర్చున్నట్లు పేర్కొన్నారు. ఉద్ధవ్ థాక్రే.. సోనియా, రాహుల్తో ఎలా మసులుకున్నారో ఇతర ఫొటోలు చూడాలని పేర్కొన్నారు. బీజేపీ కుట్రలు గురించి రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే.. సీట్ల గురించి మాట్లాడుతూ చర్చను పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.

2022లో కాంగ్రెస్ మద్దతుతో మహారాష్ట్రలో శివసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఉద్ధవ్ థాక్రే ముఖ్యమంత్రి అయ్యారు. అనంతరం ఏక్నాథ్ షిండే తిరుగుబాటు చేసి బీజేపీ మద్దతుతో ముఖ్యమంత్రి అయ్యారు. ఇక గతేడాది జరిగిన ఎన్నికల్లో బీజేపీ సంపూర్ణ మెజార్టీ రావడంతో తిరిగి బీజేపీ నుంచి ఫడ్నవిస్ ముఖ్యమంత్రి అయ్యారు.

# మోడీ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుక

**తన కార్యాలయానికి వచ్చిన చిన్నారులతో చాలా సమయం గడిపిన ప్రధాని**



న్యూఢిల్లీః ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహిళలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. తన కార్యాలయానికి వచ్చిన చిన్నారులతో చాలా సమయం గడిపిన మోదీ వారితో రాఖీలు కట్టుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిన్నారుల మధ్య రక్షాబంధన్ సెలబ్రేషన్ జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు, మహిళలు ఆయనకు రాఖీ కట్టి ఆశీర్వదించారు. రాఖీలు కట్టడానికి వచ్చిన చిన్నారులతో ప్రధానమంత్రి మోదీ ముచ్చటించారు. వారి చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారో ఆరా తీశారు. ప్రధానమంత్రికి రాఖీలు కట్టిన చిన్నారు, వెంట తెచ్చుకున్న స్వీట్స్ మోదీకి తినిపించారు. ఆయన నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఇలా వివిధ ప్రాంతాల నుంచి తనకు రాఖీ కట్టేందుకు చిన్నారులు రావడంపై మోదీ ఆనందం వ్యక్తం చేశారు. చాలా సంతోషంగా ఉంది. రాఖీ కట్టడానికి వచ్చిన చిన్నారులతో మాట్లాడిన మోదీ క్లాస్ పుస్తకాలతోపాటు కథల పుస్తకాలు కూడా చదవాలని సూచించారు. చిన్నారులకు ఇష్టమైన కార్టూన్ పాత్రలు గురించి అడిగారు. ఇష్టమైన సబ్జెక్ట్ గురించి కూడా అడిగి తెలుసుకున్నారు ప్రధానమంత్రి మోదీ

# బిహార్ ఓటమి ఊహించే ఈసీపై రాహుల్ విమర్శలు

## కేంద్రమంత్రి ప్రతాప్రావ్ జాదవ్



సాంబ (జమ్మూకశ్మీర్): త్వరలో జరగబోయే బిహార్ ఎన్నికల్లో ఓటమిని ముందుగానే ఊహించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్రావ్ జాదవ్ విమర్శించారు. ఈసీ, భాజపా కుమ్మక్కయ్యాయంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎవరికైనా అన్యాయం జరిగిందని భావిస్తే వారు సుప్రీంకోర్టును ఆశ్రయించొచ్చని సూచించారు. ఈసీ అఫిడవిట్ సమర్పించమని అడిగితే పార్లమెంట్లో ప్రమాణం చేశానని రాహుల్ గాంధీ తప్పించుకుంటున్నారని విమర్శించారు. లోక్సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయని కేంద్రమంత్రి గుర్తుచేశారు. అప్పట్లో ఈసీని కొనియాడారని, అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు తగ్గడంతో ఈసీని తప్పుబడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ ఆరోపణల్లో నిజం లేదని, ఎన్నికల సంఘం పారదర్శకంగా పనిచేస్తోందన్నారు. రాబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని ఊహించి ముందుగానే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పాక్లో తలదాచుకున్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే 'ఆపరేషన్ సిందూర్' ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆపరేషన్ కొనసాగుతుందన్నారు. కాల్పుల విరమణ, టారిఫ్ల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యల గురించి మాట్లాడుతూ.. 144 కోట్ల పౌరుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని ఇప్పటికే ప్రధాని మోదీ స్పష్టంచేశారన్న అంశాన్ని ప్రతాప్ రావ్ జాదవ్ గుర్తుచేశారు.

# ఐఎఫ్ చీఫ్ వ్యాఖ్యలపై స్పందించిన పాక్



పెషావర్ : ఆపరేషన్ సిందూర్ సమయంలో యుద్ధ విమానాల కూల్చివేతపై భారత వైమానిక దళం చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ వ్యాఖ్యలపై పాకిస్థాన్ స్పందించింది. భారత్ దాడిలో ఒక్క సైనిక విమానం కూడా ధ్వంసం కాలేదంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చెప్పుకొచ్చారు. భారత వైమానిక దళ చీఫ్ వాదనల్లో వాస్తవం లేదంటూ పాక్ మంత్రి కొట్టిపారేశారు. కాగా, పక్కా ప్రణాళికతో ఆపరేషన్ సిందూర్ను నిర్వహించామని.. పాక్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్‌లను, ఓ భారీ ఎయిక్రాఫ్ట్ మన సైన్యం కూల్చేసిందని ఏపీ సింగ్ అన్నారు. మన సైన్యం దాడి చేసిన పాక్ ప్రధాన ఎయిర్‌ఫీల్డ్‌లలో షహబాజ్ జకోబాబాద్ స్థావరం ఒకటి. అక్కడ ఎఫ్-16 హ్యాంగర్ ఉంది. మన సైన్యం దాడితో అది సగానికి పైగా దెబ్బతింది. అక్కడ కొన్ని యుద్ధ విమానాలు ఉన్నాయని, అవి తీవ్రంగా దెబ్బతిన్నాయని మేం అంచనాకు వచ్చాం. ఆపరేషన్ సమయంలో మన గగనతల రక్షణ వ్యవస్థ, ఎస్-400 క్షిపణి వ్యవస్థ సమర్థంగా పనిచేశాయి" అని అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్- రక్షణ రంగంలో భారత్ స్వావలంబనకు ఒక డిక్లరేషన్



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ రక్షణ రంగంలో భారత్ సాధించిన స్వావలంబనకు ఒక డిక్లరేషన్ అని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) ఛైర్మన్ సమీర్ కామత్ అన్నారు. అంతేకాదు ఆపరేషన్ సిందూర్- భారత్ వ్యూహాత్మక దూరదృష్టి, స్వదేశీ సాంకేతిక బలాలను ప్రపంచానికి చాటి చెప్పిందని ఆయన అన్నారు.

డిఫెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ టెక్నాలజీ (డీఐఏటీ) 14వ స్నాతకోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన కామత్, "పశ్చిమ సరిహద్దుల వెంట అత్యంత సమన్వయంతో భారత్ ఈ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ మల్టీ-డైమెన్షనల్ ఆపరేషన్ భారత సైనికుల ధైర్యసాహసాలనే కాదు, వారికి అండగా నిలిచిన సాంకేతిక మద్దతు గురించి గురించి కూడా ప్రపంచానికి తెలియజేసింది" అని అన్నారు. "ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక మిషన్ కాదు. అంతకంటే చాలా ఎక్కువ. ఇది రక్షణ రంగంలో భారత్ సాధించిన స్వావలంబన, వ్యూహాత్మక దూరదృష్టి, స్వదేశీ సాంకేతిక బలం ద్వారా భారతదేశం తన సరిహద్దులను ఉన్నతంగా నిలబెట్టగల సామర్థ్యాన్ని ప్రకటించడం. స్వదేశీ సాంకేతికత ద్వారా భారత్ తన సరిహద్దులను రక్షించుకునే సామర్థ్యం కలిగి ఉందని ప్రపంచానికి చాటి చెప్పడం." అని - సమీర్ కామత్ అన్నారు.

ఆపరేషన్ సిందూర్లో స్వదేశీ తయారీ సెన్సార్లు, మానవ రహిత ప్లాట్‌ఫారమ్లు, సురక్షిత కమ్యూనికేషన్ల నుంచి ఏఐ బేస్డ్ సపోర్ట్ సిస్టమ్, ప్రిసిషన్ వెపన్స్ వరకు అన్నీ కీలక పాత్ర పోషించాయని డీఆర్డీఓ చీఫ్ తెలిపారు. అలాగే ఈ ఆపరేషన్లో ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే ఆకాశ్ క్షిపణులు, ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే మధ్యస్థ-శ్రేణి క్షిపణులు, బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, డీ4 యాంటీ-డ్రోన్ వ్యవస్థ, ఏడబ్ల్యూఎస్సీ వైమానిక ముందస్తు హెచ్చరిక, నియంత్రణ వ్యవస్థ, ఆకాశ్తీర్ వ్యవస్థ పనిచేశాయి. ఇవన్నీ డీఆర్డీఓ అభివృద్ధి చేసినవేనని కామత్ చెప్పారు. ఇందులో డీఐఏటీ వంటి సంస్థలు కూడా కీలకపాత్ర పోషించాయని వెల్లడించారు.

ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్లోని పహల్గాంలోకి పాక్ ఉగ్రవాదులు చొరబడి హిందూ పురుష పర్యాటకులే లక్ష్యంగా దాడి చేశారు. దీనితో 26 మంది పౌరులు మరణించారు. దీనికి ప్రతీకారంగానే భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పీవోకేల్లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది.



# జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీదే గెలుపు.

- ధీమా వ్యక్తం చేసిన మంత్రి కొలుసు పార్థసారథి.
- పులివెందులలో ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది

కడప: కడప జిల్లాలో జరుగుతోన్న జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు మంత్రి కొలుసు పార్థసారథి.. పులివెందులలో ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని ఆయన అన్నారు.. గత ప్రభుత్వం పాలనలో అవినీతి అక్రమాలు జరిగాయని దీంతో ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు%% గత ప్రభుత్వం గమ్యం లేని పరిపాలన చేశారు.. రాష్ట్ర అభివృద్ధి పట్ల విజన్ కనిపించలేదు.. బటన్ నొక్కాం సంక్షేమ ఇచ్చాం పని ఐపోయింది అనుకున్నారు.. అమ్మ ఒడి, విద్యా దీవెన ఇచ్చారు వదిలేశారు.. ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు.. రైతు భరోసా ఇచ్చాం అని రైతులను మోసం చేస్తారా? అని మండిపడ్డారు.. హెచ్ఎన్ఎస్ఎస్ రాయలసీమకు జీవనాధారం.. ఎందుకు పూర్తి చేయలేకపోయారు.. సాగునీరు, వ్యవసాయ పరికరాలు రైతులకు ఇవ్వలేదు.. రైతులకూ 1600 కోట్లు ఎగ్గొట్టారు.. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో చెరువులు నింపలేకపోయారు.. పులివెందులలో గృహ నిర్మాణం దారుణంగా ఉంది.. కనీసం పర్యవేక్షణ చేయలేదు అంటూ విమర్శలు గుప్పించారు.రాయలసీమ లో స్టీల్ ప్లాంట్ ఆమోదం చేశాం.. చేనేతలకు కూటమి ప్రభుత్వం పవర్ లూమ్స్ కు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తాం.. గెలుస్తుందనే నమ్మకం కలుగుతుందన్నారు.. జడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారంలో టీడీపీకి విశేష ఆదరణ లభిస్తోంది.. టీడీపీ వల్ల నష్టం జరగలేదని ప్రజలు అంటున్నారు.. గత ప్రభుత్వం గమ్యం లేని పరిపాలన చేసిందని మండిపడ్డారు మంత్రి కొలుసు పార్థసారథి.

# దేశ భవిష్యత్తుకు డిజిటల్ టెక్నాలజీలే ప్రధాన చోదక శక్తి



**ఘనంగా ఏపీ నిట్ 7వ స్నాతకోత్సవం ఏలూరు, సూర్య బ్యూరో :** దేశ భవిష్యత్తుకు డిజిటల్ టెక్నాలజీలే ప్రధాన చోదక శక్తిగా మారనున్నాయని సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న సూచించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెంలో శనివారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ ( ఏపీ నిట్) లో విద్యనభ్యసించిన 2021-2025 బ్యాచ్ విద్యార్థులకు ఏడో స్నాతకోత్సవాన్ని ప్రాంగణంలోని రవీంద్ర కళాభారతి ఆడిటోరియంలో ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి రాజన్న మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువ ఇంజనీర్లేనని తెలిపారు. ప్రపంచంలో నాల్గవ ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించబోతుందన్నారు. డిజిటల్ లావాదేవీల్లో భారత్ ప్రపంచ అగ్రగామిగా ఉందన్నారు. 97 కోట్లు ఇంటర్నెట్ కనెక్షన్లు, యూపిఐ వంటి ప్లాట్ఫామ్ లు ఏటా 100 బిలియన్లకు పైగా లావాదేవీలు నిర్వహిస్తుందని చెప్పారు. విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకున్నా, ఆయా రంగాల్లోని నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్యార్థులు నిరంతర వృద్ధితోపాటు విజయాలను సొంతం చేసుకోవాలంటే అధునాతన సాంకేతికపై పట్టు సాధించాలని, అప్పుడే లక్ష్యాలు, ఆకాంక్షలు నెరవేరతాయని చెప్పారు. కొన్ని విశ్వ విద్యాలయాలు విద్యార్థులకు నిరంతర అభ్యాస సంస్కృతిని పెంపొందించడానికి సహాయపడే లెర్నింగ్ టు లెర్న్ కోర్సును ప్రవేశపెట్టాలని ఆలోచన చేస్తున్నాయన్నారు. 21వ శతాబ్దపు నిరక్షరాస్యులు చదవలేని, రాయలేని వారే కాదని, తిరిగి నేర్చుకోలేనివారే నిరక్షరాస్యులని తెలిపారు. విద్యార్థులు నిత్యం యోగా, వ్యాయామం, పరుగు, క్రీడలు కోసం కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. నచ్చిన పుస్తకాలను చదవటం, సంగీతాన్ని వినటం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని వివరించారు. ఈ వేడుకకు అధ్యక్షత వహించిన ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ దేశం గర్వించే రీతిలో విద్యార్థులు వినూత్న పరిశోధనలు, ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. నిట్ ఆంధ్రప్రదేశ్లో విద్యార్థులు సంపాదించుకున్న జ్ఞానం, ఆధునిక నైపుణ్యాలు వారు జీవితాల్లో ముందడుగు వేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. విద్యార్థుల విభిన్న ఆలోచనలు చేస్తూ, నూతన ప్రాజెక్టులు చేపడితే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించటంతోపాటు కంపెనీల అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. సంస్థ పురోగతి నివేదికను అందజేశారు. అనంతరం 2021-2025 బ్యాచ్ లో బీటెక్ నాలుగేళ్ళ ఇంజినీరింగ్ కోర్సును పూర్తిచేసుకున్న 667 మంది విద్యార్థులకు డిగ్రీలు, పిహెచ్డి పూర్తిచేసిన 29 మంది పరిశోధన విద్యార్థులకు డాక్టరేట్ పట్టాలను ప్రధానం చేశారు. వీరితోపాటు కోర్సులవారీగా అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన బయో టెక్నాలజీ ఇంజినీరింగ్ నుంచి శశాంక్ 9.33 గ్రేడ్ పాయింట్లు, కెమికల్ ఇంజనీరింగ్ నుంచి సంగెపు



అభినవ్ 8.82 గ్రేడ్ పాయింట్లు, సివిల్ ఇంజనీరింగ్ నుంచి తమ్ము హరిత 9.44 గ్రేడ్ పాయింట్లు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నుంచి కలిదిండి పవన్ తేజ సత్య వర్మ 9.70 గ్రేడ్ పాయింట్లు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ నుంచి ఆదిత్య ప్రతాప్ సింగ్ 9.42 గ్రేడ్ పాయింట్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ నుంచి చిత్తిడి ధనుషా లక్ష్మి దుర్గ 9.48 గ్రేడ్ పాయింట్లు, మెకానికల్ ఇంజనీరింగ్ నుంచి వుడుముడి ప్రియాంక 9.33 గ్రేడ్ పాయింట్లు, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ నుంచి జయస్మిత కే ప్రధాన్ 9.07 గ్రేడ్ పాయింట్లు సాధించారు. వీరందరికి బంగారు పతకాలు అందజేయటంతోపాటు బ్యాచ్ లో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన కలిదిండి పవన్ తేజ సత్య వర్మ ఇనిస్టిట్యూట్ తరుపున, కోర్సు వారీగానూ రెండు బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ లు డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ హిమబిందు, సెనేట్ సభ్యులు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# ఆంధ్రరత్న కార్యాలయంలో క్విట్ ఇండియా




జాతిపిత మహాత్మా గాంధీ పిలుపుతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతీయులు చేపట్టిన క్విట్ ఇండియా డే సందర్భంగా ఈరోజు ఉదయం రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్, విజయవాడ నందు కాంగ్రెస్ నాయకులు జెండా వందనం చేసారు.ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మస్తాన్ వలి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమం భారతీయులందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి వారిలో దేశభక్తిని రగిలించిందని, కానీ నేటి బీజేపీ ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ పేరుతో ప్రజల హక్కులను కుదించి, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. ఇటీవల రాహుల్ గాంధీ మాట్లాడిన ఓటు చోరీ అంశంపై పార్టీ పోరాటాన్ని వివరించారు. బీజేపీ ప్రణాళికాబద్ధంగా ఎన్నికల్లో అక్రమాలు చేసి ప్రజాస్వామ్యాన్ని మోసం చేసిందని ఆరోపించారు. డూప్లికేట్ ఓటర్లు, నకిలీ చిరునామాలు, చెల్లని ఫోటోలు ఒకే చిరునామాలో బల్క్ ఓటర్ల నమోదు, ఫారం 6 దుర్వినియోగం ద్వారా వయసు ఎక్కువ ఉన్న వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయడం బీజేపీ లాభపడేలా ఓటరు జాబితాలను మలచడం వంటి వాటి గురించి వివరిస్తూ ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి ముప్పు. ప్రతి భారతీయుడు తన ఓటు హక్కును రక్షించుకోవాలని, ఈ పోరాటంలో ప్రజలు మాతో కలవాలని పిలుపునిచ్చారు.లిపేపీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఫౌండేషన్ డే వేడుకలులి యూత్ కాంగ్రెస్ ఫౌండేషన్ డే ను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్, విజయవాడలో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరణ చేసి, దేశభక్తి గీతాలు పాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

# వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ

## ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో దళితులపై జరుగుతున్న దాడులు, వారి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, నాయకులు వ్యవహరిస్తున్న తీరును ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా దళితుల పట్ల వారి ధోరణి మారలేదు. దళితులను చులకనగా చూస్తూ, వారి ప్రాణాలను లెక్కచేయని నిరంకుశత్వం ఈ పార్టీ నాయకులలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇటీవల వైఎస్సార్సీపీ కార్యకర్త సింగయ్య మృతి చెందినప్పుడు ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యవహరించిన తీరు దళితుల పట్ల వారికి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుంది. సింగయ్య మృతి చెందిన తర్వాత, కారు కింద పడిపోయినా పట్టించుకోకుండా వెళ్ళిపోయిన జగన్, ఆ తర్వాత ఆయన కుటుంబంతో పలికించిన మాటలు సభ్య సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఒక దళిత కార్యకర్త విషయంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దళితుల ప్రాణాలంటే వైఎస్సార్సీపీకి ఎంత చులకనో నిరూపించింది. నిన్న తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన అనుచరులు దినేష్ రెడ్డి, అనిల్ రెడ్డి, పవన్ అనే దళిత యువకుడిపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిని వీడియో తీసి, పవన్ తండ్రికి పంపించి పైశాచిక ఆనందం పొందడం అమానుషం, అమానవీయం. ఈ చర్యను ఏ నాగరిక సమాజం కూడా సహించదు.2019-24 మధ్య వైఎస్సార్సీపీ పాలనలో దళితులపై జరిగిన దాడులు, అణచివేత దళితుల హక్కులను కాలరాశాయి. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ను హింసించారు. మాస్క్ ధరించలేదని దళిత యువకుడు కిరణ్ను పోలీసులు వేధించి, చిత్రహింసలకు గురిచేసి అతని మరణానికి కారణమయ్యారు. ఇసుక, మద్యం ధరలపై ప్రశ్నించిన దళితులు వరప్రసాద్, ఓం ప్రతాప్లను కూడా చిత్రహింసలకు గురిచేసి చంపేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి కారులో డోర్ డెలివరీ చేశారు. వైఎస్సార్సీపీ పాలనలో దళితుల హక్కులను, చట్టాలను కాలరాశారు. దళితుల కోసం ఉద్దేశించిన 27 పథకాలను రద్దు చేసి, సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారు. అంతేకాకుండా, దళితుల రాజధానిగా పిలవబడే అమరావతిని నాశనం చేసి, దళితుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు. దళితులు తమ భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలపడం వల్లే వైఎస్సార్సీపీ నాయకులలో ఈ అక్కసు పెరిగిందని స్పష్టమవుతోంది. తిరుపతిలో దళిత యువకుడు పవన్ పై దాడి చేసిన భూమన కరుణాకర్ రెడ్డి,

# జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యుడిగా వేమిరెడ్డి



విజయవాడ బ్యూరో ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం సీనియర్ న్యాయవాది వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యు డీషియల్ సభ్యుడిగా నియమించింది. ఈ నియామకం, జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ను దేశవ్యాప్తంగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పంలో ఒక భాగం. మొత్తం 53 మంది జ్యుడీషియల్ సభ్యులకు ఈ నియామకాలలో ఆమోదం లభించింది. ఇది జీఎస్టీ విధానంలో వివాదాల పరిష్కారానికి ఒక ముఖ్యమైన ముందడుగు. వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ఆయన స్వస్థలం విజయవాడ. 1987లో న్యాయవాదిగా నమోదు చేసుకుని, అప్పటి నుండి ప్రాక్టీస్ చేస్తున్నారు. పన్నుల చట్టాలలో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉంది. ఇదే అనుభవంతో 1993లో పన్నుల విభాగంలో ప్రత్యేక అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్గా నియమితులై, జూన్ 1994 వరకు ఆ పదవిలో కొనసాగారు. తెలంగాణ హైకోర్టు 2022లో ఆయనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించింది. అప్పటి నుంచి ఆయన రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మంచి ప్రాక్టీస్ను కొనసాగిస్తున్నారు. బలమైన, సమర్థవంతమైన జీఎస్టీ అప్పిలేట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా వివాదాల పరిష్కారానికి పట్టే సమయం తగ్గడంతో పాటు, పరోక్ష పన్నుల వ్యవస్థపై నమ్మకం కూడా పెరుగుతుంది. ఒక ప్రత్యేకమైన ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం ద్వారా, జీఎస్టీకి సంబంధించిన వివాదాలను మరింత వేగంగా, నైపుణ్యంతో, తక్కువ భారం కలిగించే విధంగా పరిష్కరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది త్వరగా కేసుల పరిష్కారానికి, ఉన్నత న్యాయస్థానాలలో కేసుల సంఖ్య తగ్గడానికి, ఒక స్థిరమైన పన్నుల వాతావరణానికి దారితీస్తుంది. వివాదాలు సకాలంలో, నిష్పక్షపాతంగా పరిష్కరించబడతాయని వ్యాపారులకు నమ్మకం కలిగినప్పుడు, వారు మరింత ఆత్మవిశ్వాసంతో పనిచేయగలుగుతారు. ఇది మొత్తం పన్నుల వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందిస్తుంది.

# పామర్రు నియోజకవర్గంలో ఎయిమ్స్ శాటిలైట్ కేంద్రాన్ని నెలకొల్పండి

## మంగళగిరి ఎయిమ్స్ వారిని కోరిన ఎంపి బాలశౌరి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన మంగళగిరి ఎయిమ్స్ యొక్క 11వ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఎంపి బాలశౌరి పాల్గొన్నారు. ఎయిమ్స్ కి విచ్చేసిన ఎంపి బాలశౌరికి ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్ స్వాగతం పలికారు. తరువాత ఎయిమ్స్ లో మొక్కను నాటడం జరిగింది.11వ గవర్నింగ్ బాడీ సమావేశంలో విజయవాడ ఎంపి శ్రీ కేసినేని శివ నాథ్(చిన్ని), డైరెక్టర్ శాంతా సింగ్ మరియు ఇతర సభ్యులతో కలిసి పాల్గొన్నారు. హైబ్రిడ్ పద్ధతిలో జరిగిన ఈ సమావేశంలో కొంతమంది సభ్యులు ఆన్ లైన్ లో జాయిన్ కావడం జరిగింది.సమావేశంలో ఎంపి బాలశౌరి మాట్లాడుతూ ప్రతిరోజూ ఎక్కువ మంది రోగులు ఎయిమ్స్ కు వస్తున్నందున, పడకలు అవసరం ఎక్కువగా ఉందని, అందుకోసం తగిన చర్యలు తీసుకోన వలసినదిగా కోరారు. కిడ్నీ సంబందిత సమస్యలతో ఎక్కువ మంది పేషెంట్ లు వస్తున్నందున, వారికీ అవసరమైన దయాలసిస్ పరికరాలు అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రిలో పరికరాలు తగ్గితే తెప్పించాలని ఎయిమ్స్ డైరెక్టర్ ను కోరారు.కృష్ణా జిల్లాలోని పామర్రు నియోజకవర్గం నందు ఎయిమ్స్ వారి శాటిలైట్ కేంద్రాన్ని నెలకొల్పాలని, అందువలన గ్రామీణ ప్రాంతాలలోని రోగులకు అవసరమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఇందుకోసం అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని ఎయిమ్స్ డైరెక్టర్ ని కోరారు.అంతేకాకుండా రోగుల పట్ల శ్రద్ధ వహించడానికి అవసరమైన స్థాయిలో డాక్టర్ లు, ఇతర సిబ్బంది ఉండాలని, లేని పక్షంలో సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. అన్ని ప్రాంతాల నుండి రోగులు రావడానికి వీలుగా మంగళగిరి ఎయిమ్స్ దగ్గరలోని రైల్వే స్టేషన్ లో హాల్ట్ ఇవ్వాలని రైల్వే మంత్రిని కోరతామని తెలిపారు. మంగళగిరి ఎయిమ్స్ నేషనల్ హై వే 16 పక్కనే ఉన్నందున, రోడ్డు ప్రమాద బాధితుల కోసం అత్యవసర ట్రామా విభాగం నెలకొల్పాలని, అందువలన



రోడ్డు ప్రమాద బాధితులకు వెంటనే సరైన వైద్యం అందే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్, విజయవాడ ఎంపి కేసినేని శివనాథ్ , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధి మెడిసిన్స్ ధరలను తగ్గించిన కేంద్రం

- జాబితాలో 35 రకా మందులు
- హృద్రోగులకు ఉపశమనం కలిగించిన కేంద్రం



ఏపీ స్టేట్ బ్యూ రో, కరస్పాండెం ట్ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని ముఖ్యమైన మందుల రేట్లు తగ్గించింది. దీంతో ఈ మందుల వాడే రోగ పీడితులకు ఉపశమనం కలిగించింది. దీంతో కొన్ని రోగాలకు సంబంధించి మందులు తక్కువ ధరకు రోగులకు లభ్యం కానున్నాయి. ధరలు తగ్గిన ముందుగా జాబితాలో సుమారు 35 రకాలు ఉన్నాయి.నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలు విక్రయించే 35 ముఖ్యమైన ఔషధాల రిటైల్ ధరలను తగ్గించినట్లు ఇటీవల ప్రకటించారు. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేశారు.. మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఈ ఉత్తర్వును జారీ చేసింది. ఇటీవల దేశవ్యాప్తంగా దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి వ్యాధులతో ఇబ్బంది పడే వారికి ఉపయోగించే మందుల రేట్లు తగ్గించడం వారికి పెద్ద ఎత్తున ఉపశమనం కలిగినట్లేనని చెబుతున్నారు.మెడిసిన్స్ కోసం ఎక్కువ ఖర్చులు కావడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ధరలు తగ్గిన మెడిసిన్స్ జాబితాలో.. ఈ ఫార్ములేషన్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, కార్డియోవాస్కులర్, యాంటీబయాటిక్, యాంటీ-డయాబెటిక్ , సైకియాట్రిక్ ఔషధాలతో పాటు అసెక్లోఫెనాక్, పారాసెటమాల్, ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్, అమోక్సిసిలిన్, పొటాషియం క్లావులనేట్, అటోర్వాస్టాటిన్, ఎంపాగ్లిఫ్లోజిన్, సిటాగ్లిప్టిన్, మెట్ఫార్మిన్ వంటి కొత్త నోటి యాంటీ డయాబెటిక్ కూడా ఉన్నాయి. దీంతో ఈ వ్యాధులతో బాధపడే వారికి మందులు పెద్ద ఎత్తున ఉపశమనం కలిగిస్తాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.అకుమ్స్ డ్రగ్స్ , ఫార్మాస్యూటికల్స్ తయారు చేసి డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ మార్కెట్ చేస్తున్న అసెక్లోఫెనాక్ పారాసెటమాల్ ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్ టాబ్లెట్ ధర ఇప్పుడు రూ.13, కాడిలా ఫార్మాస్యూటికల్స్ మార్కెట్ చేస్తున్న అదే ఫార్ములేషన్ ధర ఇప్పుడు రూ.15.01గా ఉంది.హృదయ సంబంధ వ్యాధులకు ఉపయోగించే అటోర్వాస్టాటిన్ 40 మిల్లి గ్రాముల, క్లోపిడోగ్రెల్ 75 మిల్లి గ్రాములటాబ్లెట్ ధర రూ. 25.61. పిల్లల ఉపయోగం కోసం ఓరల్ సస్పెన్షన్లు - సెఫిక్సిమ్, పారాసెటమాల్, విటమిన్ డి సప్లిమెంటేషన్ కోసం కోలెకాల్సిఫెరోల్ డ్రాప్స్, డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ వంటి ముఖ్యమైన మందులతో పాటు, దీని ధర మి.లీ.కు రూ. 31.77గా నిర్ణయించారు.రిటైలర్లు, డీలర్లు ఈ కొత్త ధరల జాబితాలను మెడికల్ షాపులలో తప్పకుండా ప్రదర్శించాలని. కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. .కొత్త ధరలను ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు విక్రయించాలని ఇందుకు భిన్నంగా అధిక రెట్లకు విక్రయిస్తే జరిమానా విధించడంతో పాటు, అధిక ఛార్జ్ చేసిన మొత్తాలను వడ్డీతో సహా రికవరీ చేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు వెల్లడించారు.

# దేశంలో దొంగ ఓట్లు వేస్తు న్నారు

## సీపీఐ రామకృష్ణ ఆరోపణలు



కర్నూలు: కేంద్ర ప్రభుత్వంపై సీపీఐ రామకృష్ణ మరోసారి విరుచుకుపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయిస్తున్నారని ఆరోపించారు. బెంగళూరులోని బీజేపీ పార్టీకి చెందిన ఓ నేత అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు వేసుకున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అమ్ముడుపోయిందని విమర్శించారు. ఈనెల 23,24,25 తేదీల్లో ఒంగోలులో సీపీఐ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్న ఓట్లు ఉంచి మిగతా ఓట్లు తొలగిస్తున్నారని రామకృష్ణ ఆగ్రహం వ్యక్త చేశారు. దొంగ ఓట్లపై లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వివరాలు ఇస్తే.. తమకు సమాచారం ఇవ్వాలని ఎన్నికల కమీషన్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ నాయకులతో ఎన్నికల కమిషన్ అధికారులు లాలూచీ పడ్డారని విమర్శించారు. రాహుల్ గాంధీ ఒక్కరిదే ఈ సమస్య కాదని ప్రతి ఒక్కరూ.. దొంగ ఓట్లపై స్పందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.దొంగ ఓట్ల వ్యవహారంలో మోదీ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని రామకృష్ణా వెల్లడించారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదని స్పష్టం చేశారు. కానీ బీజేపీ కొత్త రాజ్యాంగం రాసుకుంటామని అంటోందని పేర్కొన్నారు. దేశంలోనే సీనియర్ నేత అని చెప్పుకునే సీఎం చంద్రబాబు నాయుడు దొంగ ఓట్లపై ఎందుకు మాట్లాడడం లేదని ఆయన ప్రశ్నించారు. మోదీని చూసి రాష్ట్రంలో ఉన్న పార్టీలు భయపడుతున్నాయని ధ్వజమెత్తారు.

# మెరిసిన విజయవాడ సన్ షైనర్స్

## సెంచరీలు మిస్ చేసుకున్న పైలా అవినాష్, అశ్విన్ హెబ్బర్

వైజాగ్ : ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ - 4 లో రెండు రోజు శనివారం మధ్యాహ్నం విజయవాడ సన్ షైనర్స్ - రాయల్స్ ఆఫ్ రాయలసీమ మధ్య జరిగిన మ్యాచ్ లో విజయవాడ సన్ షైనర్స్ టీమ్ విజయం సాధించింది.

విజయవాడ సన్ షైనర్స్ బ్యాటర్ లు అశ్విన్ హెబ్బర్ 98(48), సాయి పూర్ణ తేజ 77(37) అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన తో మరో 19 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేధించి 7 వికెట్ల తేడా తో విజయం సాధించారు. అంతకు ముందు టాస్ ఓడిపోయి తొలిత బ్యాటింగ్ చేసిన రాయల్స్ అఫ్ రాయలసీమ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 196 స్కోరు సాధించింది. రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు బ్యాటర్ లు పైలా అవినాష్ 39 బంతులల్లో 11 సిక్స్ లు 4 ఫోర్ లతో 96 పరుగులు, పి.గిరినాథ్ రెడ్డి 23 బంతులలో 3 సిక్స్ లు, 5 ఫోర్ లతో 49 పరుగులు సాధించి జట్టు భారీ స్కోర్ సాధించడంలో కీలకపాత్ర పోషించారు. విజయవాడ సన్ షైనర్స్ జట్టు బౌలర్లు కె.ఎస్.ఎన్ రాజు 2, లలిత్ మోహన్ 2 వికెట్లు సాధించగా వై. పృథ్వీరాజ్ 1 వికెట్ సాధించారు ఇద్దరు బ్యాటర్లు రన్ అవుట్ అయ్యారు. 197 పరుగుల భారీ విజయలక్ష్యం తో రెండవ బ్యాటింగ్ ప్రారంభించిన విజయవాడ సన్ షైనర్స్ జట్టు 16.5 ఓవర్ లలో 3వికెట్లు నష్టపోయి 200 పరుగులు చేసి విజయాన్ని నమోదు చేసింది. విజయవాడ సన్ షైనర్స్ బ్యాటర్ లు అశ్విన్ హెబ్బార్ 48 బంతుల్లో 9సిక్స్ లు, 6 ఫోర్ లతో 98 పరుగులు, జి. సాయి పూర్ణ తేజ 37 బంతుల్లో 6 సిక్స్ లు, 4 ఫోర్ లతో 77 పరుగులు సాధించిన విజయవాడ సన్ షైనర్స్ విజయం లో కీలక పాత్ర పోషించారు. రాయల్ అఫ్ రాయలసీమ బౌలర్ లలో జరగర్లపూడి రామ్ 3 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్ కు సంబంధించి పవర్ ఫుల్ స్ట్రైకర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును పైల అవినాష్, బెస్ట్ ఎకానమీ అవార్డును ఏ.లలిత్ మోహన్, క్యాచ్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఎడ్ల వాసు, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అశ్విన్ హెబ్బార్ సొంతం చేసుకున్నారు.ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించిన అశ్విన్ హెబ్బర్ కి విజయవాడ సన్ షైనర్స్ ఓనర్స్ వై.రవిశంకర్,నిత్యా జాస్తి, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ కింద పదివేల రూపాయల చెక్కు, మెడల్ అందజేశారు. బెస్ట్ ఎకానమీ అవార్డ్ అందుకున్న ఏ.లలిత్ మోహన్ కి



పీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ డి.అస్కార్ వినోద్ కుమార్ పదివేల రూపాయల చెక్కు అందజేశారు. క్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ ను అందుకున్న యడ్ల వాసుకి గోల్డ్ మెడల్ ఎలక్ట్రికల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఆతీష్ జైన్ పదివేల రూపాయల చెక్కు అందజేశారు. పవర్ ఫుల్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న పైలా అవినాష్ కి ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ పి.వి.ఆర్ ప్రశాంత్ పదివేల రూపాయల చెక్కు అందజేశారు.

# సోదరి లేని నాకు మంగళగిరి మహిళలే అక్కాచెల్లెళ్లు

- ఉండవల్లి నివాసంలో రాఖీవేడుకలు
- నారా లోకేశ్కు పెద్ద ఎత్తున రాఖీలు కట్టిన మహిళలు




మంగళగిరి: అందరి ఆశీస్సులతో మంగళగిరిని నంబర్ 1గా తీర్చిదిద్దుతానని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. సోదరి లేని తనకు మంగళగిరి మహిళలే అక్కాచెల్లెళ్లు అని అన్నారు. ఉండవల్లి నివాసంలో మంత్రికి మంగళగిరి మహిళలు పెద్ద ఎత్తున రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. రాఖీకట్టి తనకు అందించిన ఆశీస్సులు కొండంత బలాన్నిచ్చాయన్నారు. “మంగళగిరి ఆడబిడ్డలందరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. మంగళగిరిలో త్వరలోనే మరో విడత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.వంటివి పురోగతిలో ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశాన వాటికల నిర్మాణం, పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం” .

# నేటి నుంచి బిజేపీ తిరంగాయాత్రలు

- 14వ తేదీ వరకు వాడవాడలా కార్యకర్తలు
- మౌన ర్యాలీలతో స్వాతంత్ర్య వేడుకలు
- స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను పరిశుభ్ర : ఆంధ్రప్రదేశ్ బిజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



విజయవాడ : ఆదివారం నుంచి ఏపీవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. శనివారం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి బీజేపీ నేతలతో పీవీఎన్ మాధవ్ ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 14వ తేదీ నుంచి దేశ విభజన గాయాన్ని పురస్కరించుకుని మౌన ప్రదర్శనలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రేపటి నుంచి మండల, జిల్లా స్థాయిలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు పీవీఎన్ మాధవ్.ఆజాదికా అమృత మహోత్సవం నుంచి బీజేపీ పరంగా ప్రతి సంవత్సరం తిరంగాయాత్రలు నిర్వహిస్తున్నామని వ్యాఖ్యానించారు. రేపటి నుంచి 14వ తేదీ వరకు తిరంగాయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. తిరంగాయాత్రలు నిర్వహిస్తూ స్థానికంగా స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాల వద్దకు వెళ్లి అక్కడ స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించాలని దిశానిర్దేశం చేశారు పీవీఎన్ మాధవ్ .వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలను పరామర్శించి, అంజలి ఘటించాలని సూచించారు. ఆగస్టు 14వ తేదీ దేశ విభజన జరిగిన రోజును.. ఒక కాళరాత్రిగా జాతీయ వాదులం అందరం భావిస్తామని చెప్పుకొచ్చారు. అందువల్ల ఆ రోజు జిల్లా స్థాయిలో విభజన సమయంలో ఏర్పడిన పరిస్థితులపై ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈనెల(ఆగస్టు) 14వ తేదీ సాయంత్రం క్యాండిల్ లేదా కాగడాలను చేత బూని మౌన ర్యాలీలు నిర్వహించి ర్యాలీ అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడాలని సూచించారు పీవీఎన్ మాధవ్.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జాతీయ జెండాను బీజేపీ శ్రేణులు తమ ఇళ్లపై కుటుంబ సభ్యులతో కలసి పతాక ఆవిష్కరణలు చేసి సెల్ఫీ తీసుకోవాలని సూచించారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో, బహిరంగ ప్రదేశాల్లో పతాక ఆవిష్కరణలకు స్థానికులను భాగస్వామ్యం చేసి ఒక పండుగ వాతావరణంలో ఆగస్టు 15 వేడుకలు నిర్వహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.



## ప్రకృతి ప్రకోపం

# క్లౌడ్ బరస్ట్

**మేఘాలను మేనేజ్ చేయొచ్చా..? ఆకాశాన్ని అదిమిపట్టొచ్చా..? ఆర్టిఫిషియల్ రెయిన్ అంత ఈజీయా..? క్లౌడ్ బరస్ట్తో క్లీన్ బౌల్డేనా..? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ఇప్పుడంతా క్లౌడ్ బరస్ట్పైనే చర్చ..! లోకల్ టు గ్లోబల్ మేఘాల చుట్టూ బిగ్ డిబేట్ నడుస్తోంది. ఆకాశానికి చిల్లు పడిందా..? మేఘం బద్దలైందా..? వర్షమంటే ఇలా కూడా పడుతుందా..? ఇటీవల కురుస్తున్న వర్షం చూస్తే ఎవరికైనా ఇలాంటి డౌటే వస్తుంది. కుండను కుమ్మరిస్తే ఎలా ఉంటుందో అచ్చం అలాంటి అనుభవమే ఎదురవుతోంది. గంటల వ్యవధిలో అంతా మునిగిపోతోంది. వందేళ్లలో ఎన్నడూ చూడని వర్షం జనాలను అతలాకుతలం చేస్తోంది. వర్ష బీభత్సం వెన్నులో వణుకు పుట్టిస్తోంది. తెలంగాణలో కురిసిన వర్షాలు జలప్రళయాన్నే మిగిల్చాయి. ఇంతకీ తెలంగాణలో నాన్స్టాప్ వర్షాలకు రీజనేంటి..? గోదావరి మహోగ్రరూపం వెనుక ఆంతర్యమేంటి..? క్లౌడ్ బరస్టే దీనంతటికీ కారణమా..? క్లౌడ్ బరస్ట్ వెనుక విదేశీ శక్తుల కుట్రలున్నాయా..? గోదావరి పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ చేసి వర్షాలు కురిపిస్తున్నాయా..? వాతావరణ పరిస్థితుల్లో మార్పులకి అసలు కారణమేంటన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.**

మొన్నీమధ్య కేరళ వయనాడ్లో విలయానికి ఇది కారణం కాగా.. తాజాగా చెన్నై, ముంబైలలో అంతకు ముందు హైదరాబాద్లోనూ ఈ తరహా పరిస్థితులే కనిపించాయి. క్లౌడ్ బరస్ట్ అనేది తరచూ ఉత్తరాఖండ్ను అతలాకుతలం చేస్తోంది. వర్షాకాలం వచ్చిందంటే ఉత్తరాఖండ్లో ఈ క్లౌడ్ బరస్ట్ వార్తలు తరచూ వినిపిస్తాయి. దీని కారణంగా భారీ వరదలు ఆ రాష్ట్రాన్ని ముంచెత్తుతున్నాయి. కొండచరియలు వంటివి విరిగిపడి ప్రాణ నష్టం కూడా జరుగుతోంది. ఉత్తరాఖండ్ వంటి పర్వత ప్రాంతాల్లో అసలు ఈ క్లౌడ్ బరస్ట్ ఎందుకు సంభవిస్తుంది? కారణాలేంటో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.



**ఉత్తరాఖండ్లో ఈ పరిస్థితి తరచూ ఎందుకంటే..?**

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో తరచూ క్లౌడ్ బరస్టు జరుగుతుంటాయి. అందుకు ప్రధాన కారణం అక్కడి భౌగోళిక వాతావరణ పరిస్థితులే కారణం. ఉత్తరాఖండ్ హిమాలయ పర్వతాల నడుమ ఉన్న ప్రాంతం. ఈ ప్రాంతంలో సముద్రం నుంచి వచ్చే తేమతో నిండిన రుతుపవనాలకు సంబంధించిన గాలులకు హిమాలయ పర్వత శ్రేణులు అడ్డుగా ఉంటాయి. ఈ పర్వతాలను రుతుపవన గాలులు దాటలేకపోవడం వల్ల, మేఘాలన్నీ ఒకే చోట చేరతాయి. ఈ క్రమంలో తేమతో కూడిన మేఘాలు అక్కడి చల్లని వాతావరణం కారణంగా ఘనీభవిస్తాయి. ఈ కారణంగా మేఘాలు దట్టంగా పేరుకుని మరింత బరువెక్కడం జరుగుతుంది. ఇలా ఒకే ప్రాంతంలో తేమ అంతా భారీగా చేరుకుంటుంది. అయితే పర్వత ప్రాంతాల్లో ఉండే అస్థిర వాతావరణం అంటే చల్లని, వేడి గాలులు ఉంటాయి. ఇలా ఒకేసారి చల్లని, వేడి గాలులు ఒకదానితో ఒకటి ఢీకొనే పరిస్థితి ఉంటుంది. దీని కారణంగా వాతావరణం అస్థిరంగా మారుతుంది. దీంతో మేఘాలు ఒక్కసారిగా తమలోని నీటిని కుండపోతగా వర్షం రూపంలో కురిపిస్తాయి. దీంతో క్లౌడ్ బరస్ట్ అనేది ఏర్పడుతుంది. దీంతో పాటు గ్లోబల్ వార్మింగ్ పరిస్థితుల వల్ల కూడా హిమాలయ పర్వత ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ కు కారణమని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

కారణమవుతాయి. పర్వతాలపై ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తుంటాయి. కొండలపై ఏర్పడిన మేఘాలు అధిక తేమను కలిగి ఉండటం వలన కుంభవృష్టి కురిపిస్తాయి. అందుకో పర్వతాలపై మేఘాల విస్ఫోటనం ఘటనలు ఎక్కువగా నమోదవుతుంటాయి. మన దేశంలోని ఉత్తర ప్రాంతాల్లో మే నుంచి జూలై ఆగస్ట్ వరకు క్లౌడ్ బరస్ట్ వాతావరణ పరిస్థితులు కనిపిస్తాయి. నదులు, సరస్సులు ఉన్న ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ జరిగితే అపార నష్టం జరగనుంది. మన దేశంలో కొండ ప్రాంతాలు ఎక్కువన్న ఉత్తరాఖండ్, జమ్మూరీ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి ప్రాంతాల్లోనే ఇలాంటి ఘటనల్ను ఎక్కువగా జరుగుతుంటాయి. ప్రాణ, ఆస్తినష్టం భారీగా జరుగుతూ ఉంటుంది, మన దేశంలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే చిరపుంజి లాంటి ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ ఎక్కువగా సంభవిస్తుంటాయి.

20 నుంచి 30చ.కి.మీ పరిధిలో గంట గ్యాప్లో 10సెం.మీ (100మి.మీ) వర్షపాతం నమోదవుతుంది. ఒక్కోసారి ఉరుములు, పిడుగులతో ఊహించని స్థాయిలో కురిసే ఈ భారీ వర్షాలు ఆకస్మిక వరదలకు దారితీస్తాయి. ఆ వరదలతోనే ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతుంది.

స్వల్ప పరిధిలో రెండు గంటల వ్యవధిలోనే 5 సెం.మీ, అంతకంటే




ఎక్కువ వర్షపాతం నమోదైతే కూడా దాన్ని మినీ క్లౌడ్బరస్టా వ్యవహరిస్తారు. అన్ని క్లౌడ్బరస్టు భారీ వర్షాలకు దారి తీస్తాయి. అలాగని స్వల్ప సమయంలో సంభవించే భారీ వర్షాలన్నింటినీ క్లౌడ్ బరస్టా పరిగణించలేం. కొన్ని వాతావరణ పరిస్థితులు ఉంటేనే వాటిని క్లౌడ్ బరస్టా పరిగణిస్తారు.క్లౌడ్బరస్ట్ ఎక్కువగా ఎత్తైన ప్రదేశాల్లోనే చోటుచేసుకుంటాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ముఖ్యంగా వర్షాకాలం సమయంలో హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరాఖండ్ వంటి ఎత్తైన ప్రదేశాల్లో వాతావరణ మార్పుల వల్ల ఇవి అకస్మాత్తుగా సంభవిస్తుంటాయి. కానీ, ఈమధ్య కాలంలో నగరాల్లోనూ క్లౌడ్బరస్ట్ వాన ముంచెత్తుతోంది.

2002లో ఉత్తరాంచల్లో సంభవించిన కుంభవృష్టికి 28 మంది బలయ్యారు. ఆకస్మిక వరదల దాటికి పలు గ్రామాలకు తీవ్ర నష్టం వాటిల్లింది

2010 లడఖ్ లేహ్లా క్లౌడ్ బరస్ట్తో సంభవించిన వరదలు.. పెను విషాదాన్నే మిగిల్చాయి. సుమారు 250 మంది చనిపోగా.. భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

2013లో క్లౌడ్ బరస్ట్ ఎలాంటి విలయం సృష్టిస్తుందో చెప్పడానికి 2013లో జరిగిన కేదారనాథ్ విపత్తు ఓ ఉదాహరణ. ఇది ఉత్తరాఖండ్ లో సంభవించిన అతి పెద్ద విపత్తుల్లో ఒకటి. రుతుపవనాల ప్రభావం, వెస్ట్రన్ డిస్ట్రబెన్సెస్ అంటే మధ్యధరా సముద్ర ప్రాంతం లో జనించి, తూర్పు వైపునకు ప్రయాణించే తుఫానుల వంటివి. ఇవి ఎక్కువగా చలికాలంలో ప్రభావం చూపిస్తాయి. ఇవి భారత ఉపఖండంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దీనివల్లే ఉత్తర భారతదేశంలో వాతావరణం తీవ్ర మార్పులకు గురవుతుంది. ఇలా రుతుపవనాలు, వెస్ట్రన్ డిస్ట్రబెన్సెస్ కలయిక వల్ల అసాధారణమైన వాతావరణ పరిస్థితి 2013లో కేదరానాథ్ లో ఏర్పడింది. ఈ రెండింటి కలయిక వల్ల హిమాలయ పర్వత శ్రేణుల్లో అత్యధిక తేమతో కూడిన మేఘాలు ఏర్పడి క్లౌడ్ బరస్ట్ జరిగింది. దీని వల్ల అతి భారీ వర్షం కురిసింది. ఆకస్మిక వరదలు వచ్చి తీవ్ర నష్టం జరిగింది.

2021, జులై 28వ తేదీన జమ్ము కశ్మీర్ కిష్వర్ జిల్లా దాచన్ ఏరియాలో క్లౌడ్ బరస్ట్ సంభవించి 26 మందిని బలిగొంది. 17 మంది తీవ్రంగా గాయపడ్డారు.

2023 జులైలో ఉత్తరాఖండ్ క్లౌడ్ బరస్ట్తో 32 మంది మరణించారు. కానీ, చాలా మంది ఆచూకీ లేకుండా పోయారు.

2024 ఆగష్టులో హిమాచల్ ప్రదేశ్లో మేఘాలు బద్ధలై మెరుపు వరదలు పోటెత్తాయి. ఈ వరదలతో 21 మంది చనిపోగా.. మరికొంత మంది ఆచూకీ లేకుండా పోయారు.

2024 జులై 30వ తేదీన వయనాడ్లో క్లౌడ్ బరస్ట్ కారణంగానే కొండచరియలు విరిగిపడి 231 మంది మరణించారు. 397 మంది గాయపడగా.. 118 మంది జాడ ఇంకా దొరకలేదు. ఈ ప్రకృతి విలయంతో ఊళ్లకు ఊళ్లే తుడిచిపెట్టుకుపోయాయి. వయనాడ్ రీజియన్లో 48 గంటల్లోనే 572 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది.

### దేశంలో పలు చోట్ల

సాధారణంగా రుతుపవనాలు దక్షిణ ప్రాంతంలోని అరేబియా సముద్రం నుంచి కొంత తేమను తీసుకువస్తాయి. అటు పశ్చిమ మధ్యధరా తీరం నుంచి వీచే గాలులు ఇరాన్, పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్ నుంచి తేమను తీసుకుని వస్తాయి. ఈ రెండూ ఒకదానికొకటి ఢీకొన్నప్పుడు ఏర్పడిన మేఘాలు ఎక్కువ సాంద్రతను కలిగి ఉంటాయి. ఇవే క్లౌడ్ బరస్ట్ కు

### క్లౌడ్ బరస్ట్ అంటే ఏంటి..?



వాతావరణ శాఖ అందిస్తున్న వివరాల ప్రకారం%ౌ% ఒక నిర్దేశించిన ఏరియాలో%ౌ% ఒకటి నుంచి 10కిలోమీటర్ల లోపు వ్యాసార్ధంలో%ౌ% గంటకు 10సెంటీ మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదైతే దాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. కొద్ది సేపట్లోనే ఊహకందనంత వర్షం కురుస్తుంది. కొన్ని సార్లు ఒకే ఏరియాలో చాలాసార్లు క్లౌడ్ బరస్ట్ జరిగే అవకాశం ఉంది. కృత్రిమంగా కూడా క్లౌడ్ బరస్ట్ చేయడానికి అవకాశాలు ఉన్నాయి. సిల్వర్ అయోడైడ్ బుల్లెట్లు భారీ వర్షాలకు కారణమయ్యే నీటి కణాల ఘనీభవనానికి కారణమవుతాయని.. తద్వారా ఈ క్లౌడ్ బరస్ట్ జరుగుతుందని సైన్స్ చెబుతోంది. 2008 బీజింగ్ ఒలింపిక్స్ సమయంలో స్టేడియాల లోపాలను పరిశీలించేందుకు క్లౌడ్ బరస్ట్ ద్వారా చైనా వర్షాన్ని కురపించింది. క్లౌడ్ సీడింగ్ ద్వారా కూడా కృత్రిమ వర్షాన్ని గతంలో సృష్టించిన దాఖలాలు ఉన్నాయి. మేఘాలు కమ్మినప్పుడు డ్రోన్లను మేఘాల మధ్యకు పంపించి వాటి ద్వారా విద్యుత్ షాక్ ఇస్తారు. ఇలా చేయడం ద్వారా అవి కలిసిపోయి వర్షం సృష్టించేందుకు ప్రేరేపిస్తాయి. ఒక్కోసారి ఒక చిన్న ప్రాంతంలో (సుమారు 20-30 చదరపు కిలోమీటర్ల కన్నా తక్కువ విస్తీర్ణంలో) అతి భారీ వర్షం కురవడాన్ని క్లౌడ్ బరస్ట్ గా పిలుస్తారు. అంటే ఒక గంటలో ఈ ప్రాంతంలో పది సెంటీమీటర్లు లేదా అంత కంటే ఎక్కువ వర్షపాతం సంభవిస్తే దాన్ని క్లౌడ్ బరస్ట్ గా గుర్తిస్తారు. అంటే తక్కువ సమయంలో పెద్ద ఎత్తున వర్షం ఆ ప్రాంతంలో కురుస్తుంది. దీని కారణంగా ఆకస్మిక వరదలు వస్తాయి. కొండ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడతాయి. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వంటి విపత్తులు సంభవిస్తాయి.

అయితే ఈ క్లౌడ్ బరస్ట్ వంటి వాటిని ముందుగా గుర్తించేలా చర్యలు తీసుకుని, వరద ముంపు ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని నిపుణులు చెబుతున్నారు. క్లౌడ్ బరస్ట్ సాధారణంగా పగటిపూట సంభవించినప్పటికీ, రాత్రిపూట కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో ఈ విపత్తు వాతావరణ మార్పుల కారణంగా మరింత పెరిగే అవకాశం





### సాధారణగామారిన క్లౌడ్ బరస్ట్

సాధారణంగా రుతుపవనాలు వచ్చే ముందు, వచ్చిన తరువాత కూడా క్లౌడ్ బరస్ట్ జరుగుతుంటుంది. నెలల్లో చెపాలంటే మే నుంచి జూలై-ఆగస్ట్ వరకు భారతదేశంలోని ఉత్తర ప్రాంతాల్లో ఇలాంటి వాతావరణ పరిస్థితులు కనిపిస్తాయి. ఒకటి నుంచి పది కిలోమీటర్ల లోపు ఉన్న ప్రాంతాల్లో వాతావరణ మార్పుల కారణంగా తేమతో నిండిన భారీ మేఘాలు మోహరించడం వలన క్లౌడ్ బరస్ట్ జరుగుతుంది. అందువల్ల వీటిని అంచనా వేయడం కష్టం. రాడార్ సహాయంతో పెద్ద ప్రాంతంలో కురవబోయే భారీ వర్షాలను వాతావరణ శాఖ అంచనా వేయగలదు. కానీ ఏ ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ జరగవచ్చు అనేది అంచనా వేయడం దాదాపు అసాధ్యం.

సూర్య స్పోర్ట్స్

సూర్య
విజయవాడ
ఆదివారం
10 ఆగస్టు 2025



# సెంట్రల్ జోన్ జట్టుకు కెప్టెన్‌గా ధ్రువ్ జురెల్

## ఆగస్టు 28 నుంచి దులీప్ ట్రోఫీ 2025



టీమిండియా వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. దులీప్ ట్రోఫీ 2025 ఆగస్టు 28 నుంచి బెంగళూరులో ప్రారంభమవుతుంది. ఈ టోర్నీలో సెంట్రల్ జోన్ జట్టుకు జురెల్ కెప్టెన్గా నియమితులయ్యాడు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో తన అద్భుతమైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించిన జురెల్పై భారీ అంచనాలు ఉన్నాయి. సెంట్రల్ జోన్ జట్టులో రజత్ పటీదార్, కుల్దీప్ యాదవ్, దీపక్ చహర్, ఖలీల్ అహ్మద్ వంటి భారత స్టార్స్ ఉన్నారు. ఇంగ్లండ్ గడ్డపై ఆకట్టుకున్న జురెల్.. కెప్టెన్గా ఎలా రాణిస్తాడో చూడాలి. అయితే ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అయింది.

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ జట్టును వీడేందుకు సిద్ధమయ్యాడని తెలుస్తోంది. తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని ఆర్ఆర్ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. తనని ట్రేడ్ చేయాలని లేదా వేలంలో పాల్గొనేందుకు జట్టు నుంచి రిలీజ్ చేయాలని సంజు మేనేజ్మెంట్ను రిక్వెస్ట్ చేశాడట. దీంతో కొత్త కెప్టెన్పై ఆర్ఆర్ మేనేజ్మెంట్ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. తాజాగా సెంట్రల్ జోన్ జట్టుకు ధ్రువ్ జురెల్ సారథిగా ఎంపిక కాగానే.. ఆర్ఆర్ పెట్టిన పోస్టు సోషల్ మీడియాలో నిమిషాల్లో వైరల్ అయింది. కెప్టెన్ జురెల్ అంటూ క్యాప్షన్ ఇచ్చిన ఆర్ఆర్.. స్టంప్స్ వెనక ఉండి మ్యాచ్ను మార్చేసే ప్లేయర్ అంటూ పేర్కొంది. ఈ పోస్టుతో సారథ్య ఆర్ఆర్ బాధ్యతలు ఇక జురెల్కే అంటూ ఫాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అయితే రాజస్థాన్ రాయల్స్ జట్టులో టీమిండియా ప్లేయర్స్ ఉండరు. యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్ వంటి స్టార్ క్రికెటర్లు ఉన్నారు. పరాగ్ ఇప్పటికే కొన్ని మ్యాచ్లలో సారథిగా వ్యవహరించాడు కూడా. పరాగ్ను కాదని జురెల్కు కెప్టెన్సీ ఇస్తారా? అన్నది చూడాలి. 2021 నుంచి ఆర్ఆర్ కెప్టెన్గా సంజు శాంసన్ కొనసాగుతున్నాడు. 2025 మెగా వేలానికి ముందు రూ.18 కోట్లకు అతడిని రిటైన్ చేసుకుంది. సంజును తీసుకోవడానికి చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తిగా ఉందని సమాచారం.

**సెంట్రల్ జోన్ జట్టు:** : ధ్రువ్ జురెల్ (కెప్టెన్/కీపర్, యూపీ), రజత్ పటీదార్ (వైస్ కెప్టెన్, మధ్యప్రదేశ్), ఆర్యన్ జుయల్ (వికెట్ కీపర్, యూపీ), ఆయుష్ పాండే (ఛత్తీస్గఢ్), డానిష్ మలేవార్ (విదర్భ), శుభమ్ (మధ్యప్రదేశ్), ఛత్తీస్గర్ శర్మ (మధ్యప్రదేశ్), రాథోడ్ (విదర్భ), కుల్దీప్ యాదవ్ (యూపీ), హర్ష్ దూబే (విదర్భ), ఆదిత్య ఠాక్రే (విదర్భ), మానవ్ సుతార్ (రాజస్థాన్), దీపక్ చహర్ (రాజస్థాన్), ఖలీల్ అహ్మద్ (రాజస్థాన్), సరాంశ్ జైన్ (మధ్యప్రదేశ్).

# జింబాబ్వేపై న్యూజిలాండ్ భారీ విజయం



జింబాబ్వే పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ జట్టు తమ ప్రదర్శనతో అదరగొడుతోంది. మొదటి టెస్ట్ మ్యాచ్లో తొమ్మిది వికెట్ల తేడాతో న్యూజిలాండ్ జట్టు.. ప్రత్యర్థిని చిత్తు చేసింది. బులవాయో వేదికగా జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్లోనూ ఇన్నింగ్స్ 359 పరుగుల తేడాతో విజయం సాధించింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇది మూడో అతిపెద్ద విజయం కావడం గమనార్హం. అలాగే న్యూజిలాండ్ సిరీస్ను 2–0 తేడాతో కైవసం చేసుకుంది.ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే తొలి ఇన్నింగ్స్లో 125 పరుగులకే కుప్పకూలింది. తర్వాత బ్యాటింగ్కు వచ్చిన న్యూజిలాండ్ జట్టు 601/3 వద్ద తమ మొదటి ఇన్నింగ్స్ను డిక్లేర్ చేసింది. డెవన్ కాన్వే (153), హెన్రీ నికోలస్ (150లి), రచిన్ రవీంద్ర (165లి) భారీ శతకాలతో విరుచుకుపడ్డారు. ఒకే మ్యాచ్లో ఈ ముగ్గురు బ్యాటర్లు 150ం పరుగులు సాధించడం విశేషం.

తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే జట్టు తమ మొదటి ఇన్నింగ్స్ను పునరావృతం చేస్తూ.. కేవలం 117 పరుగులకే ఆలౌటైంది. దీంతో న్యూజిలాండ్ ఈ మ్యాచ్లో ఇన్నింగ్స్ 359 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇప్పటి వరకు న్యూజిలాండ్ జట్టుకు ఇదే అతి పెద్ద విజయం. ఇంతకు ముందు 2012లో న్యూజిలాండ్, జింబాబ్వే మీద ఇన్నింగ్స్, 301 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం కివీస్ జట్టు తమ రికార్డ్ను మెరుగు పరుచుకుంది. న్యూజిలాండ్ తరఫున తొలి మ్యాచ్ ఆడుతున్న జాకరీ ఫౌల్కర్ అద్భుతంగా రాణించాడు. ఈ మ్యాచ్లో తొలి ఇన్నింగ్స్లో 38 పరుగులిచ్చి 4, రెండో ఇన్నింగ్స్లో 37 పరుగులిచ్చి 5.. మొత్తంగా 9 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియా మీద 1938లో ఓవల్లో ఇన్నింగ్స్, 579 పరుగులతో విజయం సాధించింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు ఇదే అతి పెద్ద గెలుపుగా నిలిచింది.

# భారత క్రికెటర్ల రక్షా బంధన్ సెలబ్రేషన్స్



సోదర సోదరీమణుల పండుగ రక్షాబంధన్ జరుపుకుంటున్నారు. భారత క్రికెటర్లు తమ సోదరీమణులతో రక్షాబంధన్ వేడుకలు కలిసి జరుపుకున్నారు. క్రికెటర్లు తమ రక్షాబంధన్ వేడుకల ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఫ్యాన్స్ తమ క్రికెటర్ల రాఖీ వేడుకల ఫొటోలు, వీడియో పోస్టులు లైక్స్, కామెంట్ చేస్తున్నారు.

వీరేంద్ర సెహ్వాగ్, సురేష్ రైనా, శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, రింకు సింగ్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాశ్ దీప్, రిషబ్ పంత్, రవి బిష్ణోయ్, అర్జున్ టెండూల్కర్ సహా చాలా మంది క్రికెటర్లు ఘనంగా జరుపుకున్నారు. రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా అక్కాచెల్లెళ్లు తన సోదరుడికి రాఖీ కడతారు. తన సోదరికి అన్ని విధాల మద్దతు ఇస్తానని, వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తానని వాగ్దానం చేసింది. అలాగే, సోదరుడు తన సోదరికి తోచిన బహుమతి ఇస్తాడు. తన సోదరుడు ఎన్నో విజయాలు సాధించాలని, అతడు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని సోదరి ఆకాంక్షిస్తుంది.

**రాఖీ ఎన్ని రోజులు చేతికి ఉంటుంది..**

రక్షాబంధన్ పండుగను భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా జరుపుకుంటారు. ఈ ఏడాది రక్షాబంధన్ ఆగస్టు 9, 2025న వచ్చింది. రక్షాబంధన్ రోజున అక్కాచెల్లెళ్లు తన సోదరుడి మణికట్టుకు రాఖీ కడతారు. సోదరి కట్టిన రాఖీని శ్రావణ పూర్ణిమ నుంచి శ్రావణ అమావాస్య వరకు అంటే దాదాపు 15 రోజుల వరకు అలాగే ఉంచుకోవచ్చు. కొంతమంది రాఖీని 3, 7 లేదా 11 రోజుల వరకు చేతికి అలాగే ఉంచుకుని తీసేస్తారు. కొందరు కనీసం 24 గంటల రాఖీని చేతికి ఉంచుకుని మరుసటి రోజు తీస్తారు.





# విరాట్ కోహ్లి కొత్త లుక్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ తర్వాత దాదాపు రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకున్న టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి మళ్లీ సాధన ప్రారంభించాడు. ఐపీఎల్ తర్వాత టెస్టుకు రిటైర్మెంట్ ప్రకటించి షాకిచ్చిన కోహ్లి గతేడాదే టీ–20లకు కూడా వీడ్కోలు పలికాడు. కోహ్లి ప్రస్తుతం వన్డే ఫార్మాట్లో మాత్రమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అక్టోబర్ 19–25 మధ్య ఆస్ట్రేలియాలో టీమిండియా మూడు మ్యాచ్ల వన్డే సిరీస్ ఆడబోతోంది

ఆ వన్డే సిరీస్కు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ కోహ్లి ఇప్పటికే ప్రాక్టీస్ ప్రారంభించాడు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి లండన్లోనే నివసిస్తున్న కోహ్లి అక్కడే ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్ సహాయక కోచ్ నయీమ్ అమిన్ పర్యవేక్షణలో కోహ్లి బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. సాధన అనంతరం అమిన్తో కలిసి దిగిన ఫొటోను కోహ్లి ఇన్స్టాగ్రామ్లో షేర్ చేశాడు. తనకు సహాయం చేసినందుకు అమిన్కు కోహ్లి ధన్యవాదాలు తెలియజేశాడు.

ఆ ఫొటోలో కోహ్లి కొత్త లుక్లో కనిపించాడు. ఆ ఫొటోలో కోహ్లి పూర్తిగా తెల్లటి గెడ్డంతో కనిపిస్తున్నాడు. కోహ్లి గెడ్డం ఇంతకు ముందే నెరిసినప్పటికీ దానికి రంగు వేసుకునేవాడు. అయితే ప్రస్తుతం కోహ్లి గెడ్డానికి రంగు వేసుకోవడం మానేశాడు. గత నెలలో లండన్లో టీమిండియా ఆటగాళ్లతో కలిసి కోహ్లి ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. టెస్టుకు రిటైర్మెంట్ ప్రకటించడం గురించి కోహ్లి ఆ కార్యక్రమంలో మాట్లాడుతూ.. గెడ్డానికి నాలుగు రోజులకు ఒకసారి రంగేసుకుంటున్న తాను టెస్టుకు రిటైర్మెంట్ ప్రకటించకుండా ఎలా ఉంటానని వ్యాఖ్యానించాడు.

# బుమ్రా లేకున్నా మ్యాచ్‌లు గెలిచారు

## ఇదంతా భారతజట్టు బౌలింగ్ దళం గొప్పదనం ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైకెల్ క్లార్క్



తెండూల్కర్– అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్తో టీమ్ఇండియా అయిదు టెస్టుమ్యాచ్లు ఆడిన విషయం తెలిసిందే. వర్క్లోడ్ కారణంగా బుమ్రా కేవలం మూడు టెస్ట్ మ్యాచ్లు మాత్రమే ఆడాడు. అయితే బుమ్రా లేకున్నా టీమ్ఇండియా రెండు టెస్ట్ మ్యాచుల్లో గెలిచింది. ఇదంతా భారతజట్టు బౌలింగ్ దళం గొప్పదనమని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైకెల్ క్లార్క్ అన్నాడు. బుమ్రా గైర్హాజరీలో మహ్మద్ సిరాజ్ బౌలింగ్లో అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్లో ఏకంగా 23 వికెట్లు తీసుకున్నాడు. రెండు సార్లు అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అలాగే టీమ్ఇండియా ఈ టెస్ట్ సిరీస్ను 2–2తో సమం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. వర్క్లోడ్ నేపథ్యంలో బుమ్రా కేవలం మూడు మ్యాచ్లు ఆడటాన్ని కొందరు మాజీలు, క్రికెట్ అభిమానులు తప్పుబట్టారు. అయితే ఈ విషయంలో మైకెల్ క్లార్క్ బుమ్రాకు మద్దతుగా నిలిచాడు. అతడు లేకుండానే మ్యాచుల్లో గెలవడం నిజంగా అద్భుతమన్నాడు. బుమ్రా జట్టులో ఉంటే టీమ్ఇండియాకు అదనపు బలమని విశ్లేషించాడు. 'ఓవల్లో జరిగిన చివరి మ్యాచ్లో విజయం సాధించి టీమ్ఇండియా సిరీస్ను సమం చేసింది. ఇది నిజంగా అద్భుతం. ప్రపంచ మేటి బౌలర్గా పేరున్న బుమ్రా లేకుండానే టీమ్ఇండియా రెండు మ్యాచుల్లో విజయం సాధించింది. ఈ క్రెడిట్ అంతా భారత జట్టు బౌలింగ్ దళానికే చెందుతుంది' అని మైకెల్ క్లార్క్ ఓ పాడ్కాస్ట్లో అన్నాడు.'బుమ్రా ఏ జట్టులో ఉంటే అది అత్యుత్తమం. ఇందులో భిన్నాభిప్రాయాలు లేవు. కానీ.. అతడు లేకుండానే రెండు మ్యాచ్లు గెలవడం అనేది మామూలు విషయం కాదు. మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ .. బుమ్రా లేని లోటును కనబడకుండా చేశారు. ముఖ్యం గా సిరాజ్.. ఎప్పుడైతే టీమ్ ఒత్తిడిలో ఉంటుందో.. అప్పుడు అద్భుతం గా రాణిస్తాడు. అతడు రెండో ఇన్నింగ్స్లో అయిదు వికెట్ల ప్రదర్శన కూడా చేశాడు' అని క్లార్క్ ప్రశంసించాడు.

# పెనాల్టీ పడినా.. వెనక్కి తగ్గొద్దన్న గంభీర్!



ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు చేరుకోవాలంటే పాయింట్ల పట్టికలో టాప్–2లో ఉండాలి. అందుకోసం ప్రతి పాయింట్, పర్సంటేజీ అత్యంత కీలకం. స్లో ఓవర్ రేట్ కారణంగా కొన్నిసార్లు పాయింట్లను కోల్పోవాల్సిన పరిస్థితి ప్రతి జట్టుకూ ఎదురవుతుంది. అయితే, ప్రత్యర్థిపై విజయం కోసం అలాంటివాటిని పట్టించుకోవద్దని భారత్ ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తన టీమ్కు ఇచ్చిన సందేశం ఇప్పుడు వైరల్గా మారింది. ఇంగ్లాండ్తో ఐదో టెస్టు ఐదో రోజు ఐసీసీ నుంచి వచ్చిన వార్నింగ్పై గంభీర్ స్పందించిన తీరు అభిమానులను ఆకట్టుకుంది.

ఓవల్ వేదికగా జరిగిన చివరి మ్యాచ్లో భారత్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆఖరి రోజున టీమ్ఇండియాకు 4 వికెట్లు అవసరం కాగా.. ఇంగ్లాండ్కు 35 పరుగులు మాత్రమే కావాలి. ఇలాంటి పరిస్థితుల్లో అప్పటికే భారత జట్టు 6 ఓవర్లు వెనకబడి ఉంది. దానిని కవర్ చేయడం లేదా ఇంగ్లాండ్ను త్వరగా ఆలౌట్ చేయడమే గిల్సేన ముందున్న సవాళ్లు. లేకపోతే డబ్ల్యూటీసీలో పాయింట్లను కోల్పోయే ప్రమాదం ఉంది. భారత కోచింగ్ బృందంలోని ఓ సభ్యుడు మాత్రం 'స్పిన్నర్లతో కొన్ని ఓవర్లు వేయిస్తే బెటర్' అని సలహా ఇచ్చాడు. కానీ, స్లోఓవర్ పెనాల్టీ కంటే విజయం ముఖ్యమనే ఉద్దేశంతో గంభీర్ 'పేసర్లతోనే బౌలింగ్ చేయిద్దాం' అని సూచించాడు. సిరాజ్, ప్రసిద్ధ్ అద్భుతంగా బంతులేసి జట్టును గెలిపించారు. గంటలోపే నాలుగు వికెట్లను పడగొట్టడం విశేషం.

**ఆటగాళ్ల జెర్సీల వేలం**

అండర్సన్ – తెండూల్కర్ ట్రోఫీలో ఆడిన భారత, ఇంగ్లాండ్ క్రికెటర్ల జెర్సీలను వేలం వేసి వచ్చిన నిధులను 'రెడ్ ఫర్ రూత్' ఛారిటీ కోసం కేటాయించారు. కెప్టెన్ శుభ్మన్ గిల్ జెర్సీ రూ.5.40 లక్షలు, రవీంద్ర జడేజా రూ.4.94 లక్షలు, కేఎల్ రాహుల్ రూ.4.70 లక్షలు, జో రూట్ రూ.4.47 లక్షలు, బెన్ స్టోక్స్ రూ.4 లక్షలు వేలంలో అమ్ముడయ్యాయి. జో రూట్ టోపీకి రూ.3.52 లక్షలు, భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ క్యాప్నకు రూ.1.76 లక్షలు వచ్చాయి. ప్రతి సంవత్సరం లార్డ్స్ వేదికగా జరిగే ఒక టెస్టును మాజీ క్రికెటర్ ఆండ్రూ స్ట్రాస్కు చెందిన 'రెడ్ ఫర్ రూత్' ఫౌండేషన్కు అంకితం చేయడం ఆనవాయితీగా వస్తోంది.

# టీమిండియా ఘోర ఓటమి..

## 73 పరుగులకే ఆలౌట్

ఆస్ట్రేలియా పర్యటనలో భారత్–'ఎ' మహిళా జట్టుకు వరుసగా రెండో ఓటమి చవిచూసింది. మెక్కే వేదికగా ఆసీస్–ఎ జట్టుతో జరిగిన మ్యాచ్లో 114 పరుగుల తేడాతో భారత్ పరాజయం పాలైంది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది.

ఆస్ట్రేలియా బ్యాటర్లలో సీనియర్ టీమ్ కెప్టెన్ అలీసా హీలీ(44 బంతుల్లో 12 ఫోర్లతో 70) టాప్ స్కోరర్గా నిలవగా.. విల్సన్(43), అనికా లియార్డ్(35) రాణించారు. భారత బౌలర్లలో కెప్టెన్ రాధా యాదవ్ రెండు వికెట్లు పడగొట్టగా..ప్రేమా రావత్ ఒక్క వికెట్ సాధించారు.

**చెలరేగిన గార్త్..**

అనంతరం లక్ష్య చేధనలో ఇండియా–ఎ జట్టు ఆసీస్ బౌలర్ల దాటికి కేవలం 73 పరుగులకే కుప్పకూలింది. పేసర్ కిమ్ గార్త్ నాలుగు వికెట్లతో పర్యాటక జట్టు పతనాన్ని శాసించింది. ఆమెతో పాటు, ఎడ్గర్,ఫ్లింటాఫ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

భారత బ్యాటర్లలో వ్రింధా దినేష్(21), మిన్ను మణి(20) రెండెంకల స్కోర్ను అందుకోగా.. మిగితా వారిందరూ సింగిల్ డిజిట్ స్కోర్కే పరిమితమయ్యారు. స్టార్ ఓపెనర్ షెఫాలీ వర్మ(3) సైతం బ్యాట్ ఝుళిపించకలేకపోయారు.

ఈ విజయంతో మూడు టీ20 సిరీస్ను ఆసీస్–ఎ జట్టు మరో మ్యాచ్ మిగిలూండగానే సొంతం చేసుకుంది. ఇక ఇరు జట్ల మధ్య నామమాత్రపు మూడో టీ20 మెక్కే వేదికగా ఆదివారం జరగనుంది.



# నెవర్ బిఫోర్ అనేలా ... మహేష్ జక్కన్న అప్‌డేట్



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న SSMB 29 సినిమా కోసం వరల్డ్ వైడ్ గా ఉన్న మూవీ లవర్స్ ఎంతో వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. రాజమౌళి ఒక్క అప్డేట్ అంటే ఒక్క అప్డేట్ ఇవ్వలేదు. కనీసం లీక్స్ కూడా చేయడం లేదు.దీంతో అప్డేట్స్ కోసం అభిమానులు, సినీ ప్రియులు వెయిట్ చేస్తున్నారు. అయితే ఆగస్టు 9న మహేష్ బాబు బర్త్ పుట్టిన రోజు సందర్భంగా మహేష్ బాబు ప్రీ లుక్ ను రిలీజ్ చేశారు.అందులో మహేష్ మెడలో నందికేశ్వరుడి లాకెట్ కనిపించింది.

రక్తపు మరకలు కూడా ఉన్నాయి. దీంతో ప్రీ లుక్ అయితే అదిరిపోయిందని, వేరే లెవెల్ లో ఉందని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. కంప్లీట్ లుక్ కోసం వెయిట్ చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే పూర్తి లుక్ ను నవంబర్ లో రివీల్ చేస్తామని తెలిపారు జక్కన్న. అదే సమయంలో నోట్ కూడా రిలీజ్ చేశారు. తాము సినిమా షూటింగ్ ను రీసెంట్ గా స్టార్ట్ చేశామని తెలిపారు. దాని గురించి మీ ఇంట్రెస్ట్ చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. భారీ స్థాయిలో మూవీ రానుందని వెల్లడించారు. అయితే ఓ ప్రెస్ మీట్ పెట్టడం లేదా ఫోటోస్ తో స్టోరీకి పూర్తిస్థాయిలో న్యాయం చేయలేమన్నారు.

సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నామని అంచనాలు పెంచారు. నెవ్వర్ బిఫోర్ అనేలా మూవీ తీస్తున్నామని అన్నారు. అందుకు గాను తమకు అంతా కోపరేట్ చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో తన పోస్ట్ కు రాజమౌళి.. #GlobeTrotter అనే హ్యాష్ ట్యాగ్ ను యాడ్ చేశారు. ఆ ట్యాగ్ కూడా ఇప్పుడు వైరల్ గా మారింది. సినిమాలో మహేష్ బాబును ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ప్రయాణించే వ్యక్తిగా రాజమౌళి చూపించనున్నట్లు ఇన్ డైరెక్ట్ గా చెప్పారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మొత్తానికి చాలా గ్యాప్ తర్వాత తొలి అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. నెట్టింట ఫుల్ గా ట్రెండ్ చేస్తున్నారు. దీంతో రాజమౌళి పోస్ట్ ఓ రేంజ్ లో వైరల్ అవుతోంది. టాప్ ట్రెండింగ్ లో సందడి చేస్తోంది

## తప్పుడు ప్రకటనలు



నా దృష్టికి వచ్చిన విషయం ఏమిటంటే ౹ ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులమని చెప్పుకుంటున్న కొంతమంది వ్యక్తులు మీడియాలోకి వెళ్లి, నేను వారిని కలసి, 30% వేతన పెంపు వంటి వారి డిమాండ్లను అంగీకరించానని తప్పుడు ప్రకటనలు చేశారు. ఈ సందర్భంలో నిజం ఏంటో స్పష్టంగా చెప్పదలచుకున్నాను. నేను ఫెడరేషన్కి చెందిన ఎవరినీ కలవలేదు. ఇది పరిశ్రమ మొత్తానికి సంబంధించిన విషయం. ఏ వ్యక్తిగతంగా అయినా, నేను సహా, ఏకపక్షంగా ఇలాంటి సమస్యలకు హామీ ఇవ్వడం లేదా పరిష్కారం చూపడం సాధ్యం కాదు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఫిల్మ్ ఛాంబర్నే అగ్ర సంస్థ. అన్ని వర్గాలతో చర్చలు జరిపి న్యాయసమ్మతమైన పరిష్కారానికి రావడం ఫిల్మ్ ఛాంబర్ సమిష్టి బాధ్యత. అంతవరకు, అన్ని పక్షాల్లో గందరగోళం సృష్టించే ఉద్దేశ్యంతో చేసిన ఇలాంటి నిరాధారమైన మరియు ప్రేరేపిత ప్రకటనలను నేను ఖండిస్తున్నాను. దయచేసి గమనించండి.

**– మెగాస్టార్ చిరంజీవి**

## K -ర్యాంప్ 'ఓనమ్' లిరికల్ సాంగ్



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " K –ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్గా నటిస్తోంది. " K –ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.ఈ రోజు " K –ర్యాంప్" సినిమా నుంచి 'ఓనమ్' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు సురేంద్ర కృష్ణ లిరిక్స్ రాయగా, ఎనర్జిటిక్ ట్యూన్ తో కంపోజ్ చేసి సాహితీ చాగంటితో కలిసి పాడారు మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్. 'ఓనమ్' లిరికల్ సాంగ్ ఎలా ఉందో చూస్తే – ' ఇన్ స్టా ఆపేశానే, ట్విట్టర్ మానేశానే, నీకే ట్యాగ్ అయ్యానే మలయాళీ పిల్లా, ఫోనే మార్చేశానే, ఛాటింగ్ ఆపేశానే, నీకే సింక్ అయ్యానే వదలను ఇల్లా..వైబే వచ్చేసిందే నిన్నే చూడగానే, లెఫ్టే ఉన్న గుండె రైటు రైటందే...' అంటూ మాస్ మెలొడీతో ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. కేరళ పండుగ ఓనమ్ సందడి అంతా ఈ పాటలో కనిపించింది. 'ఓనమ్' పాటలో హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ యుక్తి తరేజా మాస్ స్టెప్స్ స్పెషల్ అట్రాక్షన్ గా మారాయి.

## చాయ్ వాలా ఫస్ట్ లుక్



యంగ్, ప్రామిసింగ్ యాక్టర్ శివ కందుకూరి ఎప్పుడూ కూడా డిఫరెంట్ స్టోరీలతో ప్రయోగాలు చేస్తుంటారు. ఎంతో వైవిధ్యాన్ని ప్రదర్శించేందుకు వీలున్న కథల్ని మాత్రమే ఎంచుకుంటూ ఉంటారు. ఇలాంటి తరుణంలో శివ కందుకూరి హీరోగా 'చచాయ్ వాలా' అనే చిత్రాన్ని హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహించారు. 'చచాయ్ వాలా' నుంచి శుక్రవారం (ఆగస్ట్ 8) నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ను విడుదల చేశారు. ఇందులో శివ కందుకూరి, రాజీవ్ కనకాల స్కూటీపై అలా జాలీగా తిరుగుతూ కనిపిస్తున్నారు. చూస్తుంటే అది హైదరాబాద్ బ్యాక్ డ్రాప్లో తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. ఇక ఈ ఫస్ట్ లుక్ పోస్టర్లో వారిద్దరి నవ్వుల్ని చూస్తుంటే ఆడియెన్స్ ఇట్టే కనెక్ట్ అయ్యేలా కనిపిస్తోంది. 'ఈ కథ ప్రేమ, వారసత్వం అనే అంశాల చుట్టూ తిరుగుతుంది. ఓ పర్ఫెక్ట్ చాయ్, కప్పులా ఉంటుంది. భావోద్వేగాలు, సంప్రదాయం, కలలతో నిండిన అద్భుతమైన ప్రయాణాన్ని చూసేందుకు సిద్ధంగా ఉండండి. టీజర్ అతి త్వరలో వస్తుంది' అంటూ ఫస్ట్ లుక్ పోస్టర్ను రిలీజ్ చేశారు.

ఈ మూవీకి ప్రశాంత్ ఆర్. విహారి సంగీతం సమకూరుస్తుండగా, క్రాంతి వర్ల సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. పవన్ నర్వా ఈ చిత్రానికి ఎడిటర్గా పని చేస్తున్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ ఈ చిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## వడ్డే నవీన్ ట్రాన్స్ఫర్ త్రిమూర్తులు



"వడ్డే నవీన్" హీరోగా, నిర్మాతగా రూపొందుతున్న "ట్రాన్స్ఫర్ త్రిమూర్తులు" ఫస్ట్ లుక్ విడుదల. వడ్డే జిష్ణు సమర్పణలో "వడ్డే క్రియేషన్స్" బ్యానర్ మీద వడే నవీన్ హీరోగా నిర్మాతగా చేస్తున్న చిత్రం "ట్రాన్స్ఫర్ త్రిమూర్తులు", కమల్ తేజ నార్ల ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు డైరెక్టర్ తో పాటు కథ స్క్రీన్ ప్లే ను వడ్డే నవీన్ ఈ చిత్రానికి అందించడం విశేషం. ఇక ఈ మూవీలో వడ్డే నవీన్ కి జోడీగా రాసి సింగ్ నటిస్తున్నారు.

వడ్డే నవీన్ తండ్రి శ్రీ వడ్డే రమేష్ గారు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ప్రముఖ నిర్మాత అని అందరికీ తెలిసిందే. ఆయన సంస్థ అయిన "విజయ మాధవి కంబైన్స్" నుంచి ఎన్టీఆర్తో "బొబ్బిలి పులి", మెగాస్టార్ చిరంజీవితో "లంకేశ్వరుడు", రెబల్ స్టార్ కృష్ణరాజు తో "కటక టాల రుద్రయ్య", ఏఎన్ఆర్ ఇంకా కృష్ణ గారు లాంటి ఎందరో పెద్ద పెద్ద స్టార్లతో చిత్రాలు నిర్మించి "మోస్ట్ సక్సెస్ఫుల్" నిర్మాణ సంస్థగా రూపొందింది. ఇప్పుడు ఆ నిర్మాణ సంస్థ కొనసాగింపుగా "వడ్డే క్రియేషన్స్" అనే బ్యానర్ ని స్థాపించి, వడ్డే నవీన్ తండ్రి బాటలో పయనించాలని నిర్ణయించుకుని ఇకపై "వడ్డే క్రియేషన్స్ బ్యానర్"లో సినిమాలు రూపొం దించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే మొదట చిత్రం గా "ట్రాన్స్ఫర్ త్రిమూర్తులు" నిర్మిస్తున్నారు. గత కొన్నేళ్లుగా వడ్డే నవీన్ సినిమాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే, ఇక ఆయన త్వరలోనే "ట్రాన్స్ఫర్ త్రిమూర్తులు" చిత్రం తో అందరిని అలరించబోతునారు. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ మే 15, 2025 , నుండి మొదలై ఇప్పటి వరకు దాదాపు 80 శాతం చిత్రీకరణ పూర్తయినట్లుగా సమాచారం.

తాజాగ రిలీజ్ చేసిన ఈ మూవీ "ఫస్ట్ లుక్" అందర్నీ ఆకట్టుకుంది. ఈ "ఫస్ట్ లుక్" పోస్టర్ ని గమనిస్తే కామెడీ యాంగిల్ కూడా వడ్డే నవీన్ ఇందులో మరింతగా చూపించబోతున్నారని అర్థమవుతుంది. వడ్డే నవీన్, రాశీ సింగ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో రఘు బాబు, సాయి శ్రీనివాస్, బాబా మాస్టర్, శిల్పా తులస్కర్, వివేక్ రఘువంశీ, దేవీ ప్రసాద్, సూర్య కుమార్ భగవదాస్, శివ నారాయణ, ప్రమోదిని, గాయత్రి భార్గవి, జ్వాల కోటి, దేవి మహేష్, ఊహా రెడ్డి, రేఖా నిరోష, గాయత్రి చాగంటి, సాత్విక్ రాజు, అంజలి ప్రియ వంటి వారు కీలక పాత్రలను పోషించారు.

ఈ మూవీకి కార్తిక్ సుజాత సాయికుమార్ కెమెరామెన్గా, కళ్యాణ్ నాయక్ సంగీత దర్శకుడిగా, విజయ్ ముక్తావరపు ఎడిటర్గా పని చేశారు.

## థ్రిల్లింగ్ ట్రైలర్ కానిస్టేబుల్ కనకం



వర్ష బొల్లమ్మ టైటిల్ రోల్ లో నటించిన యాక్షన్ థ్రిల్లర్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు. ఆగస్ట్ 14 నుంచి ఈ సిరీస్ ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి కానిస్టేబుల్ కనకం ట్రైలర్ ని లాంచ్ చేసి యూనిట్ కి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈటీవీ విన్ ఫ్యామిలీలో ఒక పార్ట్ అని చెప్పుకోవడం చాలా గర్వంగా భావిస్తున్నాను. నితిన్ సాయి కృష్ణ గారు సుహాస్ గారికి థాంక్యూ సో మచ్. సాయిబాబా గారికి హేమంత్ గారికి థాంక్యూ సో మచ్. వారు చాలా అద్భుతమైన వ్యక్తులు. చాలా సపోర్ట్ చేశారు. ట్రైలర్ ని లాంచ్ చేసిన మెగాస్టార్ చిరంజీవి గారికి ధన్యవాదాలు. డైరెక్టర్ ప్రశాంత్ గారు ఈ సిరీస్ ని చాలా అద్భుతంగా తెరకెక్కించారు. ఒక అమ్మాయి గౌరవం పెంచేలా ఈ సిరీస్ ఉంటుంది. నాకు కానిస్టేబుల్ కనకం రోల్ ఇచ్చినందుకు డైరెక్టర్ గారికి థాంక్యూ సో మచ్. ఈ సిరీస్ చూసిన తర్వాత నాకు ఆనందంతో మాటలు రాలేదు. రాజీవ్ గారితో కలిసి నటించడం గొప్ప ఎక్స్పీరియన్స్. ఆయన ఎంతో ఆదరణ చూపించారు. ఆయన వెరీ నైస్ పర్సన్. శ్రీనివాస్ అవసరాల గారు వెరీ ఫన్ అండ్ నైస్ హ్యూమన్ బీయింగ్. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇక్కడకు విచ్చేసి సపోర్ట్ చేసిన అందరికీ థాంక్యూ సో మచ్. ఆగస్టు 14న కానిస్టేబుల్ కనకం సిరీస్ ని ఈటీవీ విన్ లో తప్పకుండా చూడండి. మీరందరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు

డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మెగాస్టార్ చిరంజీవి గారు ఈ ట్రైలర్ లాంచ్ చేయడం నేను ఎప్పటికీ మర్చిపోలేను. దీనికి కారణమైనటువంటి మా సాయిబాబా గారికి థాంక్యూ సో మచ్. ఈ కథను నమ్మి నాతోపాటు ట్రావెల్ చేసిన సాయిబాబా గారికి థాంక్యూ సో మచ్. ఆయన లేకపోతే ఎక్కడ వరకు రీచ్ అయ్యే వాడిని కాదు. ఈటీవీ విన్ నుంచి సాయి కృష్ణ గారు నితిన్ గారికి థాంక్యూ సో మచ్. వారు మొదటి నుంచి కూడా గైడెన్స్ ఇస్తూ వచ్చారు. నాకంటే ఎక్కువగా నమ్మారు. ఆ నమ్మకాన్ని ఆగస్టు 14న నిలబెట్టుకుంటానని భావిస్తున్నాను. నా టెక్నికల్ టీమ్ అంతా నన్ను చాలా గొప్పగా సపోర్ట్ చేశారు. ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు. సురేష్ బొబ్బిలి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. వర్ష, మేఘ అద్భుతంగా పెర్ఫాం చేశారు. ఈ క్యారెక్టర్స్ గురించి నేను చెప్పను. మీరు డైరెక్ట్ గా సిరీస్ లోనే చూడాలి. ఆగస్టు 14న తప్పకుండా ఈ సిరీస్ ని ఈటీవీ విన్ లో చూడాలని కోరుకుంటున్నాను.

ప్రొడ్యూసర్ కోవెలమూడి సత్యసాయిబాబా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. కానిస్టేబుల్ కనకం ఈటీవీ విన్ లో ఆగస్టు 14న తప్పకుండా అందరూ చూడాలని కోరుకుంటున్నాను'అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో మూవీ యూనిట్ అంతా పాల్గొన్నారు.

## కపుల్ ఫ్రెండ్లీ టీజర్

యూవీ కాన్సెప్ట్స్, సంతోష్ శోభన్ మూవీ "కపుల్ ఫ్రెండ్లీ" టీజర్ రిలీజ్, త్వరలో తెలుగు, తమిళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న సినిమా సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ గా "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా తెరకెక్కుతోంది. త్వరలో ఈ సినిమా తెలుగుతో పాటు తమిళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

"కపుల్ ఫ్రెండ్లీ" సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎలా ఉందో చూస్తే – 'నెల్లూరుకు చెందిన యువకుడు శివ(సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేసి సరైన ఉద్యోగం లేక చెన్నై నగరంలో ఇబ్బందులు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్ చేస్తుంటాడు. ప్రీతి (మానస వారణాసి) శివ బైక్ పై జర్నీ చేస్తుంది. అపరిచితులుగా కలిసిన శివ, ప్రీతి ప్రేమికులుగా మారడం, సన్నిహితంగా ఉన్న వారి ప్రేమ సన్నివేశాలను చూపిస్తూ టీజర్ ఆసక్తికరంగా సాగింది. ఈ టీజర్ కోసం మ్యూజిక్ డైరెక్టర్ ఆదిత్య రవీంద్రన్ కంపోజ్ చేసిన ' స్పార్క్స్ ఇన్ యువర్ ఐస్, దే షైన్..' అంటూ సాగే బిట్ సాంగ్ ఆకట్టుకుంటోంది. ' ఒకప్పటి సాధారణ క్షణాలన్నీ జ్ఞాపకాలుగా మారడమే జీవితం..' అంటూ టీజర్ చివరలో వేసిన క్యాప్షన్ "కపుల్ ఫ్రెండ్లీ" బ్యాక్ డ్రాప్ ను రిఫ్లెక్ట్ చేస్తోంది.



## టీఅర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్



టీ అర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం జ–మంతం' నుంచి గ్లింప్స్ను చిత్ర బృందం ఇవాళ విడుదల చేసింది. ఈ గ్లింప్స్ ఇప్పటికే సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.క్లాసిక్ థ్రిల్, ఎమోషనల్ డెప్త్ కలగలిసినట్లుగా కనిపించే ఈ గ్లింప్స్లో విజువల్స్, నేపథ్య సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా ప్రేగ్నెంట్ మహిళ చేతులు వెనక్కి కట్టిన దృశ్యం, రక్తపు మడుగులు, మానవత్వానికి వ్యతిరేకంగా జరిగే చర్యలు.దర్శకుడు సుధాకర్ పాణి ఈ సినిమాను కొత్తగా చూపించడానికి ప్రయత్నించినట్టు గ్లింప్స్ ద్వారా తెలుస్తోంది. ప్రశాంత్ టాటా నిర్మాతగా, గాయత్రీ సౌమ్య గుడిసెవా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సంగీత దర్శకుడు ఎస్. సుహాస్ అందించిన బ్యాక్గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్కు బలాన్ని చేకూర్చింది.

## ఫీనిక్స్' టీజర్ లాంచ్



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కుమారుడు సూర్య సేతుపతి హీరోగా పరిచయమవుతున్న చిత్రం ఫీనిక్స్. ప్రముఖ స్టంట్ మాస్టర్ అనల్ అరసు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం యాక్షన్తో పాటు హై ఎమోషన్స్ తో వుండబోతుంది. ఏకే బ్రేవ్మ్యాన్ పిక్చర్స్ బ్యానర్ పై రాజలక్ష్మి 'అన్ల' అరసు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇపప్టికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్, సాంగ్స్ ని మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్ ని లాంచ్ చేశారు.

టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సూర్య సేతుపతి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఫీనిక్స్ తెలుగులో రిలీజ్ కాబోతుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అనల్ అరసుగారికి, నిర్మాతలకి ధన్యవాదాలు. ఈ సినిమా ని తెలుగులోకి తీసుకొస్తున్న ధనుంజయన్ గారికి థాంక్యూ సో మచ్. వర్ష చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. అలాగే ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరు కూడా చాలా సపోర్ట్ చేశారు. అనల్ అరసు గారు ఈ సినిమా కోసం నన్ను ఎంపిక చేశారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భావిస్తున్నాను. ఈ సినిమా కోసం దాదాపు ఏడాదిన్నర పాటు ట్రైనింగ్ తీసుకున్నాను. యాక్షన్ సీక్వెన్స్ ని ముందే ప్రాక్టీస్ చేయించారు. ఈ సినిమాలో యాక్షన్ తో పాటు అద్భుతమైన ఎమోషన్ ఉంది. త్వరలోనే సినిమా ప్రేక్షకులు ముందుకు వస్తుంది. తప్పకుండా అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు.

డైరెక్టర్ అనల్ అరసు మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈ సినిమాతో దర్శకుడుగా పరిచయం కావడం చాలా ఆనందంగా ఉంది. ముందుగా నా భార్య కి ధన్యవాదాలు చెబుతున్నాను. తను లేకపోతే ఈ సినిమా ఉండేది కాదు. నేను దర్శకుడు కావాలనుకున్నప్పుడు ముందు తనకే చెప్పాను. తను నాపై పూర్తి నమ్మకాన్ని ఉంచింది. తనే సినిమాని నిర్మించాలని భావించింది. అలా ఈ సినిమా స్టార్ట్ అయింది. ఫైట్ మాస్టర్ గా పెద్ద పెద్ద సినిమాలుచేశాను. అయితే యాక్షన్ లో కూడా ఒక కొత్తదనం ఉండాలని ప్రయత్నంతో ఈ ఫినిక్స్ సినిమా చేయడం జరిగింది. సూర్యని ఎందుకు తీసుకున్నానో మీరు సినిమా చూస్తున్నప్పుడు అర్థమవుతుంది. తనకి ముందుగానే ట్రైనింగ్ ఇచ్చాను. సూర్య చాలా హార్డ్ వర్కర్. తనకి చాలా బ్రైట్ ఫ్యూచర్ ఉంటుంది. ఈ సినిమాల్లో పనిచేసిన అందరూ కూడా చాలా సపోర్ట్ చేశారు. ఇందులో యాక్షన్ తో పాటు మంచి ఎమోషన్ ఉంది. త్వరలోనే ఈ సినిమా మీ ముందుకు వస్తుంది. తప్పకుండా సినిమాని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను

## 'మరొక్కసారి' ఫస్ట్ లుక్



నరేష్ అగస్త్య, సంజనా సారథి ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్ గుడ్ లవ్స్టోరీ 'మరొక్కసారి'. సి.కె.ఫిల్మ్ మేకర్స్ బ్యానర్పై బి.చంద్రకాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం నితిన్ లింగుట్ల. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులను కంప్లీట్ చేసుకుంటోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'మరొక్కసారి' మూవీకి భరత్ మాంచి రాజు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రంలో మొత్తంగా ఆరు పాటలుంటాయి. ఈ పాటను టాలీవుడ్ టాప్ సింగర్లు ఆలపించారు. ప్రముఖ గాయకులు కార్తిక్, ప్రదీప్ కుమార్, దేవన్ ఏకాంబరం, జాస్సీ గిఫ్ట్ వంటి వారు పాటల్ని పాడారు. ఇప్పటికే పాటలకు సంబంధించిన చిత్రీకరణ కూడా పూర్తయింది. అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్ మరింత అందాన్ని తీసుకు రాబోతోన్నాయి. ఈ చిత్రాన్ని కేరళ, సిక్కిం, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో చిత్రీకరించారు.

ఇంత వరకు ఏ ఇండియన్ సినిమా కూడా షూటింగ్ చేయనటువంటి గురుడోంగ్మార్ లేక్ వంటి ప్రదేశంలో ఈ 'మరొక్కసారి' చిత్రీకరణ జరుపుకుంది.5,430 మీ. ఎత్తులో ఉండే గురుడోంగ్మార్ లేక్లో షూటింగ్ చేసిన ఏకైక, మొట్టమొదటి ఇండియన్ మూవీగా 'మరొక్కసారి' నిలిచింది. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. తాజాగా రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్కు మంచి స్పందన వస్తోంది. ఈ పోస్టర్ను చూస్తుంటే ఓ ఆహ్లాదకరమైన ప్రేమ కథను చూడబోతోన్నామని అర్థం అవుతోంది. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ను ప్రకటించనున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044